ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్
సంప్రదించండి
9010972526

ఆదివారం | 01-03- 2026 | సంపుటి: 16, సంచిక: 326 | పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

ఇరాన్ పై

# క్షిపణుల వర్షం

## విరుచుకుపడ్డ అమెరికా, ఇజ్రాయెల్



- 200 ఫైటర్ జెట్లతో క్షిపణుల వర్షం..
- 201 మంది మృతి
- స్కూలుపై క్షిపణి.. 85 మంది పిల్లల మృతి
- ఇరాన్ రక్షణ మంత్రి, సైన్యాధిపతి మృతి: ఇజ్రాయెల్
- ఇరాన్ ప్రతిదాడులు.. ఇజ్రాయెల్‌పైకి భారీగా క్షిపణులు

వాషింగ్టన్ : పశ్చిమాసియాలో యుద్ధ భేరి మోగింది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులు ప్రారంభించాయి. పెద్ద సంఖ్యలో క్షిపణులతో విరుచుకుపడ్డాయి. యుద్ధ విమానాలతోనూ కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నాయి. దీనితో ఇరాన్ కూడా ప్రతిదాడులకు దిగింది. అటు ఇజ్రాయెల్‌పై, ఇటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై పెద్ద సంఖ్యలో క్షిపణులను, డ్రోన్లను ప్రయోగించింది. తమ దేశాల్లోని ప్రాంతాలపై ఇరాన్ దాడులను ఖతార్, బహ్రెయిన్, కువైట్, సౌదీ, యూఏఈ తీవ్రంగా ఖండించాయి.

తరువాయి 2వ పేజీలో...



కాకినాడ జిల్లా వేట్లపాలెంలో

# భారీ విస్ఫోటనం

## 21మంది బుగ్గి

- 10 మందికి గాయాలు
- శివారు పొలాల మధ్య సూర్యశ్రీ ఫైర్ వర్క్స్
- 8 కిలోమీటర్ల వరకూ వినిపించిన శబ్దం

కాకినాడ/సామర్లకోట : పచ్చని పొలాల మధ్య విస్ఫోటాల చిచ్చు రేగింది. వేడుకల్లో వెలుగులు పంచే బాణసంచా... మరోసారి ప్రాణాలను పేల్చేసింది. గత దీపావళి ముందు జరిగిన ఘోరం మరువక ముందే... 'గోదావరి జిల్లా'లో మరో పెను విషాదం చోటు చేసుకుంది. నిర్లక్ష్యపు నిప్పు రాజుకుంది. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో మరణ మృదంగం మోగింది. ఏకంగా 21 నిండు ప్రాణాలను బలి తీసుకుంది. మరో పదిమంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో చాలామంది పరిస్థితి విషమంగా ఉంది. మృతుల్లో తయారీ కేంద్రం యజమాని కూడా ఉన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్




# నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రోత్సాహం

## ఐటి,పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు : మంథని ఇన్నోవేషన్ ఎక్స్‌పోలో పాల్గొన్న మంత్రి

పెద్దపల్లి,ఫిబ్రవరి 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

నూతన ఆవిష్కరణ లకు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర ఐ.టి,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. శనివారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంథని బస్ డిపో ఎదురుగా టీ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్నోవేషన్ ఎక్స్ పో 2026 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ డ్రీమ్,రైస్,స్టార్ట్ నినాదంతో



ఇన్నోవేషన్ ఎక్స్ పో 2026 ను మంథనిలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మంథనిలో ఉన్న టీ-వర్క్స్ యూనిట్ బృందం కలెక్టర్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో పర్యటిస్తూ విద్యార్థులు నూతన ఆవిష్కరణ పట్ల ఆసక్తి పెంపొందించే దిశగా కృషి చేశారని అన్నారు. నూతన ఆవిష్కరణలు పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడం జరుగుతుందని అన్నారు. టైర్ 2,టైర్ 3,రూరల్ ప్రాంతాలకు కూడా ఐటీ, ఏఐ ఆధారిత రంగాలు విస్తరించడం వల్ల 2034 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సూచించిన విధంగా పిల్లలు మంచి కలలు కని,వాటిని సాధించేందుకు కార్యాచరణ ప్రారంభించాలని మంత్రి సూచించారు. పిల్లల ఆలోచనలను పదును పెట్టేందుకు డ్రీమ్,స్టార్ట్,రైస్ సంస్థ కృషి చేస్తుందని అన్నారు. మంథని లోని యువకులు నూతనంగా తయారు చేసిన వ్యవసాయ పవర్ ఫీడర్,ఆధునిక హెల్మెట్ తయారి వంటి అనేక ఆవిష్కరణలు చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు.

తరువాయి 2వ పేజీలో...

పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల

# సౌకర్యాలు కల్పించాలి

- 2027 గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధుల, వికలాంగుల, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజాకలం)

2027 గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధుల, వికలాంగుల, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. 2027 గోదావరి పుష్కరాలపై జగిత్యాల కలెక్టరేట్ కార్యాలయంలో పుష్కరాల ఏర్పాట్లపై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ ) బి. రాజ గౌడ్ తో పాటు వివిధ శాఖల అధికారులు ఈవై కన్సల్టెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

తరువాయి 2వ పేజీలో...

రేవంత్‌రెడ్డి రెండేళ్ల పాలన

# అన్ని రంగాల్లో దెబ్బ



2లో

- మేం రాజధానిని అంతర్జాతీయ మెట్రో నగరంగా తీర్చిదిద్దాం
- తన రియల్ ఎస్టేట్ కోసమే ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ ప్రమోషన్
- ప్రభుత్వ పక్షపాత వైఖరిని అన్నివిధాలా ఎండగడతాం
- బీఆర్ఎస్ నేత కేటీఆర్

శారదాపీఠం భూముల వివాదంలో

# వెనక్కి తగ్గిన ప్రభుత్వం

- మంత్రి శ్రీధర్‌బాబు జోక్యంతో పీఠానికి భూముల కొనసాగింపు
- ఆలయం కూల్చివేత ప్రయత్నంపై హిందూ సమాజంలో ఆగ్రహం
- పీఠానికి కేటాయించిన భూమిని జలమండలికి అప్పగించడంతో వివాదం
- తప్పుదోవ పట్టించిన అధికారుల తీరుపై సీఎం సీరియస్
- రాష్ట్రంలోని అన్ని ఆలయాలపై దృష్టి సారించాలని మంత్రి శ్రీధర్‌బాబుకు హిందువుల విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజాకలం) :

రాష్ట్రంలో ఆధ్యాత్మిక సంస్థల భూముల రక్షణ అంశం మరోసారి రాజకీయ, సామాజికంగా తీవ్ర చర్చకు దారితీసింది. శ్రీ శారదాపీఠానికి గతంలో అధికారికంగా కేటాయించిన భూమి ని ప్రస్తుత ప్రభుత్వం జలమండలికి కేటాయి స్తూ తీసుకున్న నిర్ణయం తీవ్ర వివాదానికి కేంద్రబిందువైంది. ఈ భూమిలో ఇప్పటికే నిర్మాణం చేపట్టిన ఆలయాన్ని తొలగించేందు కు అధికారులు ప్రయత్నించిన సమాచారం వెలుగులోకి రావడంతో రాష్ట్రవ్యాప్తంగా హిందూ సమాజం భగ్గుమంది. ఈ పరిణామాలతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీనితో శారదాపీఠాన్ని సందర్శించిన మాజీ మంత్రి హరీష్‌రావు కూల్చివేతలను వెంటనే ఆపేవిధం గా చూడాలని మంత్రి శ్రీధర్‌బాబును కోరారు. దీంతో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్వయంగా జోక్యం చేసుకోవడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గినట్లు విశ్వసనీయ సమాచారం.





తరువాయి 2వ పేజీలో...

# ఇరాన్ పై క్షిపణుల వర్షం

మొదటి పేజీ తరువాయి...

ఇరాన్ దాడులు ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించాయి. దీనితో పశ్చిమాసియా ప్రాంతమంతా అట్టుడుకుతోంది. శనివారం రాత్రి కూడా ఇరాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణులు, యుద్ధ విమానాలతో దాడులు కొనసాగించడం.. అటు ఇరాన్ కూడా ఇజ్రాయెల్, గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై విరుచుకుపడుతుంటంతో.. ఎప్పుడేం జరుగుతుందోనన్న ఆందోళన నెలకొంది. మరింత ఉధృతంగా దాడులు చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్టు అమెరికా రక్షణ వర్గాలు శనివారం రాత్రి వెల్లడించాయి.

**అటు చర్చలు అంటూనే ఇటు దాడులు..**

ఇరాన్ అణుశుద్ధిని పూర్తిగా నిలిపివేయాలని, క్షిపణుల సామర్థ్యాన్ని తగ్గించుకోవాలని అమెరికా డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై ఇరాన్ ఒప్పందానికి రావాలని, లేకుంటే దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు హెచ్చరించారు కూడా. ఈ క్రమంలో ఒమన్ మధ్యవర్తిత్వంతో స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఇరాన్–అమెరికా మధ్య మూడు దఫాలుగా చర్చలు కూడా జరిగాయి. గురువారం జరిగిన చర్చల అనంతరం అణుశుద్ధి విషయంలో ఇరాన్ దిగివస్తోందని, పశ్చిమాసియాలో పరిస్థితులు చక్కబడతాయని కూడా వార్తలు వెలువడ్డాయి. కానీ దీనిపై తాను అంత సంతృప్తిగా లేనని ట్రంప్ శుక్రవారం పేర్కొన్నారు. అన్నట్టుగానే శనివారం ఉదయమే ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా శనివారం ఉదయం 9.30 గంటల సమయంలో ఇరాన్ రాజధాని టెహ్రాన్‌తోపాటు 30 కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులను ప్రయోగించాయి. ఇరాన్ క్షిపణి ప్రయోగ వ్యవస్థలు, మిలటరీ స్థావరాలతోపాటు ప్రభుత్వాధినేతలు, మిలటరీ ఉన్నతాధికారులు లక్ష్యంగా యుద్ధ విమానాలతోనూ ఏకకాలంలో దాడులు చేశాయి. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో అమెరికా, 'ఆపరేషన్ లయన్ రోర్ (సింహ గర్జన)' పేరుతో ఇజ్రాయెల్ ఈ ఆపరేషన్ చేపట్టాయి. దీనితో ఇజ్రాయెల్‌తోపాటు పశ్చిమాసియాలోని అన్ని అమెరికా స్థావరాలు, ఆస్తులను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ దాడులు చేపట్టింది.

**ఖమేనీ సురక్షితమే!**

అమెరికా దాడికి దిగవచ్చనే అంచనాల మేరకు ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా ఖమేనీని ముందుగానే భద్రమైన రహస్య ప్రదేశానికి తరలించినట్టు ఆ దేశ అధికార వర్గాలు వెల్లడించాయి. అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ కూడా సురక్షితంగానే ఉన్నట్టు తెలిపాయి. అయితే ఖమేనీ అల్లుడు, కోడలు మృతి చెందినట్టు పేర్కొన్నాయి. కాగా, తమ దాడుల్లో ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నసీర్, ఐఆర్‌జీసీ మిలటరీ కమాండర్ మహమ్మద్ పాక్‌పోర్ మృతిచెందినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. దీనిని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఖండించారు. తమ రక్షణ మంత్రి, ఉన్నతాధికారులు క్షేమంగా ఉన్నట్టు తెలిపారు.

**ఇరాన్ దాడులు ఆపకుంటే తీవ్ర పరిణామాలు: గల్ఫ్ దేశాల హెచ్చరిక**

తమ దేశాల్లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులు తమ సార్వభౌమత్వాన్ని సవాలు చేయడమేనని ఖతార్, యూఏఈ, సౌదీ, బహ్రెయిన్ తదితర దేశాలు హెచ్చరించాయి. దాడులు ఆపకుంటే ఇరాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించాయి. ఇరాన్ ప్రయోగిస్తున్న క్షిపణులను తమ రక్షణ వ్యవస్థలు సమర్థవంతంగా అడ్డుకుంటున్నాయని పేర్కొన్నాయి. ఈ దేశాలన్నీ తమ గగనతలాన్ని మూసేశాయి. పరిస్థితి చక్కబడే వరకు పౌరులెవరూ ఇళ్లలోంచి బయటికి రావొద్దని హెచ్చరించాయి.

**వేదన కలిగించాయి: ఒమన్ మంత్రి**

అమెరికా–ఇరాన్ మధ్య చర్చల్లో మధ్యవర్తిత్వం వహిస్తున్న ఒమన్ విదేశాంగ మంత్రి బద్ర్ అల్‌బుసైదీ తాజా పరిణామాల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో మూడు దశలుగా ఈ చర్చలు జరిగాయి. అవి పురోగతిలో ఉన్నట్టు అల్‌బుసైదీ గురువారం ప్రకటించారు కూడా. ఇలాంటి సమయంలో అమెరికా దాడులు చేపట్టడం ఆవేదన కలిగించాయని ఆయన శనివారం పేర్కొన్నారు. చర్చలు కీలక దశకు చేరుకుంటున్న సమయంలో అమెరికా దాడితో అంతా నిష్ఫలమైపోయిందని పేర్కొన్నారు. పరిస్థితి మరింత దిగజారకుండా అమెరికా వెంటనే దాడులు ఆపేయాలని అల్ బుసైదీ విజ్ఞప్తి చేశారు.

**ఒమన్‌పై దాడి చేయని ఇరాన్!**

గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్‌లోని అన్ని అరబ్ దేశాల్లో ఉన్న అమెరికా స్థావరాలపై క్షిపణులు ప్రయోగించిన ఇరాన్.. ఒక్క ఒమన్‌పై మాత్రం ఎలాంటి దాడి చేయలేదు. చాలా కాలం నుంచి ఇరాన్‌కు, ఇతర దేశాలకు మధ్యవర్తిగా ఒమన్ కొనసాగుతోంది. ప్రస్తుతం జెనీవాలో జరుగుతున్న అమెరికా–ఇరాన్ చర్చల్లోనూ ఒమన్ మధ్యవర్తిగా ఉంది.

**హోర్మూజ్‌లో నిలిచిన రాకపోకలు**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితి నేపథ్యంలో హోర్మూజ్ జలసంధిలో రాకపోకలపై ప్రభావం పడింది. జల సంధిలో ప్రయాణాలను నిలిపివేయాలని ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ హెచ్చరించినట్టు వాణిజ్య నౌకలను నిర్వహించే సంస్థలు తెలిపాయి. దీనితో చమురు సహా ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం పడనుంది. అయితే జల సంధిని మూసివేస్తున్నట్టు ఇరాన్ అధికారికంగా ప్రకటించలేదు. మరోవైపు హర్మూజ్ జలసంధి, అరేబియా సముద్ర ఉత్తర ప్రాంతానికి దూరంగా ఉండాలని అమెరికా రవాణా శాఖ వాణిజ్య నౌకలకు సూచనలు జారీ చేసింది. ముఖ్యంగా ఈ ప్రాంతాల్లోని అమెరికా నౌకలకు కనీసం 30 నాటికల్ మైళ్లకుపైగా దూరంలో ఉండాలని, లేకుంటే శత్రునౌకలుగా భావించి, చర్యలు చేపట్టే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

**సంయమనం పాటించండి**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త దాడుల నేపథ్యంలో భారత్ స్పందించింది. పశ్చిమాసియాలో నెలకొన్న తాజా పరిణామాలపై విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇరాన్ విదేశాంగ మంత్రి అరాగ్చీ, ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సార్‌తో జై శంకర్ ఫోన్లో మాట్లాడారు. సంయమనం పాటించాలని, చర్చలు, దౌత్యం ద్వారా ఉద్రిక్తతలను తగ్గించుకుని, సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

**ఖమేనీ నివాసానికి సమీపంలో పేలుడు**

టెహ్రాన్‌లోని ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా ఖమేనీ నివాసం, ప్రధాన కార్యాలయం సమీపంలోనే తొలి క్షిపణి దాడి జరిగింది. తర్వాత ఆ దేశ సైన్యం ఇస్లామిక్ రెవెల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ప్రధాన కార్యాలయానికి సమీపంలో భారీ పేలుళ్లు జరిగాయి. అనంతరం ఏకకాలంలో టెహ్రాన్‌లోని మరికొన్ని ప్రాంతాలతోపాటు కీలకమైన తబ్రిజ్, ఇస్ఫహాన్ పట్టణాలు, బుషెహర్, మినాబ్‌లలోని ఇరాన్ నౌకాదళ స్థావరాలు, మరికొన్ని చోట్ల కూడా భారీగా క్షిపణి దాడులు జరిగాయి. కీలకమైన చబహార్ పోర్టు వద్ద కూడా భారీగా పేలుళ్లు జరిగాయి. శనివారం ఉదయం కాసేపు దాడులు చేసి ఆపేసిన అమెరికా, ఇజ్రాయెల్ రాత్రికి మళ్లీ దాడులు ప్రారంభించాయి. ఇరాన్ మిలటరీ బలానికి కీలకమైన క్షిపణి ప్రయోగ వ్యవస్థలను ధ్వంసం చేయడంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాయి. కాగా, చరిత్రలోనే తొలిసారిగా ఒకేసారి 200 యుద్ధ విమానాలతో దాడులు చేశామని, 500కుపైగా లక్ష్యాలను ఛేదించామని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇరాన్ క్షిపణి రక్షణ వ్యవస్థలు, లాంఛర్లను ధ్వంసం చేసి.. తర్వాతి దాడులకు మార్గం సుగమం చేశామని తెలిపింది.

**పాఠశాలపై క్షిపణి దాడితో 85 మంది మృతి**

ఇరాన్‌లోని మినాబ్‌లో బాలికల పాఠశాలపై క్షిపణి దాడి జరిగింది. ఈ ఘటనలో చిన్నారులు సహా 85 మంది మరణించినట్టుగా ఇరాన్‌కు చెందిన టాస్నిమ్ వార్తా సంస్థ ప్రకటించింది. మినాబ్‌లో ఇరాన్ కీలక మిలటరీ స్థావరం ఉంది. ఉదయం దానిపై దాడి చేసిన ఇజ్రాయెల్.. క్షిపణి రక్షణ వ్యవస్థలు, రాడార్లను ధ్వంసం చేసింది. అయితే పాఠశాలపై దాడి అంశాన్ని పరిశీలిస్తున్నామని, సాధారణ పౌరులకు నష్టం జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలని బలగాలకు సూచించామని యూఎస్ సెంట్రల్ కమాండ్ శనివారం రాత్రి వెల్లడించింది. ఇక అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ వ్యాప్తంగా 201 మంది చనిపోయారని, 747 మంది గాయపడ్డారని ఇరాన్ రెడ్ క్రిసెంట్ సొసైటీ ప్రకటించింది.

# పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి









మొదటి పేజీ తరువాయి...

2015 గోదావరి పుష్కరాలకు జగిత్యాల జిల్లాలోని వివిధ పుష్కర ఘాట్ల వద్ద 1.50 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు చేశారని ఈసారి 2027 గోదావరి పుష్కరాలకు 4 కోట్ల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేశారు. ఇందుకు సంబంధించి చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు సంక్షేమ శాఖ మంత్రికి వివరించారు. అధికారులు తయారు చేసిన పనుల్లో కొన్ని మార్పులు చేర్పులు చేయాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలకు బాసరా నుంచి భద్రాచలం వరకు నిధులు కేటాయిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారని అన్నారు. ప్రస్తుతం అధికారులు జగిత్యాల జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనులకు రూ. 940 కోట్లతో అంచనాలు తయారు చేశారని తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వస్తారని పారిశుద్ధ్య పనులతో పాటు పార్కింగ్ సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ప్రభుత్వం తరపున అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. పుష్కరాల సందర్భంగా విఐపి భక్తుల లాగే సామాన్య భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. గోదావరి నది తీరం వెంట ఉన్న ఆలయాలను ఆగమ శాస్త్రం ప్రకారం అభివృద్ధి చేయాలని సూచించారు.

గత పుష్కరాల కంటే భిన్నంగా అభివృద్ధి పనులు చేయాలని మంత్రి అన్నారు. పార్కింగ్ కు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కనురెప్ప పాటు కరెంట్ అంతరాయం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గోదావరి పుష్కరాలకు నిధుల కేటాయింపు కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని కలుస్తానని తెలిపారు. మరోసారి 10 రోజుల్లో పుష్కరాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం నుండే జిల్లాలో గోదావరి నది ప్రవేశిస్తుందని అలాగే పుష్కర స్నానాలకు జిల్లా తో పక్క జిల్లా భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఘాట్ల నిర్మాణాలు, ఆలయాల వద్ద మౌలిక వసతులు భద్రత ఏర్పాట్లు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా పుష్కరాలు జరుగుతాయని వచ్చే 2027 గోదావరి పుష్కరాలకు సంబంధించి మన జిల్లాలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు అవసరమైన ఘాట్ నిర్మాణం, రోడ్డు విస్తరణ, లైటింగ్, ఇతర ఏర్పాట్లు, ఆలయాల అభివృద్ధి కు ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పిస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ 2027 గోదావరి పుష్కరాలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు, రాష్ట్ర సంక్షేమ శాఖ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచనలు పాటిస్తూ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రవహిస్తున్న గోదావరి నది తీరం వెంట ఉన్న ఘాట్లను, ఆలయాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అందుకు తగిన బందోబస్త్, భద్రత మరియు పార్కింగ్ స్థలాల పై పూర్తి స్థాయిలో పోలీస్ సిబ్బందిని నియమించి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమీక్ష లో పంచాయితీ రాజ్ శాఖ, ఆర్ అండ్ బి శాఖ, విద్యుత్ శాఖ, ఇరిగేషన్, మిషన్ భగీరథ, సంబంధిత జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఆలయాల ఈవోలు, తహసీల్దార్ లు, ఎంపిడివోలు, పోలీసు శాఖ, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రోత్సాహం

మొదటి పేజీ తరువాయి...

నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు మంథని లో టీ వర్క్స్ ఆధ్వర్యంలో డ్రీమ్,స్టార్ట్,రైస్ సంస్థ పని చేస్తుందని ని అన్నారు.

**ప్రభుత్వ బడిలో కృత్రిమ మేధస్సు**
**–జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

టీ–వర్క్స్ యూనిట్ ను 7నెలల క్రితం మంథని లో ప్రారంభించామని,ఇక్కడ పిల్లలు అనేక నూతన ఆవిష్కరణలు తయారు చేసేందుకు ఉత్సాహంగా ముందుకు వచ్చారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.జిల్లాలో ముందస్తుగా 20 ప్రభుత్వ పాఠశాలల్లో ఏ.ఐ ఆధారిత బోధన,కృత్రిమ మేధస్సు పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించిన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.మంథని లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ వాడకం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించడంతో రాబోయే విద్యా సంవత్సరం నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఏఐ బోధకం జరిగేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఇన్నోవేషన్ ప్రోత్సహించే దిశగా ఎంఓయూ చేసుకునేందుకు ముందుకు వచ్చిన ఔత్సాహిక వేత్తలకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలకు ఉన్న రోజు వారి సమస్యల పరిష్కారాని కి మన ఆవిష్కరణలు ఉపయోగపడాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ వర్క్స్ సి.ఈ.ఓ.జోగేందర్,మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్,వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి,ఆర్.డి.ఓ.సురేష్, తహసిల్దార్ ఆరిపోద్దిన్,మున్సిపల్ కమిషనర్ మనోహర్,సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా వేట్లపాలెంలో భారీ విస్ఫోటం

మొదటి పేజీ తరువాయి...

అప్పుడు... అక్కడ పని చేస్తున్న వారిలో అత్యధికులు బాధితులుగా మారారు. తయారీ కేంద్రం కుప్పకూలి... చుట్టుపక్కల ప్రాంతం పొగచూరి... వాహనాలు ఛిద్రమై... మృతదేహాలు చెల్లా చెదురై... ఆ ప్రాంతం యుద్ధ భూమిని తలపించింది. క్షతగాత్రుల హాహాకారాలతో దద్దరిల్లింది.

అది... కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం శివారు! గోదావరి కాలువ అవతల పచ్చని పొలాల మధ్య... సూర్యశ్రీ ఫైర్ వర్క్! శనివారం మధ్యాహ్నం 2.10 గంటలు! శుభకార్యాలు, జాతర్ల కోసం భారీగా బాణసంచా తయారు చేయడంలో కార్మికులు నిమగ్నమయ్యారు. అంతలోనే... ఒక్కసారిగా పెను విస్ఫోటం! ఎనిమిది కిలోమీటర్ల దూరానికీ వినిపించిన శబ్ధాలు! భూకంపం వచ్చిందా అన్నంతగా కంపించిన పరిసరాలు! వరుసగా పేలుళ్ల మీద పేలుళ్లు జరుగుతూనే ఉన్నాయి. 20 మీటర్ల ఎత్తుదాకా మంటలు ఎగిసి పడ్డాయి. పేలుళ్ల ధాటికి అక్కడికక్కడే 21 మంది చనిపోయారు. బాణసంచా తయారీ కేంద్రానికి సంబంధించిన రెండు షెడ్లు కుప్ప కూలిపోయాయి. కార్మికులకు సంబంధించిన ద్విచక్ర వాహనాలు ముక్కలు ముక్కలుగా విడిపోయాయి. సినిమాల్లో చూపినట్లుగా సైకిళ్ల గాలిలోకి ఎగిరి కిందపడ్డాయి. ఇనుప డ్రమ్ములు, స్తంభాలు తుత్తునియలయ్యాయి. పేలుడు తీవ్రత తెలుపుతూ... ఆ ప్రాంతమంతా మరుభూమిని తలపించింది.

**అసలేం జరిగింది...**

వేట్లపాలెంలోని సూర్యశ్రీ ఫైర్ వర్క్ బాణసంచా తయారీ కేంద్రం బాణాసంచా తయారీకి ప్రసిద్ధి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో శుభకార్యాలు, జాతరలు, పండగలకు ఇక్కడి నుంచే బాణసంచా వెళ్తుంది. అడబాల శ్రీను అనే వ్యక్తి తన ఇద్దరు కుమారులు అడబాల వీరబాబు, అర్జున్ పేర్లతో ఈ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. తాజాగా... జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం సింగారమ్మ చింత అమ్మవారి ఉత్సవాలకోసం భారీ ఆర్డరు వచ్చింది. దీంతో తాత్కాలికంగా మరికొందరు కార్మికులను నియమించుకున్నారు. సామర్లకోట, వేట్లపాలెం, మేడపాడు తదితర ప్రాంతానికి చెందిన సుమారు 70 మంది శనివారం బాణసంచా తయారీ పనికి వెళ్లారు. మధ్యాహ్నం రెండు గంటల సమయానికి వారిలో దాదాపు సగంమంది భోజనానికి వెళ్లారు. మిగిలిన వారంతా పనిలో నిమగ్నమయ్యారు. వివిధ వర్గాల కథనం ప్రకారం... కలర్ చిచ్చుబుడ్ల తయారీ దగ్గరే తొలి చిచ్చు పుట్టింది. ఈ చిచ్చుబుడ్లలో మందు కూరేందుకు మెల్లగా సుత్తితో కొడతారు. ఆ సమయంలోనే నిప్పు రవ్వ రాజుకుంది. అది పక్కనే ఉన్న 'సెర్చ్ లైట్' అనే మరోరకం బాణసంచాపై పడింది. మెల్లగా పేలుడు మొదలైంది.

**FORM IV ( See Rule 8)**

**Statement about ownership and other particulars about newspaper PRAJA KALAM to be published in the first issue every year after the last day of February**

| | | |
|---|---|---|
| 1. | Place of publication | : Nizamabad |
| 2. | Periodicity of its publication | : Telugu DAILY |
| 3. | Printer's Name | : Kalakonda Ramakrishna |
| | Nationality | : INDIAN |
| | Address | : H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 |
| 4. | Publisher's Name | : Kalakonda Ramakrishna |
| | Nationality | : INDIAN |
| | Address | : H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 |
| 5. | Editor's Name | : Kalakonda Ramakrishna |
| | Nationality | : INDIAN |
| | Address | : 5-36,Pillaipally(V), Pochampally (M) Yadadri Bhuvanagiri Dist. 508284 |
| 6. | Names and address of Individuals who own the news paper and partners of share holders holding more than one percent of the total capital | : Kalakonda Ramakrishna<br>5-36, Pillaipally(V), Pochampally (M) Yadadri Bhuvanagiri Dist. 508284 |

I, Kalakonda Ramakrishna here by declare that the particulars given above are true to the best of my knowledge and belief.

**Date : 01.03.2026**
**Place: Nizamabad**

Sd/-
**Kalakonda Ramakrishna**
**Publisher**

## రేవంత్‌రెడ్డి రెండేళ్ల పాలన

# అన్ని రంగాల్లో దెబ్బ

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజాకలం) :

రెండు సంవత్సరాల కాలంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాల్లో అధఃపాతాళానికి కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి తీసుకుపోయారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేవలం తన ఆర్థిక ప్రయోజనాలు, రియల్ ఎస్టేట్ వ్యవహారాల కోసం మాత్రమే రేవంత్‌రెడ్డి పరిపా లన చేస్తున్నారని, అందుకే హైదరాబాద్ నగరంలో భూములే లక్ష్యంగా అక్రమ సంపాదన కోసమే పూర్తి స్థాయిలో హైదరాబాద్ నగరాన్ని పతనం చేశారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు, అనుచరుల కోసం వేల కోట్ల రూపాయలను రాష్ట్ర రాజధాని నుంచి దోచుకోవడానికి 'హైడ్రా' నుంచి మొదలుకొని పారిశ్రామిక భూముల స్కామ్, టీడీఆర్ పేరిట మరొక స్కామ్, ఇలా ఫోర్త్ సిటీ భూముల కుంభకోణం నడుస్తోందని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి 24 నెలలుగా చేసింది కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారమే అని అన్నారు. రాష్ట్ర రాజధానిలో కనీసం దోమల నివారణ కూడా చేయలేనంత దుర్మార్గమైన పరిపాలనా వైఫల్యం నెలకొని ఉన్నదన్నారు. నగరంలో 10 సంవత్సరాల క్రితం ఎప్పుడూ లేనటువంటి కరెంట్ కోతలు, మంచినీటి ఇబ్బందులు, పారిశుధ్య సమస్యలు అన్నీ తిరిగి రాష్ట్ర రాజధానిలో దర్శనమిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నగర ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో బీఆర్ ఎస్, జీహెచ్‌ఎంసీ నగర పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలతో కేటీఆర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించి భవిష్యత్ కార్యా చరణ, అసెంబ్లీ సమావేశాల్లో నగరానికి సంబంధించి లేవనెత్తాల్సిన అంశాలు వంటి వాటిని విస్తృతంగా చర్చించారు. పార్టీ పరంగా అటు ప్రభుత్వం పైన చేయాల్సిన పోరాటానికి సంబంధించిన అంశంలో కేటీఆర్ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జీహెచ్‌ఎంసీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, నియోజకవర్గ ఇన్‌చార్జులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... రేవంత్‌రెడ్డి అవగాహన రాహిత్యంతో, అక్రమ సంపాదన లక్ష్యంగా తన భూములకు విలు వ తీసుకురావడం కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో ఉన్న సిటీని పట్టించుకోవడం లేదన్నారు.

## శారదాపీఠం భూముల వివాదంలో

# వెనక్కి తగ్గిన ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకునేందుకు మంత్రి శ్రీధర్‌బాబుపై హిందూ సంఘాలు, ఆధ్యాత్మిక సంస్థలు ఆశలు పెట్టుకున్నాయి.

కేసీఆర్ హయాంలో.. శారదాపీఠం ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలను రాష్ట్రంలో విస్తరించేందుకు గతంలో ప్రభుత్వం అధికారికంగా భూమి కేటాయించింది. అప్పటి సీఎం కేసీఆర్ హయాంలోనే ఈ కేటాయింపు జరిగింది. విశాఖ శారదా పీఠం అధిపతి స్వరూపనందేంద్ర సరస్వతి విజ్ఞప్తిమేరకు సుమారు రెండు ఎకరాల భూమి ని పీఠానికి కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ కేటాయింపు తర్వాత పీఠం అక్కడ ఆలయ నిర్మాణం చేపట్టి, పూజా కార్యక్రమాలు ప్రారంభించింది. భక్తులు కూడా అక్కడికి వచ్చి పూజలు నిర్వహిస్తూ, ఆ ప్రదేశం ఆధ్యాత్మిక కేంద్రంగా మారింది. అయితే ఇటీవల అధికారులు ఈ భూమిని తిరిగి ప్రభుత్వ అవసరాల కోసం వినియోగించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ముఖ్యంగా ఈ భూమిని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (జలమండలి) అవసరాల కోసం కేటాయించే చర్యలు ప్రారంభించారు. భూ మి కేటాయింపు మార్పు నేపథ్యంలో అక్కడ ఉన్న ఆలయ నిర్మాణాన్ని తొలగించేందుకు అధికారులు ప్రయత్నించినట్లు సమాచారం బయటకు రావడంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తమైంది.

ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్న ప్రదేశాన్ని అకస్మాత్తుగా ప్రభుత్వ అవసరాల పేరుతో స్వాధీనం చేసుకోవడం సరైంది కాదని హిందూ సంఘాలు తీవ్రంగా స్పందించాయి. ఆలయాన్ని తొలగించే ప్రయత్నం హిందూ భావోద్వేగాలను దెబ్బతీసిందని, ప్రభుత్వం వెంటనే నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ అంశం సామాజిక మాధ్యమాల్లో కూడా వైరల్ కావడంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎ త్తున చర్చ ప్రారంభమైంది. వివిధ హిందూ సంఘాలు, ధార్మిక నాయకులు ఈ చర్యను తీవ్రంగా ఖండించారు. వివాదం తీవ్రరూపం దాల్చిన నేపథ్యం లో మంత్రి శ్రీధర్ బాబు వెంటనే స్పందించినట్లు తెలిసింది. హిందూ సంఘాల ప్రతిని ధులు ఆయనను కలిసి పరిస్థితిని వివరించడంతో మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు సమాచారం.

## సీసీ కెమెరాలు ఏర్పాటు




మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా కలం) వేంపేట్ గ్రామంలో గతంలో ఉన్న సిసి కెమెరా లు పని చేయడం లేదు. ఈమధ్య దొంగల భయం ఎక్కువ ఉన్నందున కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని పోలీసుశాఖ వారు సూచించారు. వారి సూచనల మేరకు గ్రామభివృద్ధి కమిటీ తోడ్పాటుతో గ్రామంలో కొత్త కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ ఎలేటి వినోద్ రెడ్డి, కార్యదర్శి బండారి సంతయ్య తదితరులు పర్యవేక్షించారు. సీసీ కెమెరాల ఏర్పాటును గ్రామస్తులు అభినందించారు.

## మెట్ పల్లిలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా కలం) మేరు సంఘం ఆధ్వర్యంలో టేలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేరు సంఘం మెట్ పల్లి ఆధ్వర్యంలో సంఘ భవనం నూతన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్లు సంఘ అధ్యక్షులు రామగిరి సత్యం లు కేక్ కట్ చేసి టైలర్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లను



సంఘ అధ్యక్షులు ఘనంగా సన్మానించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ మేరు సంఘానికి కులవృత్తులుగా టేలర్ గా పని చేస్తున్న వారికి ప్రభుత్వపరంగా తనవంతుగా సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. మున్సిపల్ పరిధిలో కుట్టు మిషన్ వారికి మెప్మా సహకారంతో రుణాలు అందజేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్స్ బత్తుల నరేశ్, మసుల ప్రవీణ్, పందిరి రమేశ్, సంఘ అధ్యక్షులు రామగిరి సత్యం దేవరకొండ విష్ణు, ధర్మపురి వేణు, సుఖేందర్ గౌడ్, మాడిశెట్టి అంజయ్య, టేలర్ సంఘం అధ్యక్షులు బర్ల నరసయ్య, శ్రీరామ్, ప్రభు, ఈశ్వర్, విజయ్, రమేశ్, రవి, కార్తీక్, రాజు, శ్రీను, లింబాద్రి, తదితరులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కోమటి కొండాపూర్ ప్రభుత్వ పాఠశాల లో ఘనంగా సైన్స్ డే




ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 28( ప్రజాకలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని కోమటి కొండాపూర్ ప్రభుత్వ పాఠశాల లో ఘనంగా సైన్స్ డే కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా విద్యార్థులు సైన్స్ పరికరాలు, ప్రాజెక్టు లు తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయురాలు. సుధారాణి, ఉపాధ్యాయులు అల్లకట్టు సత్యనారాయణ, వేణు గోపాల్, గూరుడు విశాల్, జ్యోత్స మేడం విద్యార్థిని - విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజవంతం చేశారు

## మాట నిలబెట్టుకున్న మున్సిపల్ కౌన్సిలర్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా కలం) మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆ వార్డు కౌన్సిలర్ మాట నిలబెట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే... మెట్ పల్లి పట్టణంలోని 15వ వార్డులో నివాసం ఉంటున్న శ్రీపతి రత్న



అని మహిళ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు మున్సిపల్ కౌన్సిలర్ అరిగెల అనూష రాకేష్ పటేల్ శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న 15వ వార్డు కౌన్సిలర్ అరిగెల అనూష-రాకేష్ పేద కుటుంబంలో ఎవరైనా మరణిస్తే తక్షణ సహాయం కింద రూ. 5000 ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా సైనిక్ ఫౌండేషన్ తరపున 25 కిలోల బియ్యం బస్తా అందజేశారు. భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి అండగా ఉంటామని, వార్డు ప్రజల కష్ట సుఖాలలో తోడుగా ఉంటామని 15వ వార్డు బీజేపీ ఇంచార్జ్, సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు అరికెల రాకేష్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన అవసరం

### సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా కలం) చట్టాలపై అవగాహనతోనే ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీనేజ్ దశలోనే ప్రతి విద్యార్థి జనరల్ నాలెడ్జి, కరెంట్ అఫైర్స్ తో పాటూ పొక్సో యాక్ట్ , ఐటి యాక్ట్, మోటర్ వెహికిల్ యాక్ట్ లాంటి చట్టాలను కూడా అధ్యయనం చేయాలని సూచించారు. పిల్లలకు, విద్యార్థులకు చట్టాలు ఏంటి అంటే కుదరదని హెచ్చరించారు. చట్టాలు అతిక్రమిస్తే శిక్షలు తప్పవని అన్నారు. అనంతరం డ్రగ్స్ నియంత్రణ పై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక అలరించింది. అనంతరం న్యాయ మూర్తిని ఉపాధ్యాయ బృందం శాలువా కప్పి సన్మానించారు. ఈ సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు



తోగిటి రాజశేఖర్, రిటెయినర్ లాయర్ నల్ల రాజేందర్, న్యాయవాదులు కోటగిరి వెంకట స్వామి, ఓగులపు శేఖర్, ఒజ్జెల శ్రీనివాస్, రాంపల్లి జగన్, తెడ్డు ఆనంద్, ఆకుల సురక్ష, ఆకుల మానస, గురిజెలా గోపి, సామ అనిరుద్, తలారి రాజశేఖర్, బాస రాములు, ద్యావని సత్య నారాయణ, గడ్డం ప్రశాంత్ రెడ్డి, తరి పురుషోత్తం, ప్రధాన ఉపాధ్యాయులు నారాయణ, ఉపాధ్యాయులు సవిత, శారద, రవీందర్, మోహన్, సురేష్, నవీన్, దామోదర్, లక్ష్మి నారాయణ, రాజేంద్రప్రసాద్, హరిప్రసాద్, జ్ఞానేశ్వర్ ఉన్నారు

## కోరుట్లలో సైన్స్ దినోత్సవం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా కలం) జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం కోరుట్ల మైనార్టీ గురుకుల పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించి విద్యార్థులకు సెన్స్ గొప్పతనాన్ని వివరించారు. ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ రాములు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర. సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలని సూచించారు. సమాజంలో వస్తున్న ఆధునిక, సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని, మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల నమూనాలను ప్రదర్శించారు. నిత్యావసర వస్తువుల కత్తిని ఎలా గుర్తించాలో పరీక్షల ద్వారా తెలిపారు. జోర్ణవ్యవస్థ. సముద్ర ఆవరణ వ్యవస్థ నమూనాలు, థర్మామీటర్, పట్టుపురుగు-జీవితచక్రం, మానవ ఎవలకల అమరిక తీరు వంటి నమూనాలు సుమారు 70 రకాల నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. భారత భౌతిక శాస్త్ర వేత్త సక సివి. రామన్ -ఎఫెక్ట్ ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. సందర్భంగా విద్యార్థులకు సైన్స్ సంబంధిత అంశాలపై పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలోగత ఇంచార్జి ప్రిన్సిపాల్ శంకర్, కళాశాల కో- ఆర్డినేటర్ లావణ్య, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## అరివ్ ఆలివ్ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

### - రోడ్డు ప్రమాదాల నివారణపై విస్తృత అవగాహన

జగిత్యాల్ ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా కలం)

రోడ్డు ప్రమాదాలను తగ్గించి సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్ లో "అరివ్ ఆలివ్"కార్యక్రమంలో భాగంగా ఆటో, బస్సు, లారీ మరియు ఇతర వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రస్తుత రోజులో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది చనిపోవడం జరుగుతుందని ఈ రోడ్డు ప్రమాదాలు, వాటి వల్ల జరిగే ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని ప్రజల్లో అలవాటు చేయడం, గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం మరియు చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయడం వలననే జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు, దీర్ఘదూర ప్రయాణాలు చేసే లారీ మరియు బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో



స్పష్టమైన చూపు లేకపోతే, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ సైన్ బోర్డులు, ముందున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల డ్రైవర్లు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా, సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని తెలిపారుఈ శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించడం జరిగింది. అవసరమైన డ్రైవర్లకు తగిన సూచనలు ఇచ్చి, చూపు సమస్యలు గుర్తించిన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేయడంతో పాటు అవసరమైన మందులు కూడా పంపిణీ చేశారు. అవసరమైతే తదుపరి చికిత్స కోసం సంబంధిత ఆసుపత్రులకు రిఫర్ చేసే ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, సీ.ఐ లు కరుణాకర్, రవీందర్,ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం డాక్టర్ లు మృదుల రెడ్డి, సుదీప్, పోలీస్ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ మోహన్ కు సన్మానం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా కలం) మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ పదవి విరమణ సందర్భంగా మెప్మా భవనంలో ఆయనకు టిఎంసి సోమిడి శివ, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు బబ్బురి లక్ష్మి, ఆర్పి అధ్యక్షురాలు శ్రీదేవి, ఆర్పీలు మహిళా సంఘ వార్డు అధ్యక్షులు ఘనంగా సన్మానం చేశారు.

## కోనరావుపేట గ్రామాన్ని సందర్శించిన వైద్యాధికారి



.మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా కలం) జగ్గసాగర్ పి హెచ్ సి డాక్టర్ అంజిత్ రెడ్డి కోనరావుపేట గ్రామంలో సందర్శించి ఆరోగ్యం పట్ల పాటించవలసిన జాగ్రత్తలపై తగు సూచనలు చేశారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, కలుషితం అయిన నీరు త్రాగవద్దు సూచించారు. వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మారు గంగారెడ్డి, ఉప సర్పంచ్ జక్కని పరందాములు, కార్యదర్శి రాణా ప్రతాప్, కారోబార్ శ్రీనివాస్, ఏ ఎన్ ఎం సరోజా, శ్వేత, ఆయాలు భాగ్య లక్ష్మి, అనుషా పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ కు సన్మానం

మెట్పల్లి కోరుట్ల ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా కలం) బంటు పేట మాల సంఘం బంటు పేట యువసేన అధ్యక్షులు బిట్లుగు కార్తిక్ ఆధ్వర్యంలో మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువ తో సన్మానించారు. ఈ సందర్భంగా సందర్భంగా చైర్మన్ కి బంటు పేట కాలనీలో వాటర్,సిసి రోడ్డు,మురికి కాలువల సమస్యను వివరించారు. అనంతరం చైర్మన్ వార్డ్ సమస్యలను త్వరలో పరిష్కారం చేస్తానన్నారు. ఇదే తరుణంలో 26.19వ వార్డు కౌన్సిలర్ లను బొడ్ల రమేశ్, బొడ్ల ఆనంద్ ను మైలారపు రాము ను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కారం నరేశ్,బోలుమల్ల సుమన్, సోగల మల్లేశ్, జంగం విజయ్, కంబ అశోక్, దోగేరీ హైందవ్ పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన ఏఎస్ఐ బిక్షపతి కి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు



జగిత్యాల్ ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా కలం)

పోలీస్ శాఖలో గత 36 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ఏఎస్ఐ బిక్షపతి ని శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. సుధీర్ఘ కాలంగా పోలీస్ శాఖ లో విధులు నిర్వహించి సేవలు మరువమని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, ఆర్.ఐ లు కిరణ్ కుమార్, ఎస్.ఐ సతీష్, సిబ్బంది పాల్గొన్నారు

## వీధి కుక్కల బెడద నివారించాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ కు 50 వార్డు కౌన్సిలర్ ములస్తం లావణ్య - మహేష్

జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజాకలం)వీధి కుక్కల బెడద నివారించాలని మున్సిపల్ చైర్ పర్సన్ కు 50 వార్డు కౌన్సిలర్ ములస్తం లావణ్య - మహేశ్ జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి - శ్రీనివాస్ ను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ జగిత్యాల పట్టణంలోని -50 వార్డు, పట్టణంలోని ఇతర వార్డులలో గల వీధికుక్కలకు చర్మవ్యాధి సోకి విచక్షణా రహితంగా వృద్ధులు, పిల్లలు, మహిళలపై దాడిచేస్తూ, కాటు వేయడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారని, సత్వరవే వీధికుక్కలను పట్టించి పట్టణం నుండి తరలించాలని ములస్తం లావణ్య - మహేశ్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని అనేక వార్డులలో వీధి కుక్కల బెడద లోటు చర్మవ్యాధులతో ఉండదం వలన అనేక వార్డులలో ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాలకు వెళ్ళే విద్యార్థినీ, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు అనేక రోజుల నుండి వివిధ వార్డులలో ప్రజలు మున్సిపాలిటి ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఇతర పట్టణాలకు వెళ్ళి తిరిగి జగిత్యాలకు రాత్రివేళల్లో చేరితే, వారి ఇండ్లకు రాత్రివేళల్లో ఎవరైనా వీధుల్లో నడవాలంటే కుక్కలు ఎక్కడి వచ్చి దాడి చేస్తాయోనని భయంతో పట్టణ ప్రజలు భయాందోళనలకు గురి అవుతన్నారు. కొన్ని సందర్భాలలో పట్టపగలే వింతవింతగా ప్రవర్తిస్తూ, మూకుమ్మడిగా వెంటపడుతున్నాయని, దీనితో ఆ సమయంలో ఎక్కడి పరిగెత్తలేక, వాటిని ఎలా. ఎదుర్కోవాలో తెలియక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని వివరించారు. నూతనంగా ఎన్నిక కాబడి, మొదటి మున్సిపల్ సమావేశంలో మొదటి ప్రాధాన్యత క్రింద అంశాన్ని పెట్టినందులకు అభినందనీయం కొనియాడారు. కానీ, 2024 లో టి. ఆర్. నగర్ నందు 30లక్షలతో వీధికుక్కలను సేకరించి నివాస ముంచే భవనాన్ని నిర్మించడం జరిగిందని, కుక్కల



కుటుంబ నియంత్రణ కొరకు గత కౌన్సిల్లో ఒక్కొక్క కుక్కకు రూ1450 చొప్పున 70 లక్షల రూపాయలు కేటాయించి అందులో ఎంత ఖర్చు చేసారో అధికారులకే తెలియాలని,ఈ అంశంపై అనేక సార్లు పత్రికల్లో కథనాలు కూడా రావడం జరిగిందన్నారు. కానీ కుక్కల కుటుంబ నియంత్రణ మాత్రం జరుగలేదని, వాటి సంతతి అంతకంతకు పెరుగుతూనే ఉందని, అనేక వార్డులలో వార్డు ప్రచారంలో అభ్యర్థులు అందరు కూడా ముఖ్య సమస్య కుక్కల బెడదగా ఉందని, పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఓట్లు అడిగినది వాస్తవం అని అన్నారు. ఈ అంశాన్ని అమోదించి, ఎలాంటి పొరపాట్లు లేకుండా, అవినీతి లేకుండాయ్ వీధికుక్కలను పట్టించి పట్టణం నుండి తరలించి పట్టణ ప్రజల అతి ముఖ్యమైన సమస్యను సత్వరమే పరిష్కరించాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ వాణి కి 50వ వార్డు కౌన్సిలర్ ములస్తం లావణ్య మహేశ్ ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.

ప్రజా కలం
ఆదివారం, మార్చి 1, 2026

# అమెరికాను మించి ఇజ్రాయెల్...

భారత ప్రధాని నరేంద్రమోదీ రెండు రోజుల పర్యటన కోసం ఇజ్రాయెల్ వెళ్లారు. ఈ పర్యటన భారత్‌కు అతి కీలకమైనదిగా విశ్లేషకులు పేర్కొంటున్నారు. భారత్–ఇజ్రాయెల్ సంబంధాలు కేవలం ఆధునిక ఒప్పందాలకు మాత్రమే పరిమితం కాదు.. దశాబ్దాలుగా రహస్య సహకారంతో ముడిపడి ఉన్నాయి. ఈ దౌత్య బంధం రక్షణ, సాంకేతికతల్లో కీలక పాత్ర పోషిస్తోంది. దౌత్య సంబంధాలు లేనప్పటికీ ఇజ్రాయెల్ 1971లో భారత్‌కు ఆయుధాలు, శిక్షణ అందించి అమెరికా ఒత్తిళ్లను ఎదిరించింది. ఈ రహస్య చర్య భారత విజయానికి ముఖ్య కారణమైంది. ఇది రెండు దేశాల మధ్య విశ్వాసానికి మొదటి గుర్తింపు. ఇక 1980లో పాకిస్తాన్ అణు కార్యక్రమాన్ని ఆపేందుకు ఇజ్రాయెల్ ధ్వంసా అధికారం సిఫార్సు చేసింది. ఈ ప్రతిపాదన భారత భద్రతా ఆందోళనలను పరిష్కరించే స్ఫూర్తిని చూపింది. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య జరిగిన చర్చలు రెండు దేశాలను వ్యూహాత్మకంగా దగ్గర చేశాయి. ఇరు దేశాల బందాన్ని బలోపేతం చేశాయి. ఇక ఇటీవల ఆపరేషన్ సిందూర్‌కు ఇజ్రాయెల్ పూర్తి మద్దతు ఇచ్చింది. పాకిస్తాన్‌కు టర్కీ డ్రోన్లు అందించింది. వాటితో భారత్‌పై పాకిస్తాన దాడికి యత్నించింది. అదే సమయంలో ఇజ్రాయెల్ భారత్ యాంటీ డ్రోన్ టెక్నాలజీ అందించింది. దీంతో భారత సైన్య పాకిస్తాన్ డ్రోన్లను సమర్థవంతంగా తిప్పికొట్టింది. నెతన్యాహు గతంలో ఐక్యరాజ్యసమితిలో వాషింగ్టన్ కంటే ఢిల్లీనే ఎక్కువగా నమ్ముతామని చెప్పారు. రక్షణ, వ్యవసాయం, అఐ రంగాల్లో సహకారం ఇప్పుడు అభివృద్ధి చెందుతోంది. ఈ చరిత్రాత్మక సంఘటనలు రెండు దేశాల సంబంధాన్ని విశ్వాసంతో బలపరుస్తున్నాయి. భవిష్యత్తులో సైబర్ భద్రత, డ్రోన్ సాంకేతికతల్లో మరిన్ని భాగస్వామ్యాలు ఆశిస్తున్నాయి. ఇది భారత్ మధ్యప్రాచ్య వ్యూహంలో కీలకమవుతుంది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహు భారతీయ సంప్రదాయ దుస్తులు ధరించి కలిశారు. ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక ఎయిర్‌పోర్టులో నెతన్యాహు భార్య కాషాయ రంగు దుస్తులు ధరించి వచ్చింది. ఇలాంటి నేపథ్యంలో మోదీ పర్యటనపై ఒకవైపు సానుకూల విశ్లేషణలు వస్తుండగా కొందరు ఈ పర్యటనతో భారత్‌కన్నా ఎక్కువగా నెతన్యాహుకే లబ్ధి కలుగుతుందని అభిప్రాయపడుతున్నారు. మోదీ పర్యటన వెనుక రాజకీయ లక్ష్యాలు ఉన్నట్లు పేర్కొంటున్నారు. గతంలో భారత్ ? ఇజ్రాయెల్ మధ్య సత్సంబంధాలు ఉండేవి కావు. పాలస్తీనాపై వ్యతిరేకత కారణంగా భారత్ ఇజ్రాయెల్‌ను దూరంగా ఉంచింది. అయితే పీవీ నర్సింహారావు పాలనలో దౌత్య సంబంధాలు ఏర్పడ్డాయి. బీజేపీ, సంఘ్ పరివార్ మొదటి నుంచి ఇజ్రాయెల్ అనుకూలంగా ఉనానయి. ఇజ్రాయెల్ ముస్లిం దేశాలకు వ్యతిరేకంగా యుద్ధాలు చేస్తుంది. అందుకే బీజేపీ, సంఘ్ ఇష్టపడతాయి. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత రక్షణ, సాంకేతికతల్లో భారత్?ఇజ్రాయెల్ బంధం బలపడింది. తాజా పర్యటనలో ఇజ్రాయెల్ పార్లమెంట్ (క్నెసెట్)లో ప్రసంగం చారిత్రకం. అయితే, విపక్షం ప్రభుత్వ వ్యతిరేకతతో బహిష్కరణ ప్రకటించింది. నెతన్యాహు బలహీన స్థితిలో ఉన్నారు. ఎన్నికలు జరిగితే ఓటమి అవకాశం ఎక్కువ. అవినీతి ఆరోపణలు, జుడీషియల్ సంస్కరణలపై ప్రతిపక్షుల వ్యతిరేకత, హమాస్ దాడి ముందు పదవి కోల్పోయే పరిస్థితి. ప్రపంచవ్యాప్తంగా వందకు పైగా దేశాలు వ్యతిరేకులు, సౌత్ ఆఫ్రికా అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు నుంచి అరెస్ట్ వారెంట్ కోరిందినెతన్యాహు మోదీ ఆహ్వానంతో తన ఇమేజ్‌ను మెరుగుపరచుకోవాలని భావించారు. భారత్ ప్రధాని సందర్శన ఆయనకు దేశీయ, అంతర్జాతీయ గౌరవాన్ని పెంచుతుంది. ఈ ప్రాంతంలో చర్చలు ? శాంతియుత పరిష్కారాలకు భారతదేశం నిరంతర మద్దతు తెలుపుతుందని, ఉద్రిక్తతలను తగ్గించడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రధాన మంత్రి మోదీ వెల్లడించారు. శాంతికి మార్గంగా గాజా శాంతి ప్రణాళికను ఆయన ప్రత్యేకంగా స్వాగతించారు. స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి భారత్ పూర్తిగా మద్దతు ఇస్తుందని, మానవాళి ఎప్పుడూ సంఘర్షణ బాధితురాలిగా మారకూడదని పేర్కొన్నారు. ఉమ్మడి మీడియా సమావేశంలో, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రధాన మంత్రి మోదీ పర్యటనను అద్భుతమైనదిగా, అసాధారణంగా అభివర్ణించారు. తక్కువ వ్యవధి ఉన్నప్పటికీ, ఇది చాలా హృదయాన్ని కదిలించేదన్నారు. అంతకుముందు రోజు పార్లమెంటులో ప్రధాని మోదీ ప్రసంగం భావోద్వేగ ప్రభావాన్ని ఆయన ప్రశంసించారు. అది ఇజ్రాయెల్‌లోని ప్రతి ఒక్కరి కళ్ళలో కన్నీళ్లు తెప్పించలేదని అన్నారు. కృతజ్ఞతను వ్యక్తం చేస్తూ, నెతన్యాహు ఇజ్రాయెల్ భారతదేశం అచంచలమైన స్నేహానికి ఎంతో రుణపడి ఉందని అన్నారు. రెండు దేశాల మధ్య వ్యక్తిగత సంబంధాలను ప్రతిబింబిస్తూ, వారి వివాహానికి ముందు టెల్ అవీవ్‌లోని ఒక భారతీయ రెస్టారెంట్‌లో తన భార్య సారాతో అద్భుతమైన భోజనాన్ని ఆస్వాదించడం గురించి వ్యక్తిగత కథను పంచుకున్నారు. రెండు దేశాల మధ్య ప్రతిభావంతులు, ఆలోచనలు, భావాలు సమావేశమయ్యే అవకాశాలను ఇజ్రాయెల్ నాయకుడు నెతన్యాహు ప్రస్తావించారు. ఈ సంబంధం కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారతదేశంలో త్వరలో ప్రభుత్వానికి మధ్య ప్రభుత్వానికి సమావేశం నిర్వహించే ప్రణాళికలను ఆయన ప్రకటించారు. మరిన్ని చర్చలకు ప్రముఖ మంత్రులను ఆహ్వానించే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అయితే, ఇరాన్‌పై అమెరికా దాడి సందర్భంలో ఇజ్రాయెల్ మద్దతు, గల్ఫ్ దేశాల ఒత్తిళ్లు భారత్‌ను కష్ట పరిస్థితిలో ఉంచవచ్చు. మోదీ పర్యటన భారత్ మధ్యప్రాచ్య వ్యూహాన్ని ప్రభావితం చేస్తుంది. ఇరాన్ వ్యతిరేక చర్యలకు మద్దతుగా కనిపించడం దీర్ఘకాలంలో దక్షిణ ఆసియా సంబంధాలను దెబ్బతీస్తుంది. రెండు దేశాల సహకారం లాభదాయకమైనా, భౌగోళిక రాజకీయాలు జాగ్రత్తలు పాటించాలి.

## దాగేటి ఉదయ్ ఆధ్వర్యంలో ఘనంగా
# టైలర్స్ డే దర్జీ దినోత్సవ వేడుకలు



ఎండపల్లి, ధర్మారం ఫిబ్రవరి 28 : ( ప్రజా కలం ప్రతినిధి)

ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రం లో మేరు సంఘం స్థానిక సతీష్ టైలర్ షాప్ లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, దాగేటి ప్రవీణ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దాగేటి ఉదయ్ ఆధ్వర్యం లో శనివారం రోజున టైలర్స్ డే వేడుకలు ఘనంగా జరుపుతూ కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మేరు సంఘం హైట్రిక్ అధ్యక్షులు మామిడిశెట్టి శ్రీనివాస్ మాట్లాడు తూ అమెరికా దేశంలో 1819లో జన్మించిన విలియమ్స్ అతి చిన్న వయసులో 1845లో కుట్టు మిషన్ ను రూపొందించి ఫిబ్రవరి 28న ప్రపంచానికి అంకితం ఇచ్చా రు. కానీ ఈ కుట్టు యంత్రాన్ని ఉపయోగించి దర్జీ వృత్తిని ప్రపంచానికి పరిచయం చేసిన మొట్టమొదటి భారతీయుడు జటగిరి శంకర దాసమయ్య పేరు మీద ఇదే రోజున ప్రపంచ దర్జీ కళా దినోత్సవం (టైలర్స్ డే) జరుపుకుంటారని తెలిపారు. తర్వాత ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దాగేటి ఉదయ్ మాట్లాడుతూ టైలర్ వృత్తి మీద ఆధారపడి ఎంతో మంది వివిధ కులాలకు చెందిన వారు జీవిస్తున్నారు. ముఖ్యంగా మేరు కులవృత్తి దారులను మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహాయ సహకారాల తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించి తెలంగాణ మేరు ఫెడరేషన్ ఇచ్చి ఆదుకొందని అన్నారు. ఈ వృత్తి మీద ఆధారపడుతున్న పేద బలహీన వర్గాలకు ప్రభుత్వం తప్పకుండా అండగా ఉండి మిగతా కులాలకు మాదిరిగానే సంక్షేమ పథకాలు వర్తింప చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుతం వీరి అభ్యర్థనమేరకు సంఘం భవ నానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు మామిడిశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఓదెల నరేష్, కోశాధికారి కందుల సతీష్, ఉపాధ్యక్షులు మామిడిశెట్టి కొండయ్య, కొత్తకొండ నాగేష్, ప్రచార కార్యదర్శి కందుల మల్లేశం, ఉప ప్రచార కార్యదర్శి ఓదెల సంతోష్, ఉప కోశాధికారి ఓదెల రమేష్, కార్యవర్గ సభ్యులు మామిడిశెట్టి తిరుపతి, ఓదెల శ్రీనివాస్, రాపర్తి గంగాధర్, కొట్టూరి శ్రీనివాస్, మామిడిశెట్టి నరేష్, అంజి, మహేష్, పవన్, వంశీ ముఖ్య సలహాదారులు మాజీ అధ్యక్షులు కీర్తి నర్సయ్య, వ్యవస్థాపకులు మామిడిశెట్టి నాగేష్, సత్తయ్య, కొత్త కొండ కిష్టయ్య, కొట్టూరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## గుల్లకోట ప్రాథమిక పాఠశాల లో
# జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు
### - పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో




ఎండపల్లి, ఫిబ్రవరి 28 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో శనివారం రోజున జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి తెలిపారు. చంద్రశేఖర్ వెంకట రమణ 1928 ప్రతిపాది కన రామన్ ఎఫెక్ట్ తద్వారా ఏర్పడిన ఆవిష్కరణలు నోబుల్ బహుమతి సాధించి భారత దేశ పేరు ప్రఖ్యాతులు నిలబెట్టిన సందర్భంగా భారత ప్రభుత్వం ప్రతి ఏటా ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని మానవ జీవితం లో ఏర్పడే ఎలాంటి సవాళ్లకైనా సమాధానం ప్రపంచ అభివృద్ధికి ఊతం ఇచ్చేది కేవలం సైన్స్ మాత్ర మేనని విద్యార్థులకు వివరించి భవిష్యత్తు శాస్త్ర వేత్తలుగా ఎదగా లని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమం లో ఉపాధ్యాయులు ఎస్ రమాదేవి, ఆర్ మాలతి, వి ప్రశాంత్, ఎన్ నరేష్ కుమార్, కే కృష్ణారెడ్డి, ఎన్ శ్రీలత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి తెలిపారు.

# శాస్త్ర సాంకేతిక రంగాలపై పట్టు సాధించాలి
### - గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్

పెద్దపల్లి,ఫిబ్రవరి 28:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ ఆలోచనలు, సృజనాత్మకతను పెంపొందించుకోవడం ద్వారా శాస్త్ర సాంకేతిక రంగాలపై పట్టు సాధించాలని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాల మరియు గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాలల్లో విజ్ఞాన దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్‌లను చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరెస్పాండెంట్ శ్రీమతి రజని దేవి, ప్రిన్సిపాల్స్ జే.రవీందర్ తదితరులు కలిసి ప్రారంభించారు. తొలుత నోబెల్ బహుమతి గ్రహీత సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 1930లో భౌతిక శాస్త్రంలో ఆసియా ఖండం నుండి నోబెల్ పొందిన తొలి భారతీయుడు సి.వి.రామన్ అని, అటువంటి మహనీయుడు మన దేశస్థుడు కావడం గర్వకారణమని కొనియాడారు. పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు తమ సృజనాత్మకతకు పదును పెట్టి ప్రదర్శించిన సుమారు 29 రకాల వైజ్ఞానిక నమూనాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సేంద్రియ సాగు ప్రాముఖ్యత, రసాయన ఎరువుల వల్ల కలిగే క్యాన్సర్ ముప్పు,రైన్ వాటర్ హార్వెస్టింగ్, వాటర్ సైకిల్,ఫోటో సింథసిస్ వంటి నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఉప్పునీటితో బల్బును వెలిగించడం,వాటర్ ఓవర్ ఫ్లో అలారం, రివర్ ఫ్లడ్ డిటెక్టర్, డిఎన్ఏ ఎక్స్ట్రాక్షన్,బ్లడ్ గ్రూప్ టెస్ట్ మరియు లంగ్స్ మోడల్ వంటి వినూత్న ప్రాజెక్టులు విద్యార్థుల వైజ్ఞానిక తృష్ణకు అద్దం పట్టాయి. విద్యార్థుల్లోని పరిశోధనాత్మక దృక్పథాన్ని, సామాజిక బాధ్యతను అభినందిస్తూ ప్రతిభ కనబరిచిన వారికి యాజమాన్యం బహుమతులు ప్రదానం చేసింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్‌లు, అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.





# విద్యా కమిషన్ సిఫారసులను సవరించాలి
### బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష - విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి
### విద్యారంగ నిధులపై బీసీ జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశం



పెద్దపల్లి,ఫిబ్రవరి 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 20 శాతం నిధులను కేటాయించాలని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వివిధ విద్యా సంస్థల యాజమాన్యాలతో బీసీ జేఏసీ మరియు సాదిక్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో విద్యకు 18 శాతం నిధులు కేటాయించాలని చేసిన సిఫారసులను పునఃసమీక్షించాలని కోరారు. ఆ 18 శాతం నిధులను కూడా ఏ విధంగా ఖర్చు చేస్తారనే అంశంపై స్పష్టత లేదని ఆమె విమర్శించారు. జిల్లాల వారీగా విద్యా సంస్థల నిర్వాహకుల అభిప్రాయాలను సేకరించి,సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని ఈసందర్భంగా తెలిపారు. హైకోర్టు అడ్వకేట్ మరియు సామాజిక ఉద్యమకారుడు సాదిక్ అలీ మాట్లాడుతూ గతంలో బడ్జెట్‌లో విద్యకు కేవలం 6 నుండి 7 శాతం మాత్రమే నిధులు కేటాయించడం శోచనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాహుల్ గాంధీ గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని,ఈ నెలలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి ఖచ్చితంగా 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం పౌర సమాజాన్ని జాగృతం చేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నల్లవెల్లి శంకర్,బుచ్చిరెడ్డి, నీతారెడ్డి,మల్లేశం,కిరణ్, ఉమామహేశ్వర్,కుమార్, సంతోష్,రాజు,సుధాకర్, రాజేందర్,మాలిక్, అరుణ,తదితర విద్యా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మీ గమ్యం మృత్యువు కాకూడదు
### - అరైవ్ అలైవ్ లక్ష్యమే రోడ్డు భద్రత
### - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
### - భద్రతపై గోదావరిఖనిలో అవగాహన సదస్సు

గోదావరిఖని,ఫిబ్రవరి 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రాణం అత్యంత విలువైనదని,రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారానే ప్రమాదాలను అడ్డుకట్ట వేయవచ్చని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన అరైవ్ అలైవ్ రెండో విడత కార్యక్రమంలో భాగంగా శనివారం గోదావరిఖనిలోని సింగరేణి విటిసి కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి




ఆధ్వర్యంలో,ట్రాఫిక్ పోలీసుల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమానికి సీపీ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వాహనదారులు ముఖ్యంగా యువతలో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఈ సదస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేవలం చట్టం పట్ల భయంతో కాకుండా,ప్రతి వాహనదారుడు తన మనసులోనే ట్రాఫిక్ నియమాలను పాటించాలనే దృఢ సంకల్పం చేసుకున్నప్పుడే శాశ్వత మార్పు సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ముందు జాగ్రత్తతో కూడిన డ్రైవింగ్ అలవాటు చేసుకుంటే సుమారు 80 శాతం వరకు ప్రమాదాలను నివారించవచ్చని ఆయన స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడపడం అనేది కేవలం ఒక చిన్న పొరపాటు కాదని,అది తమ కుటుంబంతో పాటు ఎదుటి కుటుంబాలకు కూడా అపార నష్టం కలిగిస్తుందని హెచ్చరించారు. ప్రమాదం జరిగినప్పుడు తప్పు ఎవరిదనే విషయం కంటే,దాని వల్ల రెండు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడతాయన్నది ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అని,ట్రాఫిక్ నియమాలను గౌరవించడం పౌరుల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందేశాన్ని సోషల్ మీడియా లేదా వ్యక్తిగత సంభాషణల ద్వారా తమ స్నేహితులు, బంధువులకు చేరవేసి అందరినీ చైతన్యపరచాలని ఆయన కోరారు. అనంతరం ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని డ్రైవర్లు,విద్యార్థులు,పోలీస్ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ట్రాఫిక్ ఏసీపీ సి.హెచ్.శ్రీనివాస్,గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు,రోడ్ సేఫ్టీ పెద్దపల్లి జోన్ ఇన్‌చార్జ్ ఇన్స్పెక్టర్ రమేష్‌బాబు,ఎస్ఐలు మనోహర్,హరీష్ శేఖర్,విటిసి ప్రిన్సిపల్,సిబ్బంది,ఆటో డ్రైవర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అరబిందో పాఠశాల విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

పెద్దపల్లి,ఫిబ్రవరి 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

స్థానిక శ్రీ అరబిందో కాకతీయ సెకండరీ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ రామన్ ప్రభావం ఆవిష్కరణను స్మరించుకుంటూ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లోని శాస్త్రీయ ఆలోచనలను,సృజనాత్మకతను వెలికితీసింది. ఈ ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన రాకెట్ ప్రయోగం, భూకంపాన్ని సూచించే అలారం,మానవ గుండె పనితీరును వివరించే ప్రాజెక్ట్,హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్ట్ మరియు కాంతి పరావర్తన నమూనాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా వర్షపు నీటిని సంరక్షించే రైన్ వాటర్ హార్వెస్టింగ్ విధానాన్ని విద్యార్థులు చక్కగా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ సైన్స్ డే ప్రాముఖ్యతను వివరిస్తూ,విద్యార్థులు సి.వి.రామన్‌ను స్ఫూర్తిగా




తీసుకోవాలని కోరారు. పాఠశాల కరస్పాండెంట్ ఆర్.వి.రమణా రావు,డైరెక్టర్ మణి విద్యార్థుల ప్రతిభను,వారికి మార్గనిర్దేశం చేసిన సైన్స్ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్పెల్ బి పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు



సుల్తానాబాద్,ఫిబ్రవరి 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

విశ్వం ఎడ్ టెక్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్పెల్ బి పోటీలలో సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటిన ఎం.సంచిత్,వి.తనీష్ రావు,ఎం. సాహితీ ఆదివారం నిజామాబాద్ జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో రాణించినట్లే రాష్ట్రస్థాయిలో కూడా మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని ఎంపికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా కళ్యాణ మహోత్సవం



ఎండపల్లి, ఫిబ్రవరి 28 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం లో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యం లో శనివారం రోజున శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాల లో భాగంగా కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు కళ్యాణ మహోత్సవం వేద మంత్రోత్సవాల, మంగళ వాయిద్యాలు తమ్మేడ సొన్నాయి నడుమ శ్రీ వేణుగోపాల స్వామి వారి కళ్యాణ మహోత్స వం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారి కళ్యాణానికి ఆలయ కమిటీ సర్వం సిద్ధం చేశారు కళ్యాణ మహోత్సవాల లో భక్తులు పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బిసగోని సత్యం, జల్లెల్ల కనకయ్య, గోనె సంతోష్, కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేశం గౌడ్, ఉప సర్పంచ్ అరిగెల జయమ్మ, రవి, వార్డు సభ్యులు పాలకుర్తి తిరుపతి, ఓరగంటి లావణ్య-మహేష్, మహిళలు చకినాల భూలక్ష్మి, బైరి ఉమ, భక్తులు పాకాల్ల అశోక్, కడారి గంగారెడ్డి, సురేష్, తిరుపతి, గుజ్జేటి మల్లేశం, వనం నాగరాజు, ఇండ్ల తిరుపతి, దామోదర్, లక్ష్మణ్, ప్రధాన అర్చకులు అరుట్ల రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

## కేరళ గ్లోబల్ హైస్కూల్లో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ సంబరాలు



రుద్రంగి, పిబ్రవరి 28,(ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిపిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని కేరళ గ్లోబల్ హైస్కూల్, ప్రభుత్వ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవ సందర్భంగా స్కూల్ ఆవరణంలో విద్యార్థుల చేత సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. విద్యార్థులు రకరకాల సైన్స్ ప్రాజెక్టులు తయారుచేసారు. ఈ సందర్భముగా కేరళ గ్లోబల్ హైస్కూల్ చైర్మన్ బాబు నంబియార్, ప్రభుత్వ పాఠశాల ప్రాదానోపద్యాయులు సమ్మిరెడ్డి మాట్లాడుతూ.. జాతీయ విజ్ఞాన దినోత్సవమును భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జరుపుకుంటారని అన్నారు. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన చంద్రశేఖర వేంకట రామన్ 28-02-1928న తన పరిశోధనా ఫలితాన్ని ధృవపరచుకున్నాడని, ఆయన ఈ పరిశోధన ఫలితాన్ని ధృవపరిచిన ఫిబ్రవరి 28ని నేషనల్ సైన్స్ డే గా జరుపుకుంటున్నారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లతిక మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదాల రహిత సమాజమే లక్ష్యం : పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ

పెద్దపల్లి,ఫిబ్రవరి 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ప్రమాదాల రహిత సమాజమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అరైవ్ అలైవ్ రెండవ దశ కార్యక్రమంలో భాగంగా,శనివారం పెద్దకల్వలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో



రోడ్డు భద్రతా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅదితిగా పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ హాజరై విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు,వాటి ఆవశ్యకతపై వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారానే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్,సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి,పెద్దపల్లి పట్టణ ఎస్ఐలు లక్ష్మణ్ రావు, నరేష్‌లతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్య,విద్యార్థులు పాల్గొన్నారు. రోడ్డు భద్రతపై పోలీసు శాఖ చేపట్టిన ఈ చొరవను కళాశాల యాజమాన్యం మరియు విద్యార్థులు అభినందించారు.

# రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలి

### - బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్

జూలపల్లి,ఫిబ్రవరి 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జూలపల్లి నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారితో పాటు మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు పనులు గత రెండేళ్లుగా నిలిచి పోయి అస్తవ్యస్తంగా తయారయ్యాయని,దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం జూలపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల్లో జరుగుతున్న జాప్యంపై అధికార యంత్రాంగం,స్థానిక ప్రజాప్రతినిధులపై మండిపడ్డారు. బీజేపీ ఆధ్వర్యంలో చేసిన



పోరాటాల ఫలితంగా రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ,అధికారులు, కాంట్రాక్టర్లు మరియు స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆయన విమర్శించారు. గత మూడు నెలలుగా జూపిటర్ స్కూల్ ముందు రోడ్డును తవ్వి కంకర వేసి వదిలేశారని,బస్టాండ్ ప్రాంతంలో కూడా రోడ్డు విస్తరణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ఎగిరే దుమ్ము ధూళితో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. అభివృద్ధికి సహకరించాలనే ఉద్దేశంతో ప్రజలు తమ నిర్మాణాలను స్వచ్ఛందంగా కూల్చివేసినా,ప్రభుత్వం పనులు పూర్తి చేయకపోవడం వారి చిత్తశుద్ధికి నిదర్శనమని ధ్వజమెత్తారు. వాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం ఆరు నెలల క్రితం శిలాఫలకం వేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు,ఆ తర్వాత ఆ ఊసే మర్చిపోయారని,ఇది కేవలం ప్రజలను మభ్యపెట్టే చర్యేనని ఆరోపించారు. కాచాపూర్ నుండి పెద్దపల్లికి జరుగుతున్న డబుల్ రోడ్డు పనులు కూడా ఇష్టారీతిన సాగుతూ ప్రయాణికులకు శాపంగా మారాయని వాపోయారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే జూలపల్లి ప్రజలపై సవతితల్లి ప్రేమ చూపడం మానుకొని, తనకు రాజకీయ భిక్ష పెట్టిన ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకోవాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా నిలిచిపోయిన పనులను ప్రారంభించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## ప్రేమిస్తున్నానని నటించి... మోసం చేసిన ఘనడు... మద్దతు తెలిపిన తల్లి

### - నిందితుల అరెస్ట్: కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్



కరీంనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా కలం)

తనతో పాటు ఉద్యోగం చేస్తున్న అమాయకురాలిని ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పి మోసం చేసిన నిందితున్ని అతని తల్లిని కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. అభ శుభం తెలియని దళిత యువతిని లోబర్చుకునేందుకు ప్రేమించినట్టుగా నటించారన్న ఆరోపణలపై సమగ్రంగా విచారణ జరిపి కటకటాలకు పంపించామని కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ తెలిపారు. సంఘటనా వివరాల్లోకి వెళ్తే... మంచిర్యాల జిల్లాకు చెందిన ఓ యువతి కరీంనగర్ సమీపంలోని చల్మెడ హాస్పిటల్ లో గత కొంత కాలంగా ఉద్యోగం చేస్తున్నారు. ఇదే హాస్పిటల్ లో ఆరోగ్య శ్రీలో డాటా ఎంట్రీ ఆపరేటర్ గా పని చేస్తున్న బాగోతం రాకేష్ (24)తో ఏర్పడిన పరిచయంతో తాను ప్రేమిస్తున్నానని సదరు యువతిని నమ్మించాడు. గత సెప్టెంబర్ నెలలో మాట్లాడుకుందామని చెప్పిన బాగోతం రాకేష్ బాధితురాలిని తన ఇంటికి తీసుకవెళ్లి ఆమెను శారీరంగా వాడుకున్నాడు. భవిష్యత్తులో పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాం కదా అని నమ్మించిన రాకేష్ ఆమె వద్దన్నా వినకుండా పలు మార్లు ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టాడు. ఈ విషయం గురించి రాకేష్ తల్లి పద్మకు బాధితురాలు వివరించగా వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు కదా అని కొడుకు చర్యలకు సానుకూలంగా మాట్లాడింది. గత సంవత్సరం నవంబర్ నెలలో గర్భం దాల్చిన బాధితురాలు తనను పెళ్లి చేసుకోవాలని రాకేష్ ను అడగగా అతను కొన్ని ట్యాబ్లెట్స్ తీసుకవచ్చి వాటిని వేసుకోవాలని లేనట్టయితే చంపేస్తానని బెదిరించాడు. ట్యాబ్లెట్లు వేసుకుంటేనే పెండ్లి చేసుకుంటానని నమ్మబలికిన రాకేష్ గురించి అతని తల్లి పద్మకు చెప్పుకోగా కులం పేరుతో దూషిస్తూ... నిన్ను నా కొడుకు ఎలా పెళ్లి చేసుకుంటాడనుకున్నావంటూ దుర్భాషలాడింది. ఈ మేరకు బాధితురాలు కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డికి పిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. అట్రాసిటీ కేసుతో పాటు అత్యాచారం కేసుకు సంబంధించిన పూర్తి విచారణ జరిపిన అనంతరం బొమ్మకల్ గ్రామానికి చెందిన తల్లి కొడుకులు పద్మ, రాకేష్ లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్టు ఏసీపీ విజయ్ కుమార్ తెలిపారు.

## విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా సైన్స్ ఎక్స్‌పో

### - వర్ధన్నపేటలో శ్రీ అరవిందో హై స్కూల్‌లో ఘనంగా నిర్వహణ

### - ఆకట్టుకున్న శాస్త్రీయ నమూనాలు

ఫిబ్రవరి 28 ప్రజాకలం ప్రతినిది:
( వరంగల్ /వర్ధన్నపేట)

వర్ధన్నపేట పట్టణంలోని శ్రీ అరవిందో హై స్కూల్‌లో శుక్రవారం సైన్స్ ఎక్స్‌పోను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం విశేష స్పందనను పొందింది. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్‌పోలో విద్యార్థులు స్వయంగా రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు, వినూత్న ప్రాజెక్టులు, సృజనాత్మక ప్రదర్శనలు సందర్శకులను మంత్రముగ్ధులను చేశాయి. పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి విధానాలు, స్మార్ట్ సిటీ నమూనాలు, వ్యవసాయంలో సాంకేతిక వినియోగం వంటి అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థుల్లో పరిశోధనాత్మక ఆలోచన, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడమే ఈ సైన్స్ ఎక్స్‌పో లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ప్రదర్శనలో ఉ



త్తమ ప్రాజెక్టులకు బహుమతులు అందజేశారు. సైన్స్ ఎక్స్‌పోను విజయవంతంగా నిర్వహించిన శ్రీ అరవిందో హై స్కూల్ యాజమాన్యాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీహరబిందో హై స్కూల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ సింగ్ దీన్ వీరన్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథంతోనే సామాజిక మార్పు

### - రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య




పెద్దపల్లి,ఫిబ్రవరి 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పాఠశాల విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచిని పెంచుకొని, నిత్యజీవితంలో శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య పిలుపునిచ్చారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన సైన్స్ దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు రూపొందించిన పలు సైన్స్ నమూనాలు, ప్రయోగ అంశాలతో కూడిన సైన్స్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర పరిజ్ఞానం మనిషిని ఉన్నతునిగా తీర్చిదిద్దుతుందని,సమాజంలో వేళ్లూనుకుంటున్న మూఢనమ్మకాలను పారద్రోలడానికి శాస్త్రీయ వైఖరి ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని,సివి రామన్ వంటి గొప్ప శాస్త్రవేత్తల ఆవిష్కరణలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్,గోపిశెట్టి సుప్రియలు శాస్త్ర విజ్ఞాన ప్రాముఖ్యతను వివరించగా,ప్రీ-ప్రైమరీ విద్యార్థులు సైతం అద్భుతమైన సైన్స్ పరికరాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సమ్మయ్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు మంద శ్రీవాణి,ఎడ్ల స్రవంతి,విద్యార్థులు పాల్గొనగా,వేడుకల అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

## రెండు ఇటుక బట్టీల సీజ్

### - కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ అధికారుల మెరుపు దాడులు




పెద్దపల్లి,ఫిబ్రవరి 28:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామ శివారులో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న రెండు ఇటుక బట్టీలపై శనివారం రెవెన్యూ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు తహసీల్దార్ నేతృత్వంలోని బృందం ఈ తనిఖీలు చేపట్టింది. రాఘవాపూర్‌లోని ఎం/ఎస్ ఎంఎస్బి,వీబీసీ బ్రిక్స్ సంస్థలలో సరైన మౌలిక వసతులు లేకపోవడం, పర్యావరణ నిబంధనలను అతిక్రమించడం మరియు ప్రభుత్వం నుంచి ఎటువంటి ముందస్తు అనుమతి పత్రాలు లేకుండా నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రభుత్వ వనరుల దుర్వినియోగంపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో,తహసీల్దార్ బృందం ఆయా బట్టీలను క్షుణ్ణంగా పరిశీలించి కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. అనంతరం ఆ రెండు ఇటుక బట్టీలను సీజ్ చేసి,యజమానులపై తదుపరి విచారణకు ఆదేశించారు. ఈ మేరకు సీజింగ్ నివేదికలను పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్యకు సమర్పించినట్లు తహసీల్దార్ తెలిపారు. అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,ఇతర బట్టీల యజమానులు కూడా ఖచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని తాసిల్దార్ స్పష్టం చేశారు.

## జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా సైన్స్ సంబరాలు

( వరంగల్/ పర్వతగిరి) ఫిబ్రవరి 28, ప్రజాకలం ప్రతినిధి.

మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో జాతీయ



సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలవిద్యార్థులు భౌతిక, రసాయనిక, జీవశాస్త్ర సంబంధించిన దాదాపు 30 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఏ. బిక్షపతి విచ్చేసి ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని మూఢనమ్మకాలను వదిలి పెట్టాలని విద్యార్థులను కోరారు.

ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ ఉన్నతమైన జీవితానికి శాస్త్రీయ దృక్పథం మూలాధారమని, సివి రామన్ లాంటి భౌతిక శాస్త్రవేత్తలు లభించడం మన భారతదేశ అదృష్టం అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ బొమ్మలతో రంగోలి కార్యక్రమాన్ని, మూఢనమ్మకాలపై నాటికలను, సైన్స్ గొప్పతనాన్ని తెలిపే నృత్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి మార్గదర్శకులుగా సైన్స్ ఉపాధ్యాయులు ఎన్. మనోహర్, డి. రవికుమార్, కే. మౌనిక, జి ప్రశాంత్ వ్యవహరించగా ఉపాధ్యాయులు వీ. పరశురాములు, కే. శ్రీధర్, టీ. శాంతి కిరణ్, రాధాకృష్ణకుమారి, పి. అనిల్ కుమార్, ఎస్. వెంకన్న, బి. తిరుపతి, హాయ్ రమేష్ బాబు, ఏ. తిరుమల, ఎం. శ్వేత, ఏం. సరిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి కుమారుని పెళ్లికి ప్రత్యేక ఆహ్వానం

- నల్లబెల్లి సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్‌కు ఆహ్వాన పత్రిక అందజేత

ఫిబ్రవరి 28 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట) మల్లు భట్టి విక్రమార్క కుమారుడు సూర్యవిక్రమాదిత్య వివాహ వేడుక మార్చి 5న హైదరాబాద్‌లో




ఘనంగా జరగనుంది. ఈ నేపథ్యంలో వివాహ ఆహ్వాన కార్యక్రమాలు వేగవంతమయ్యాయి. వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ కి ప్రత్యేక ఆహ్వానం అందింది. వారి నివాసంలో విద్యుత్ శాఖ అధికారి రమణరెడ్డి మర్యాదపూర్వకంగా కలసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ ఉప ముఖ్యమంత్రి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వివాహ వేడుకకు హాజరవుతానని తెలిపారు. మార్చి 5న హైదరాబాద్‌లో జరిగే ఈ వివాహ వేడుకకు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు హాజరుకానున్నారు.

# మంచాల రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన ఆరూరి రమేష్

- దమ్మన్నపేటలో విషాదం మాజీ ఎమ్మెల్యేల సానుభూతి
- చిన్నాల రంగయ్య భౌతికదేహానికి నివాళులు




ఫిబ్రవరి 28 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)

వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన యువజన నాయకుడు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ మంచాల రాజశేఖర్ తాతగారైన చిన్నాల రంగయ్య అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిన్నాల రంగయ్య భౌతికదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిన్నాల రంగయ్య గ్రామంలో అందరికీ ఆప్తుడని, ఆయన మరణం తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫర్టిలైజర్ రాష్ట్ర చైర్మన్ సభ్యులు నాగూర్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు తుళ్ళ కుమారస్వామి, గ్రామ మాజీ సర్పంచ్ అర్జున మంగా తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ నూనె బిక్షపతి, గ్రామ పార్టీ అధ్యక్షులు సమ్మయ్య, సీనియర్ నాయకులు తుమ్మల యాకయ్య, పిట్టల రాజు, సర్పంచ్ అభ్యర్థి గడ్డం రాజు, గడ్డం అశోక్, ఉద్యమ నాయకులు రాజశేఖర్, మాజీ సర్పంచులు బాలికల రాజాలు, మహేశ్వరం వేణు, అంకేశ్వరపు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో పలువురు ప్రజలు హాజరై చిన్నాల రంగయ్యకు చివరి నివాళులు అర్పించారు.

# ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు

- సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి

వైరా, ఫిబ్రవరి 28 (ప్రజా కలం న్యూస్): వైరా మండల సర్పంచుల సంఘం



అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ కు వైరా మండల సర్పంచుల ఫోరం నూతన అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ వారితోపాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి గార్లకు సర్పంచులకు పేరు పేరున కృతజ్ఞతలు ధన్యవాదాలు. సర్పంచుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజాపాలన అందించేందుకు అందర్నీ సమన్వయంతో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

# స్ఫూర్తి సైన్స్ ఫెయిర్‌తో శాస్త్ర చైతన్యం

- నర్సంపేట మైనార్టీ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం
- 14416 టెలిమానస్ ద్వారా మానసిక సహాయం : డీఎంహెచ్ఓ,డా"బి.సాంబశివరావు




(వరంగల్) ఫిబ్రవరి 28 ప్రజాకలం ప్రతినిది:

కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు నేడు నర్సంపేటలోని మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలికల)లో నిర్వహించిన "స్ఫూర్తి" సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులే భావి భారత పౌరులని, వారికి శారీరక–మానసిక దృఢత్వం, శాస్త్రీయ దృక్పథం, ఆర్థిక సమస్యలపై అవగాహన, ఆరోగ్యం పౌష్టికాహారం అలవాటు ఉంటేనే మంచి పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. విద్యార్థులు స్వీయ అవగాహన పెంపొందించుకుని, నైపుణ్యాలు సాధించి, తోటి వారిపై సానుభూతితో వ్యవహరిస్తూ సమస్యలను తర్కబద్ధంగా పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. భావవ్యక్తీకరణ సరళంగా, సృజనాత్మకతతో ఉండాలని, తర్కబద్ధమైన ఆలోచనలు పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని గౌరవంగా జరుపుకుంటున్నందుకు అభినందనలు తెలియజేస్తూ, శాస్త్ర–సాంకేతిక అభివృద్ధి ద్వారానే దేశ ప్రగతి సాధ్యమని వివరించారు. డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు సమాజంలో ప్రభావం చూపిన మహానుభావుల జీవితాల నుంచి స్ఫూర్తి పొంది తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ వయసులోనే లక్ష్యాలను నిర్దేశించుకుని కుటుంబం, దేశ బాధ్యతల్లో భాగస్వాములు కావాలని కోరారు. విద్యార్థులు పరీక్షలు లేదా వ్యక్తిగత సమస్యల కారణంగా మానసిక ఒత్తిడికి లోనవకుండా, ఎలాంటి ఉద్వేగాలకు లోనుకాకుండా ప్రతి సమస్యకు పరిష్కారం అన్వేషించాలని సూచించారు. సూసైడ్ అటెంప్ట్‌లకు దూరంగా ఉండాలని, అవసరమైతే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితుల సలహాలు తీసుకోవాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ టెలిమానస్ కార్యక్రమం ద్వారా మానసిక కౌన్సిలింగ్ అందించడానికి సిద్ధంగా ఉందని, ఎవరైనా సమస్యలు ఉంటే 14416 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమం అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరవ అతిథులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీపాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ వికాస్ ఉన్నత పాఠశాలలో నేష్ణల్ సైన్స్ ఫెయిర్ డే సందర్బంగా పేరెంట్స్ తో అవగాహన సదస్సు

- విద్యార్థులకు సైన్స్ పట్ల ప్రాక్టీకల్స్ చేయించిన గురువులు
- గురువుల ప్రోత్సాహానికి హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థిని విద్యార్థుల కుటుంబీకులు

నందిగామ ఫిబ్రవరి 28 ( ప్రజాకలం): ప్రతినిధి

నందిగామ మండల కేంద్రంలో నెలకొన్న పాఠశాల శ్రీ వికాస్ హై స్కూల్ 1995 జూన్ నెలలో స్థాపించబడిన శ్రీ వికాస్ ఉన్నత పాఠశాల వ్యవస్థాపకులు మరియు గురువులైన శ్రీ కృష్ణ యాదవ్ గారిని నందిగామ మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు శ్రీ వికాస్ యాజమాన్యం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నేషనల్ సైన్స్ ఫెయిర్ డే సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణ యాదవ్ గారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా నడుపుతున్న పాఠశాల శ్రీ వికాస్ ఉన్నత పాఠశాల. విద్యార్థులకు క్రమశిక్షణతోకూడిన విద్యను మరియు దేశ సంస్కృతిని అలవారిచే ప్రొద్భలాన్ని అందిస్తూ విద్యార్థుల భవిషత్తును ధృటిలో ఉంచుకొని ఈ పాఠశాల ముందుకెలుతుంది అని. ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు మంచి ఉన్నత స్థాయిలో ఉన్నారని పూర్వ విద్యార్థులను కొనియాడారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించే దిశలో భాగంగా గురువులు ముందంజలో ఉంటారని తెలియజేశారు. ఈరోజు నేషనల్ సైన్స్ ఫెయిర్ డే సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు కొన్ని ప్రాక్టికల్స్ తయారు చేయటం ఆ ప్రాక్టికల్స్ తయారు చేసేందుకు ప్రోత్సహించిన గురువులకు. విద్యార్థుల కుటుంబాలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థి పేరెంట్ కావలి మల్లేష్ మాట్లాడుతూ ఈ



పాఠశాల ఎంతో ఉన్నతమైన పాఠశాల అని ఇందులో విద్యతో పాటు మంచి అలవాట్లను సమాజం పట్ల మంచి క్రమశిక్షణను అలవరచుకునే విధంగా బోధించే గురువులు ఉండటం విద్యార్థుల అదృష్టం అని విద్యార్థులకు మనోధైర్యాన్ని పెంచుతూ వారికి మంచి అలవాట్లతోపాటు వారిలో ఉన్న ఆశయాలను అనుసరించి వారికి అనుసంధానంగా ఉండటం గమనార్హం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం మరియు పాఠశాలలో విద్యను బోధించే గురువులు. విద్యార్థుల కుటుంబీకులు పాల్గొన్నారు.

# కోదాడ గాంధీనగర్‌లో కర్ల రాజేష్ మాదిగకు నివాళులు,పద్మశ్రీ మాణిశ్రీ మందకృష్ణ పూలమాలలు



కోదాడ, ఫిబ్రవరి 28( ప్రజా కలం న్యూస్ )

కోదాడ గాంధీనగర్ స్మశానవాటికలో రిపోర్ట్ మాస్టర్‌గా పనిచేసిన కర్ల రాజేష్ మాదిగ, అంత్యక్రియలు జరిగిన తర్వాత, వారి స్వగృహంలో ఘన స్మృతి సభ ఏర్పాటు చేశారు. ఖమ్మం జిల్లా మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్పీ) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు కర్ల రాజేష్ మాదిగ తల్లి కర్ల లలితమ్మ, తమ్ముడు కర్ల కమలు సమక్షంలో వారి చిత్రపటానికి నివాళులర్పించారు. మహాజననేత, సామాజిక ఉద్యమాల రథసారథి, పద్మశ్రీ అవార్డు గ్రహీత మాణిశ్రీ మందకృష్ణ మాదిగ గారు పూలమాలలు వేసి ఘనంగా గౌరవించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ, చిలుకూరు మండల ఇంచార్జి, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు సూర్యాపేట జిల్లా ఇంచార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేళ్లచెరువు మండల కో–ఇంచార్జీ పగిడి కత్తుల వీరయ్య మాదిగ, ఎంఎమ్ఆర్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మేళ్లచెరువు మండల కో–ఇంచార్జీ కూరపాటి సునీల్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా నాయకులు తోళ్ళ వెంకన్న మాదిగ, ఎంఎమ్ఎస్పీ జిల్లా నాయకులు చింతిరాల నాగభూషణం మాదిగ, ఎంఎమ్ఆర్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తోళ్ళ సురేష్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా నాయకులు కోటి మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు కట్టెకోల వెంకటేశ్వర్లు గౌడ్, ఎంఎమ్ఆర్పీఎస్ నేలకొండపల్లి మండల అధ్యక్షులు మాదాసు వెంకన్న మాదిగ, ఎంఎస్పీ ఖమ్మం పట్టణ నాయకులు చెరుకుపల్లి రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పెరికేడు జడ్పీహెచ్ఎస్‌లో విజ్ఞానోత్సవం

- విద్యార్థుల సృజనాత్మక ఆవిష్కరణలు ఆకట్టుకున్న సైన్స్ డే వేడుకలు




ఫిబ్రవరి 28 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /రాయపర్తి)

మండలంలోని పెరికేడు జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ వివిధ సైన్స్ ఆవిష్కరణలను ప్రదర్శించారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలు, ప్రయోగాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ప్రతి ఆవిష్కరణ పనితీరు, దాని ఉపయోగాలను తోటి విద్యార్థులకు స్పష్టంగా వివరించి విజ్ఞానంపై ఆసక్తిని పెంచారు. మానవ అవయవాల చిత్రాలను రంగవల్లులతో నేలపై అందంగా చిత్రించి చూపరుల ప్రశంసలు అందుకున్నారు. గ్రామ యువత, ప్రజలు సైన్స్ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు నరేందర్, వెంకటేశ్వర్లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఎన్ఈసిసి సహకారంతో ఎగ్ కార్ట్ లను పంపిణీ చేసిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

- చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు

( వరంగల్/ పర్వతగిరి) ఫిబ్రవరి 28, ప్రజాకలం ప్రతినిధి.

వర్ధన్నపేట, నియోజకవర్గం లో స్వయం ఉపాధి కోసం చూసే వారికి ఆసరాగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వర్ధన్నపేట నియోజకవర్గానికి ఎగ్ కార్ట్ లు కావాలి అని ఎన్ఇసిసి చైర్ పర్సన్ అనురాధ దేశాయ్ ని సంప్రదించగా వెంటనే స్పందించి పంపటం జరిగింది. వర్ధన్నపేట నియోజకవర్గం



పర్వతగిరి మండలానికి శనివారం సుమారు 35 ఎగ్ కార్టులను హార్హులు అయినా వారికీ పంపిణీ చేయటం జరుగుతుందని, అడగగానే ఎగ్ కార్ట్ లు ఇచ్చినందుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి ధన్యవాదాలు తెలియచేసారు. ఈ సందర్బంగా ఎర్రబెల్లి వినీత్ రావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ప్రతీ రోజు పోషక విలువలు ఉన్న కోడిగుడ్డు తిని ఆరోగ్యంగా ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, పిఎసియస్ మాజీ చైర్మన్ మోటాపోతుల మనోజ్ గౌడ్, మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు, మాజీ మండల అధ్యక్షులు ఏడుదోడ్ల జీతెందర్ రెడ్డి, మాజీ ఎంపిపి రజీత కుమారస్వామి లతో పాటు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి


- విస్డం పాఠశాల ప్రిన్సిపల్ దేవేందర్




(వరంగల్/పర్వతగిరి) ఫిబ్రవరి 28, ప్రజాకలం ప్రతినిధి. మండల కేంద్రంలోని విస్డం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని విద్యార్థినీ విద్యార్థుల ఎగ్జిబిట్స్, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య వైభవంగా జరుపుకున్నారు. విద్యార్థులు తాము రూపొందించిన శాస్త్రీయ ప్రదర్శనలను ప్రదర్శించి వారి సృజనాత్మకతను చూపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్, డైరెక్టర్స్ సుధాకర్, శ్రీనివాస్ లతో కలిసి సి.వి. రామన్ చిత్ర పటానికి పూలమాలవేసి విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సైన్స్ అనేది మానవ జీవితంలో ఒక భాగమని, మానవ నాగరికత అభివృద్ధి చెందడానికి శాస్త్రీయ పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడిందని రాబోయే కాలంలో అసాధ్యాలను సుసాధ్యాలు చేస్తుందని, సైన్స్ లేని ప్రపంచాన్ని మనము ఊహించలేము అన్నారు. విద్యార్థులు తమ ఆలోచన శక్తిని, సృజనాత్మకతను జోడించి భవిష్యత్తులో భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తలుగా అభివృద్ధి చెందాలని, చంద్రశేఖర వెంకట రామన్ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రదర్శనలలో, క్విజ్ లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు ఇంద్రజ, సునీత, పూజిత, సుమలత, శ్రీలేఖ, స్వాతి, మౌనిక, మానస, స్వస్తిక, కస్తూరి, ధరణి తదితరులు పాల్గొన్నారు.

# నాగమణి కి మహిళా కీర్తిరత్న జాతీయ పురస్కారం

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, ఫిబ్రవరి 28: పోలవరం జిల్లా,ఎటపాక మండలానికి చెందిన సామాజిక కార్యకర్త గుమ్మడి నాగమణి కి మహిళా కీర్తి రత్న జాతీయ పురస్కారం లభించింది .అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భం గా శ్రీశ్రీ కళావేదిక ,సవ్యసాచి గ్రూప్ ఆఫ్ ఇండియా సంయక్తంగా ఈ నెల 3న విజయవాడలో నిర్వహించే కార్యక్రమం లో నాగమణి మహిళా కీర్తి రత్న (ఉమెన్ ఎక్సలెన్సు అవార్డ్ 2026 ) అందుకోనున్నారు .ఈ మేరకు శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి .ఈశ్వరీ భూషణం ఆహ్వానాన్ని నాగమణికి పంపారు . నాగమణి చంద్రోదయ



స్వచ్ఛంధ సంస్థలో ట్రెజరర్ గా పనిచేస్తూ ఆరోగ్య అవగాహన కార్యక్రమలు నిర్వహిస్తూ బడి మానేసి డ్రాప్ అవుట్ ఉన్న బడి ఈడు పిల్లలకు చదువు నేర్పిస్తున్నారు .ఈ సందర్భం గా నాగమణి మాట్లాడుతూ ఈ అవార్డు రావటం సంతోషం గా ఉందని ,బాధ్యతను మరింత పెంచిందని తనను అవార్డ్ కి ఎంపిక చేసిన ఈశ్వరీ భూషణం కి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు పేర్కొన్నారు .

# ముమ్మరంగా సామాజిక, ఆర్థిక సర్వే



ఇప్పటివరకు సర్వేలో ఖమ్మం జిల్లాకు చెందినవారు 522, ఇతర జిల్లాలకు చెందినవారు 107, ఇతర రాష్ట్రాలకు చెందినవారు 3

- అర్హులైన పేదలకు ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- సంబంధించిన వ్యక్తులు సర్వేకు సహకరించాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం, ఫిబ్రవరి 28
( ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్లలో ఫిబ్రవరి 24న భూదాన్ భూములలో చేపట్టిన ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో ఇండ్లు కోల్పోయిన వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే ముమ్మరంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 21 మంది తహశీల్దార్లకు సంబంధిత వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టి, యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని శుక్రవారం ఆదేశాలు జారీ చేయగా, ఇప్పటి వరకు ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన 182 మంది, ఖమ్మం జిల్లాలోని ఇతర మండలాలకు చెందిన వారు 340 మంది ఉన్నారని, అలాగే రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు చెందినవారు 107 మంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు ముగ్గురు ఉన్నట్లు తెలిపారు. సర్వే ప్రక్రియ కొనసాగుతుందని, యుద్ధప్రాతిపదికన పూర్తికి చర్యలు చేపట్టినట్లు, పూర్తి అయిన తర్వాత అర్హులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నివాస స్థల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు చర్యలు చేపడతామన్నారు. సర్వే కు సంబంధించిన వ్యక్తులు, వారి వారి గ్రామాల్లో అందుబాటులో ఉండి, సామాజిక, ఆర్థిక సర్వేకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అమితి యూనివర్సిటీ టాపర్ గా మల్లారం విద్యార్థిని ఆయేషా..

**- ఆయేషా ను అభినందించిన ప్రజా ప్రతినిధులు..**






తల్లాడ, ఫిబ్రవరి 28 (ప్రజా కలం న్యూస్): చత్తీస్గడ్ రాయపూర్ అమితే యూనివర్సిటీ టాపర్ గా ఛత్తీస్గడ్ గవర్నర్ రామందేఖ నుండి గోల్డ్ మెడల్ సాధించిన షేక్ ఆయేషా. తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన మహబూబ్ అలీ పి ఎల్ సి గా పనిచేస్తున్నారు. ఆయేషా తల్లి, గృహిణి మస్తాన్ బి, పదవ తరగతి తల్లాడ బాల భారతి విద్యాలయంలో 10/10, ఇంటర్ శ్రీ చైతన్య ఖమ్మంలో 9.8 లతో తన ప్రతిభను చాటుకున్నారు. ఆయేషా యూనివర్సిటీ టాపర్ గా రావడంతో మల్లారం గ్రామంలో ఆనంద ఉత్సవాలు వెల్లి విరిసాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు ప్రోత్సాహంతో విజయం సాధించినట్లు తెలిపారు. తనకు అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

## వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ను సన్మానించిన రిటైర్డ్ ఉద్యోగులు



వైరా, ఫిబ్రవరి 28 (ప్రజాకలం న్యూస్):వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వైరా మండల యూనిట్ అధ్యక్షులు చల్లా కృష్ణారావు ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కట్ల సంతోష్ వైస్ చైర్మన్ గా ప్రజలందరికీ సుపరిపాలన అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సంతోష్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ,సర్పంచ్,ఉప సర్పంచ్ భూమి పూజతో ప్రారంభం

**- కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు**



తల్లాడ ఫిబ్రవరి 28, (ప్రజా కలం న్యూస్ ):

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో పల్లె ప్రకృతి వనంలో మొక్కల పెంపకానికి నీటి అవసరత ఎంతో అవసరం కావున శనివారం ఆ పంచాయితీ బోరు ఏర్పాటు చేపట్టారు.ఆ మేరకు సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది ప్రతినిత్యం మొక్క పోషణలో ఉండాలని, పర్యవేక్షించాలని ఎప్పటికప్పుడు నర్సరీని క్లీన్ మరియు గ్రీన్ గా మెయింటెన్ చేయాలని ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, గ్రామ ఉప సర్పంచ్, కొమ్మినేని వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు బొమ్మగాని నాదం, పులి వెంకట నరసయ్య,గోవిందు శ్రీనివాసరావు( ట్రాక్టర్ ) పొన్నం కృష్ణయ్య, మారెళ్ళ దేవేందర్, సూదా హనుమంతరావు, గోవిందు సురేష్, హరీష్,పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు,పంచాయితీ గుమస్తా రమేష్, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమం:సిఎస్

హైదరాబాద్ : రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర మంత్రులు ప్రజా ప్రతినిధులు పాల్గొనే ఈ వంద రోజుల కార్యక్రమంలో అన్ని శాఖల వారీగా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో నేడు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని సి.ఎస్ నిర్వహించారు. స్పెషల్ సి.ఎస్ లు జయేష్ రంజన్, వికాస్ రాజ్ ,సి.వీ ఆనంద్ , సంజయ్ కుమార్ , మహేష్ దత్ ఎక్కా, సబ్యసాచి ఘోష్, నవీన్ మిట్టల్, దాన కిషోర్, అహ్మద్ నదీమ్, తదితరులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ, ఈ వంద రోజుల కార్యక్రమంపై ఈ నెల 28వ తేదీన నిర్వహించే కార్యదర్శుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా మార్చ్ 1వ తేదీ ఆదివారం నాడు జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## సైనిక్ స్కూల్ ఫలితాల్లో కూసుమంచి 'ఆజాద్' ప్రభంజనం

### : 50లో 45 మంది క్వాలిఫై!





పాలేరు , ఫిబ్రవరి 28( ప్రజా కలం న్యూస్ )

ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్ష ఫలితాల్లో కూసుమంచి ఆజాద్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అద్భుత ప్రదర్శన పొందారు. 50 మంది పరీక్ష రాసిన వారిలో 45 మంది అర్హత సాధించారు. ఇది ఏకైక సెంటర్‌గా అత్యుత్తమ ర్యాంకులతో ప్రభంజనం సృష్టించింది.గత సంవత్సర విజయాలుగతేడాది రాష్ట్రంలో మూడో ర్యాంక్ సాధించిన ఆజాద్ కోచింగ్ విద్యార్థులు ఈసారి జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు కైవసం చేసుకున్నారు. నవోదయలో 30 సీట్లు, ఏకలవ్యలో 14 సీట్లు, 100లో 14 ర్యాంకులు, బ్యాక్‌లాగ్ వేకెన్సీలో 36 సీట్లు సాధించిన ఏకైక సంస్థగా ఆజాద్ నిలిచింది.సంబరాలు, సన్మానంశు క్రవారం రాత్రి ఫలితాల విడుదలైన వెంటనే కోచింగ్ సెంటర్‌లో మిఠాయిలు పంచుకుని, పటాకులు కాల్చుకున్నారు. డీన్ అజహరుద్దీన్ మహ్మద్ హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ధన్యవాదాలు చెప్పారు. కారస్పాండెంట్ జానిమియా రానున్న ఫలితాల్లో మరింత మెరుగైన విజయం సాధిస్తామని ఆశాభావం తెలిపారు.కార్యక్రమ వివరాలుఅనంతరం ఉపాధ్యాయులకు సన్మానం చేసి, బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో డీన్ అజహరుద్దీన్ మహ్మద్, డైరెక్టర్లు ఆజాద్, సబిహా, సయ్యద్ మియా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ విజయం కోచింగ్ యాజమాన్యం గర్వాన్ని మురిసినట్లుంది.

## జక్కేపల్లి ఎస్సీ కాలనీ గ్రామంలో రాజ్యాంగ అవగాహన కార్యక్రమం



పాలేరు ఫిబ్రవరి 28( ప్రజా కలం న్యూస్)

జక్కేపల్లి ఎస్సీ కాలనీ గ్రామంలోని భారత రాజ్యాంగం పట్ల అవగాహన కార్యక్రమం సర్పంచ్ తంగెళ్ల లక్ష్మయ్య, ఆర్ఐ రాము, ఏఎస్ఐల వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులు, చట్టాల పట్ల పూర్తి అవగాహన కల్పించారు. దళిత బహుజనులు ఎక్కువగా ఉన్న ఈ గ్రామంలో రాజ్యాంగ ఫలితాలను సమృద్ధిగా ఉపయోగించుకోవాలని, వాటి అమలు తీరు పట్ల చైతన్యంగా ఉండాలని సర్పంచ్ తెలిపారు. అందవిశ్వాసాలను వదిలి, అక్షరాజ్ఞానం సాధించి అన్ని రంగాల్లో రాణించాలని ఆయన పిలుపునిచ్చారు.తదుపరి, గ్రామంలో ఉన్న మాజీసర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ ఉపాధ్యక్షులుగా ఎన్నికై గ్రామ సేవలు చేసిన దళిత ఎస్సీలకు సర్పంచ్లు, ఎంపీటీసీలకు,తంగెళ్ల లక్ష్మయ్య ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తంగేళ్ల లక్ష్మయ్య, ఏఎస్ఐ బచ్చలకూరి వెంకటేశ్వర్లు, ఆర్ఐ రాము, హాస్టల్ వార్డెన్, వీఆర్వో, పంచాయతీ సెక్రెటరీ, మాజీ సర్పంచులు రాయబారపు స్వాతి రమేష్, జిల్లా కాశయ్య, ఎంపీటీసీలు కందుల వెంకట్ నారాయణ, ఉప సర్పంచ్ కొడితేటి నాగరాణి, సొసైటీ వైస్ చైర్మన్లు, వార్డు మెంబర్స్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ గ్రామపంచాయతీ లోని పిట్టలగూడలో నూతన వీధిలైట్లు ఏర్పాటు

**- వార్డు సభ్యురాలు గంగిశెట్టి సరిత ఆధ్వర్యంలో వీధుల్లో వెలుగుతున్న కాంతులు**


**- హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు**



నందిగామ ఫిబ్రవరి 28 ( ప్రజాకలం):ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలోని పిట్టలగూడ గ్రామంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ కొమ్ము కృష్ణ ఆదేశాల మేరకు వార్డు సభ్యురాలైన గంగిశెట్టి సరిత ఆధ్వర్యంలో శనివారం ఉదయం నుండి వీధులలో నూతన విద్యుత్ లైట్లను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా వీధుల్లో వీధి దీపాలు లేని కారణంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని. ఇప్పుడు మా వార్డు సభ్యురాలైన గంగిశెట్టి సరిత ప్రోత్సాలంతో వీధులన్నీ కాంతులతో వెలుగుతున్నాయని కాలనీవాసులు వర్షం వ్యక్తం చేశారు. వార్డు సభ్యురాలైన గంగిశెట్టి సరిత గ్రామపంచాయతీ వార్డులలో నిరంతరం తిరుగుతూ విద్యుత్ దీపాల సమస్యలను సర్పంచ్ కొమ్ము కృష్ణ దృష్టికి తీసుకురాగా వెంటనే విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొమ్ము కృష్ణ మాట్లాడుతూ మన గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు మన షాద్నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అండదండలు ఎప్పటికీ ఉంటాయని మరియు వార్డు సభ్యుల సహకారంతో నందిగామ ను సమస్యలు లేని గ్రామంగా రూపకల్పన చేసి మన జిల్లాలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సర్పంచ్ కొమ్ము కృష్ణ స్పష్టం చేశారు... ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్గం, వార్డు సభ్యురాలు గంగిశెట్టి సరిత మురళి, ఏఎంసీ డైరెక్టర్ చాకలి నరసింహ, ఎర్రగారి రమేష్, గంగిశెట్టి శ్రీశైలం, అంతయ్య, తడకల జంగయ్య,శివ, నోకియా , తదితరులు పాల్గొన్నారు.

## పువ్వాడ నగర్ ,లో డంపింగ్ యార్డ్ నిర్మాణం మానుకోవాలి




రఘునాథపాలెం. ఫిబ్రవరి .28 (ప్రజా కలం న్యూస్)

ఆ ఖాళీ స్థలంలో చెరువు ను ఏర్పాటు చేయాలి, వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు ,భూక్య ఉపేంద్రబాయి డిమాండ్. మండల కేంద్రమైన రఘునాథపాలెం, పరిధిలో గల పువ్వాడ నగర్ ,లో డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులను వెంటనే అధికారులు ఉపసంహరించుకోవాలి , ఆ ఖాళీ స్థలంలో గ్రామ ప్రజలకు పనికి వచ్చే చెరువును నిర్మాణం చేయాలని వీర నారి సావిత్రిబాయి పూలే కార్యాలయంలో జరిగిన సమావేశంలో వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు, భూక్య ఉపేంద్ర బాయి డిమాండ్ చేశారు . శనివారం ఆమె గ్రామస్తులకు కలసి , డంపింగ్ యార్డ్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు . నిర్మాణ పనులను నిర్వహిస్తున్న వారితో పనులను ఉపసంహరించుకోవాలని కోరారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పువ్వాడ నగర్ ,ప్రజల నివాస స్థలానికి సుమారు అరకిలో మీటర్ దూరంలో గల ,శివాలయం సమీపంలో ఈ డంపింగ్ యార్డ్ నిర్మాణం పనులను అలా పెట్టడం ఏమాత్రం సమంజసం కాదన్నారు . ఈ విషయంలో జిల్లా ఉన్నతాధికారులకు వినతి పత్రాలను సమర్పించామని తెలిపారు. గ్రామపంచాయతీ అధికారులు , ఉన్నతాధికారులు ఈ విషయంలో గ్రామ ప్రజలతో సంప్రదించి , ఏకాభిప్రాయాన్ని తీసుకోవాలని సూచించారు. మండలం మొత్తానికి డంపింగ్ యార్డ్ ,పువ్వాడ నగర్ లో అది కూడా జన వాసానికి కూత వేటు దూరంలోనే నిర్మాణం చేయడం ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రమాదం చూపించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సరంలోనే ఇదే స్థలంలో చెరువు నిర్మాణానికి తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ అధికారులు డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని ఉపసంహరించుకొని వెంటనే చెరువు నిర్మాణ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ అంశంపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను తలపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రావులపాలెంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

కొత్తపేట : రాజమండ్రిలో కల్తీ పాలు ఘటన నేపథ్యంలో అప్రమత్తమైన ఉన్నతాధికారులుఇటీవల రాజమండ్రిలో కల్తీ పాలు సేవించి కొందరు మృతిచెందిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కోనసీమ జిల్లాలో విస్తృత తనిఖీలు చేపట్టారు.కోనసీమ జిల్లా ఆహార భద్రత అధికారి (ఫుడ్ ఇన్స్పెక్టర్) యేపూరి రామయ్య ఆధ్వర్యంలో రావులపాలెం పట్టణంలోని పలు పాల కేంద్రాలు, మిల్క్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాలు నిల్వ విధానం, పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు.పలు కేంద్రాల నుంచి పాలు శాంపిళ్లు సేకరించి ప్రయోగశాలకు పంపించినట్లు అధికారులు తెలిపారు. ల్యాబ్ నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నమూనాల్లో విషపదార్థాలు లేదా కల్తీ పదార్థాలు ఉన్నట్లు తేలితే సంబంధిత అమ్మందారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు నాణ్యమైన పాలను మాత్రమే వినియోగించాలని, అనుమానాస్పద పరిస్థితులు గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆహార భద్రతాధికారులు సూచించారు.ఇటీవలి ఘటనల నేపథ్యంలో జిల్లాలోని అన్ని మండలాల్లో తనిఖీలు కొనసాగనున్నట్లు తెలిపారు.

## ప్రేమ వివాహం నేపథ్యంలో ప్రియుడిపై కత్తి దాడి

**- తీవ్రగాయాలపాలయిన యువకుడు**

హైదరాబాద్ : చెల్లిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడన్న కోపంతో యువకుడి పై యువతి అన్నలు దాడి చేసారు. నేరెడ్మెట్కు చెందిన అజయ్, రామలింగంపల్లికి చెందిన యువతి గత కొంత కాలంగా ప్రేమించుకున్నారు. మూడు రోజుల క్రితం యువతిని అజయ్ ప్రేమ వివాహం చేసుకున్నాడు. విషయం తెలిసి యువతికి కుటుంబ సభ్యులు ఆమెను ఇంటికి తీసుకువెళ్లారు. బుధవారం యువతి మొబైల్ నుండి రామలింగంపల్లికి రావాలంటూ అజయ్కు మెసేజ్ యువతి సోదరుడు చేసాడు. తనను తాను ప్రియురాలే పిలిచిందని అజయ్ వెళ్లాడు. రామలింగంపల్లి గ్రామ శివార్లలోకి రాగానే అజయ్ పై విచక్షణా రహితంగా దాడి చేసారు. అజయ్ కల్లలో కారం చల్లి కత్తులతో యువతి సోదరుడు, అతని స్నేహితులు దాడి చేసారు. అజయ్ పై 14 సార్లు కత్తితో దాడి జరిగింది. అపాస్మరక స్థితిలో పడిపోవడంతో చనిపోయాడని భావించి అక్కడి నుండి వాళ్లంతా వెళ్ళిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, అజయ్ ని గాంధీకి తరలించారు. అజయ్ చావుబతుకుల మధ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## తిరుపతిలో కొత్తగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం

అమరావతి : తిరుపతిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణంపై మంత్రి నారాయణ అసెంబ్లీ లో సమాధానం ఇచక్చారు. నారాయణ మాట్లాడుతూ తిరుపతిలో కొత్తగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద లేదు. తిరుపతి లో 4.5 లక్షల జనాభా ఉన్నారు. ప్రతిరోజూ 75,000 నుంచి లక్ష మంది తిరుపతికి వస్తుంటారు. ప్రతిరోజూ 54.5 ఎంఎల్డీ ల ద్రవ వ్యర్థాలు ఉత్పత్తి అవుతుంటాయి. మొత్తం 408.4 కిమీ ల పరిధిలో యూజీడీ అవసరం ఉందని అన్నారు.ప్రస్తుతం 284.3 కిమీ పరిధిలో నెట్వర్క్ ఉండగా...మరో 125 కిమీ చేయాల్సి ఉంది. పాత నెట్వర్క్ లో 60 కి.మీ పరిధిలో మార్చాల్సిన అవసరం ఉంది. పాత వాటిని మార్చడం తో పాటు కొత్తగా లైన్ వేయాలంటే 152.45 కోట్లు అవసరం అని అంచనా వేశారు. పాత వాటిలో 7.5 కి.మీ లైన్ మార్చేందుకు మార్చిలో టెండర్లు పిలుస్తున్నాం. మిగతా ప్రాంతంలో యూజీడీ కోసం నిధులపై కేంద్రం తో సంప్రదించి ముందుకెళ్తామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా21,170 కి.మీ మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మించాల్సి ఉంది. దీని కోసం 24,000 కోట్లు అవసరం అవుతుంది. ప్రస్తుతం 3,334 కి.మీ మేర యూజీడీ వ్యవస్థ ఉంది.

## మద్యం మత్తులో కన్న కూతుర్నే కడతేర్చిన ఘటన

**భార్యాభర్తల గొడవలే కారణమా?**

**స్థానికుల సహాయంతో హాస్పిటల్ తీసుకెళ్లిన దక్కని ఫలితం**

జగ్గంపేట : మద్యం మత్తులో కన్న తండ్రే కూతుర్ని కడతేర్చిన ఘటన కాకినాడ జిల్లా జగ్గంపేటలో చోటుచేసుకుంది. జగ్గంపేట శెట్టిబలిజి పేటకు చెందిన ఒడిబోయిన మణికంఠ భార్య ఇద్దరు కుమార్తెలతో టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. తన భార్య సాయితో ఘర్షణ పడి 11 నెలల కుమార్తె ను తీసుకుని బయటకు వచ్చాడు. అలా వెళ్ళిన మణికంఠ బాలికతో సహ పోలవరం కాలువలోకి దూకాడు. శబ్దాన్ని విన్న స్థానికులు వారిని రక్షించగా వైసిపి నేత ఒమ్మి రఘురామ్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే బాలిక మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. నన్ను గాయపరిచి నా కూతుర్ని తీసుకువెళ్లి ఇలా శవంగా మార్చాడని తల్లి సాయమ్మ ఆవేదనతో ఆరోపించింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారుఈ సందర్భంగా సిఐ సూర్య అప్పారావు మాట్లాడుతూజగ్గంపేట గ్రామానికి చెందిన సాయమ్మ అనే ఆమెకు సుమారు ఒక సంవత్సరంన్నర క్రితం జగ్గంపేట గ్రామము టవర్ కాలనీ ఏరియా కు చెందిన మణికంఠతో ప్రేమ వివాహం జరిగిందనీ, వారి దాంపత్య జీవితములో వారికి 11 నెలల పాప ఉందనీ,వారు ఇరువురు తరుచూ గొడవలు పడుతున్నట్లు, గురువారం మధ్యాహ్నం సుమారు 2.00 గంటల ప్రాంతంలో సాయమ్మ ,మణికంఠ జరిగిన గొడవల కారణంగా ఆవేశంతో, చనిపోవాలనే ఉద్దేశం తో తన 11 నెలల పాపను తన యొక్క మోటార్ సైకిల్ పై ఎక్కించుకుని జగ్గంపేట శివారు గుర్రం పాలెం రూట్ లో గల పోలవరం కాలువలోకి మోటర్ సైకిల్ తో పాపతో సహా ఆత్మ హత్య చేసుకోవాలని కాలువ లోనికి వెళ్ళి పోగా అది చూసిన వారు రక్షించడానికి ప్రయత్నించగా పాప చనిపోగా అతను బ్రతికినాడనీ అన్నారు. తన భార్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అతనినీ అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నామని తెలిపారు.

## చారిత్రాత్మక వెంకటగిరిలో పరిశ్రమలు స్థాపించాలి

**- మినీ ఇండస్ట్రియల్ కారిడార్-ప్రత్యేక హ్యాండ్‌లూమ్ పార్క్ ఏర్పాటు చేయాలి**

**- అసెంబ్లీలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ విజ్ఞప్తి**

వెంకటగిరి : తిరుపతి జిల్లాలో అత్యంత ప్రఖ్యాతి గాంచిన, చారిత్రాత్మక వారసత్వం కలిగిన వెంకటగిరి నేడు పలు సవాళ్లను ఎదుర్కొంటోందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రాంత సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి అవకాశం కల్పించిన సభాపతికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజ కవర్గంలో యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో వారు పొరుగు రాష్ట్రాలైన చెన్నై, కర్నాటక తదితర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని పేర్కొన్నారు. ఈ వలసలను అరికట్టాలంటే వెంకటగిరిలో చిన్నతరహా పరిశ్రమలను స్థాపించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ప్రోత్సాహంతో మినీ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.వెంకటగిరి పట్టు చీరలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నప్పటికీ, నేత కార్మికులు దళారుల చేతిలో మోసపోతున్న పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. డిజైనింగ్ నుంచి ఫినిషింగ్ వరకు ఒకే చోట ఉత్పత్తి ప్రక్రియ పూర్తయ్యేలా ప్రత్యేక హ్యాండ్‌లూమ్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల కార్మికులకు మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపడి, మధ్యవర్తుల ఆధిపత్యం తగ్గుతుందని వివరించారు.పట్టు, జరీ వంటి ముడి సరుకులపై సబ్సిడీ పెంచి కార్మికులను ఆదుకోవాలని కోరారు.

## సీఎం చంద్రబాబును కలిసిన ఉప ముఖ్యమంత్రి భట్టి

తాడేపల్లి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కలిసారు. అయనతో పాటు మంత్రి శ్రీధర్ బాబు కుడా వున్నారు. వచ్చే నెల 5న హైదరాబాద్లో జరగనున్న నా కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని వివాహ ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు.

# అమరావతి రైల్వే లైన్‌కు నిధులు

## 2047 కోట్లు.. 57కిమీ దూరం..!



విజయవాడ : రైల్వే డిపార్ట్మెంట్, ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోన్న అమరావతి రైల్వే లైన్ కోసం తెలంగాణ రైతుల నుంచి భూసమీకరణ జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ –తెలంగాణ బోర్డర్‌లోని ఎర్రుపాలెం గ్రామం పరిధిలోని రైతులు అమరావతి రైల్వే లైన్ కోసం భూములు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఇప్పటికే దీనికోసం రైల్వే అధికారులు ఎర్రుపాలెం గ్రామస్తులతో పలు దఫాలు చర్చలు జరుపగా దాదాపు అందరూ ఒప్పుకొన్నట్టు అక్కడి స్థానికుడు, అడ్వకేట్ శ్రీనివాస్ తెలిపారు. నిజానికి ఈ ప్రాజెక్ట్‌లో సంక్లిష్టమైన భాగం ఈ భూ సేకరణ అని రైల్వే భావించింది. ఆంధ్రప్రదేశ్‌లో రైతుల నుంచి ఏపీ ప్రభుత్వం ఆల్రెడీ సేకరికంచిన భూమి ఉంది. కానీ తెలంగాణలోని ఎర్రుపాలెంలో భూములు అమరావతి రైల్వే లైన్ కోసం ఇస్తారా అని అందరూ అనుమానించారు కానీ తెలంగాణ రైతులు మాత్రం దానికి దాదాపు అంగీకరించడంతో ఈ కొత్త రైల్వే లైన్‌కి అడుగు ముందుకు పడినట్టు అయింది. ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం గ్రామానికి శాతాబ్దాల చరిత్ర ఉంది. ఇక్కడికి సమీపంలో ఉన్న జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయం చాలా పురాతనమైంది. ఇక్కడికి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. అయినప్పటికీ ఎర్రుపాలెం రైల్వే స్టేషన్‌లో పెద్దగా రైళ్లు ఆగవు. విజయవాడ –భద్రాచలం రోడ్డు మెము, విజయవాడ –డోర్నకల్ ప్యాసింజర్, గోల్కొండ ఎక్స్ ప్రెస్, కృష్ణా ఎక్స్ ప్రెస్ మాత్రమే ఇక్కడ రోజూ ఆగుతాయి. ఈ నాలుగు కాకుండా వారానికి రెండుసార్లు ప్రయాణించే చెన్నై –లక్నో ఎక్స్ ప్రెస్‌కి ఈ స్టేషన్‌లో హాల్ట్ ఉంది. చాలా రోజులుగా ఎర్రుపాలెం సహా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పద్మావతి, శాతవాహన, విజయవాడ –సికింద్రాబాద్ ఇంటర్ సిటీ ఎక్స్ ప్రెస్‌లను ఎర్రుపాలెం స్టేషన్‌లో ఆపాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ అది ఒక డిమాండ్ గానే ఉండిపోతూ వచ్చింది. అమరావతి బైపాస్ రైల్వే లైన్ ఈ స్టేషన్ నుంచే ప్రారంభం అవుతుందని రైల్వే ప్రకటించడంతో ఎర్రుపాలెం వాసుల మైండ్‌లో కొత్త ఆశలు చిగురించాయి. ఈ లైన్ వల్ల ఎర్రుపాలెం స్టేషన్ హోదా మారి జంక్షన్ అవుతుంది. దానివల్ల అమరావతి వైపు వెళ్లే కొత్త రైళ్ళతోపాటు ఆల్రెడీ ఉన్న కొన్ని అదనపు రైళ్ళకు కూడా ఈ స్టేషన్‌లో హాల్టింగ్ ఇచ్చి తీరాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో ఊరు కూడా డెవలప్ అవుతోందని ఇక్కడి రైతులు భావిస్తున్నట్టు రెడ్డి అనే మరో గ్రామస్తుడు తెలిపారు. మొదట కాస్త ఇబ్బందిగా ఫీల్ అయినా మూడు నాలుగు దఫాల మీటింగ్స్ తర్వాత తమ భూములు కొత్త రైల్వే లైన్ కోసం ఇవ్వడానికి ఇక్కడి రైతులు ఒప్పుకున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న భూములు మార్కెట్ ధరలకు మూడు రెట్లు పరిహారం లభించనున్నట్టు కొందరు గ్రామస్తులు తెలిపారు. భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తమ భూములను ఇవ్వడానికి వీరు ఒప్పుకొన్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఆంధ్రప్రదేశ్‌లో కూడా భూసేకరణ జరగాల్సి ఉన్నా అది పెద్దగా సంక్లిష్టం కాదు. ఆల్రెడీ అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన భూమి ఉంది. ఇది కాక మరికొన్ని గ్రామాల్లో భూసేకరణ జరగాల్సి ఉన్నా ఏపీ ప్రభుత్వం ఆల్రెడీ ఆ పనిలో ఉంది. రైల్వే పరంగా కృష్ణా నదిపై నిర్మించాల్సి ఉన్న కొత్త బ్రిడ్జి ఒక్కటే పెద్ద పని. ఈ ప్రాజెక్ట్ కోసం 2047 కోట్ల బడ్జెట్ కేటాయించింది రైల్వే. దీనికి 2024లోనే అప్రూవల్ వచ్చేసింది. తెలంగాణాలోని ఖమ్మం జిల్లాకు చెందిన ఎర్రుపాలెం నుంచి ఏపీలోని గుంటూరుజిల్లాకు చెందిననంబూరు వరకూ అమరావతి రైల్వేలైన్ నిర్మిస్తారు. ఈ రెండు స్టేషన్‌ల మధ్య కొత్తగా 10 స్టేషన్‌లు రానుండగా వాటిలో ఏపీ రాజధాని అమరావతి ఒకటి. 2029 జనవరి నాటికి ఈ రైల్వే లైన్ పూర్తి అయ్యేలా ప్రణాళికలు జరుగుతున్నాయి. త్వరలోనే భూసేకరణ పూర్తి చేసి ఈ రైల్వే లైన్ నిర్మాణానికి శంఖు స్థాపన చెయ్యాలని రైల్వే శాఖ భావిస్తోంది.

## ఫ్యామిలీని రాజకీయాల్లోకి
# తీసుకురావొద్దు

విజయవాడ : సాధారణంగా రాజకీయ పార్టీల అధినేతలు.. అధికారంలోకి వచ్చిన తర్వాత, వారి కుటుంబ సభ్యుల హడావుడి ఎక్కువగా ఉంటుందనే మాట వాస్తవం. పార్టీలో, ప్రభుత్వంలో వారి పెత్తనం నడుస్తూ ఉంటుంది. గతంలో ఎందరో రాజకీయ నాయకులు.. ఈ తరహాలో విమర్శలు ఎదుర్కొన్న వారే. తెలంగాణలో 2014 నుంచి 2023 వరకు అధికారంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. కుటుంబ సభ్యుల జోక్యం విషయంలో విమర్శలు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులకు పదవులు ఇచ్చిన విషయంలో, ప్రతిపక్షాలు అప్పట్లో తీవ్ర స్థాయిలో విమర్శలు చేశాయి. ఇక 2023లో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి విషయంలో కూడా ఇదే తరహాలో విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా కుటుంబ సభ్యుల్లో.. ఆయన సోదరుల పెత్తనం ప్రభుత్వంపై ఎక్కువగా ఉందంటూ ఆరోపణలు వచ్చాయి. ఇక పార్టీ నేతలు కూడా ఏదైనా కావాలంటే వారి వద్దకు వెళుతున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఏపీలో జగన్ అధికారంలో ఉన్న సమయంలో కూడా.. ఇదే తరహాలో ఆరోపణలు వచ్చాయి. వైఎస్ కుటుంబం ప్రభుత్వం పై పెత్తనం చేలాయిస్తుందని, కొంతమంది ఆరోపణలు చేశారు. దీనితో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.. ప్రభుత్వంలో కుటుంబ సభ్యుల జోక్యం విషయంలో కాస్త జాగ్రత్త పడుతున్నారు. కుటుంబ సభ్యులు ఎవరూ.. అమరావతి రాకుండా పవన్ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన నాగబాబుకు కూడా పవన్ కళ్యాణ్.. ఈ అంశానికి సంబంధించి ఓ క్లారిటీ ఇచ్చినట్లు సమాచారం. అనవసరంగా కుటుంబ సభ్యులను అమరావతి తీసుకురావద్దని, సచివాలయానికి గాని, జనసేన పార్టీ కార్యాలయానికి గాని, వారిని దూరంగా ఉంచాలని సూచించారట. అలాగే జనసేన మంత్రులకు కూడా పవన్ కళ్యాణ్ ఇదే తరహాలో స్పష్టమైన సూచనలు చేసినట్లు సమాచారం. అలాగే ఎమ్మెల్యే కార్యాలయాల్లో కూడా.. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు హడావుడి లేకుండా చూసుకోవాలని పవన్ స్పష్టంగా చెప్పినట్లు తెలుస్తోంది.

# జనసేన మెంబర్ షిప్ డ్రైవ్

కాకినాడ : జనసేన .. జనం కోసమే పార్టీ అన్నది పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నినాదం. పార్టీ పెట్టి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు పవన్. ఎంత కూటమిలో ఉన్నప్పటికీ పార్టీని బలోపేతం చేసుకోవాల్సి ఉందన్న సత్యాన్ని గుర్తించిన పవన్.. ఆదిశగా శరవేగంగా అడుగులేస్తున్నారు. సంస్థాగతంగా పార్టీని పటిష్టం చేయడమే లక్ష్యంగా, 'మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్' అనే శక్తిమంతమైన నినాదంతో మూడో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదుకు జనసేనాని శ్రీకారం చుట్టారు. కేవలం ఆంధ్రప్రదేశ్ కే పరిమితం కాకుండా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుతో పాటు మహారాష్ట్రలోనూ తన ఉనికిని చాటుకోవాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రాబోయే పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటికి భారీ స్థాయిలో సభ్యులను చేర్చుకోవడం ద్వారా కేడర్ బలాన్ని ప్రదర్శించాలని అధినేత పవన్ కళ్యాణ్ స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈసారి క్రియాశీలక సభ్యత్వ రుసుమును రూ. 500 నుండి రూ. 400కు తగ్గించి సామాన్యులకు మరింత చేరువయ్యే ప్రయత్నాన్ని జనసేన చేస్తోంది. కేవలం సభ్యత్వాలు తీసుకోవడమే కాకుండా, కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ భారీ ఇన్సూరెన్స్ ప్యాకేజీని ప్రకటించింది. సభ్యత్వం తీసుకున్న వారికి రూ. 5 లక్షల రూపాయల ప్రమాద బీమాతో పాటు, ప్రమాదవశాత్తు శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ. 2 లక్షల రూపాయలు, గాయపడితే రూ. 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందించేలా పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. వసూలైన సభ్యత్వ రుసుమును పూర్తిగా పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసమే వినియోగించడం ద్వారా కేడర్‌లో భరోసా నింపే ప్రయత్నం చేస్తోంది. పార్టీ నిర్మాణంలో క్రమశిక్షణను పెంచేందుకు సభ్యత్వాన్ని ఈసారి మూడు విభిన్న వర్గాలుగా విభజించారు. ఉద్యమి, సాధక్, ప్రదాత అనే పేర్లతో కార్యకర్తల పనితీరు, నిబద్ధత ఆధారంగా ఈ వర్గీకరణ సాగనుంది. ఇప్పటికే గత రెండు విడతల్లో విజయవంతంగా 13 లక్షల మందికి పైగా సభ్యులను నమోదు చేసుకున్న జనసేన, ఈ మూడో విడత ద్వారా రికార్డు స్థాయి సంఖ్యను చేరుకోవాలని భావిస్తోంది.

# బాలయ్య, నాగబాబులకు మంత్రి పదవులు..?

విజయవాడ : పొలిటికల్ గ్యాసిప్స్ అనేవి సర్వసాధారణం. ఎన్నికలతో పని లేకుండా ఇవి వినిపిస్తూనే ఉంటాయి. ఇప్పుడు నందమూరి బాలకృష్ణ విషయంలో ఒక వార్త వైరల్ అవుతోంది. త్వరలో నందమూరి బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వబోతున్నారు అన్నది ఈ వార్త సారాంశం. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉన్న నేపథ్యంలో నందమూరి బాలకృష్ణ కు మంత్రి పదవి ఇవ్వబోతున్నారనే వార్త పొలిటికల్ వర్గాల్లో హల్చల్ చేస్తోంది. అదే జరిగితే నందమూరి అభిమానులకు శుభవార్త. అయితే అదే సమయంలో కొన్ని రకాల సమీకరణల దృష్ట్యా.. బాలకృష్ణ కు మంత్రి పదవి ఇవ్వడం సాధ్యమేనా అనే చర్చ నడుస్తోంది. ఏపీ రాజకీయాలతో పాటు సినిమా రంగాల్లో నందమూరి కుటుంబానికి ప్రత్యేక స్థానం. ఎన్టీఆర్ నట వారసుడిగా తెరపైకి వచ్చారు బాలకృష్ణ. సినిమా రంగంలో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. రాజకీయాల్లోకి కూడా వచ్చారు. 2014 నవ్యాంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తొలిసారిగా హిందూపురం నుంచి పోటీ చేసి గెలిచారు. హిందూపురం అంటే నందమూరి కుటుంబానికి పెట్టని కోట. అటువంటి చోట హ్యాట్రిక్ విజయం సాధించారు నందమూరి బాలకృష్ణ. ముచ్చటగా మూడోసారి గెలిచేసరికి బాలకృష్ణ కు మంత్రి పదవి దక్కుతుందని అంతా భావించారు. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది. తెలుగుదేశం పార్టీలో నందమూరి ఫ్యామిలీకి సరైన ప్రాధాన్యత లేకుండా పోయిందన్న విమర్శ రాజకీయ ప్రత్యర్థుల నుంచి వినిపిస్తూ ఉంటుంది. కానీ అటువంటిదేమీ పట్టించుకోరు నందమూరి బాలకృష్ణ. తన సినిమాలు తాను చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఎంత బిజీగా ఉన్నా హిందూపురం నియోజకవర్గానికి మాత్రం దగ్గరగానే ఉంటారు. ఇటీవల బాలకృష్ణ భార్య వసుంధర దేవి సైతం తరచూ హిందూపురం నియోజకవర్గం లో పర్యటిస్తూ వస్తున్నారు. బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని హిందూపురం నియోజకవర్గం ప్రజలతో పాటు నందమూరి కుటుంబాభిమానులు కోరుతూ వచ్చారు. అయితే ఇప్పటికే క్యాబినెట్లో బాలకృష్ణ అల్లుడు నారా లోకేష్ మంత్రిగా ఉన్నారు. బావ చంద్రబాబు సీఎం గా ఉన్నారు. బాలకృష్ణ కు మంత్రి పదవి ఇస్తే రాజకీయ ప్రత్యర్థులు తప్పుడు ప్రచారం చేస్తారన్న ఆలోచన చంద్రబాబులో ఉంది. ఇటువంటి నేపథ్యంలో నందమూరి బాలకృష్ణ కు మంత్రి పదవి ఇస్తారా? అనేది ఒక అనుమానం. త్వరలో మెగా బ్రదర్ నాగబాబును మంత్రి వర్గంలోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే నాగబాబును ఎమ్మెల్సీ చేశారు. విస్తరణలో ఆయనకు మంత్రి పదవి ఖాయం. అయితే మెగా కుటుంబంలో ఇద్దరికి ఇచ్చి.. నందమూరి కుటుంబంలో ఒకే ఒక్కడుగా ఉన్న బాలకృష్ణకు ఇవ్వకపోతే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని అంచనాలు ఉన్నాయి. పైగా నందమూరి కుటుంబాన్ని చంద్రబాబు పట్టించుకోవడం లేదన్న విమర్శకు బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా చెక్ చెప్పవచ్చు. అందుకే ఈసారి మంత్రి పదవి బాలకృష్ణ కు ఖాయం అన్న ప్రచారం పొలిటికల్ వర్గాల్లో నడుస్తోంది. వీలైనంత త్వరగా పెండింగ్ సినిమాలు పూర్తి చేసి.. రాజకీయంగా యాక్టివ్ కావాలని చూస్తున్నారు బాలకృష్ణ. మెగా ఫ్యామిలీతో పాటు నందమూరి కుటుంబానికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా.. ఆ రెండు కుటుంబ అభిమానులతో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు స్కెచ్ వేసినట్లు ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి

# రాజీనామానే బ్రహ్మాస్త్రం

అమరావతి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చాలా మంది ఎమ్మెల్సీలు గుడ్ బై చెప్పారు. పార్టీకి రాజీనామా చేయడంతో పాటు పదవులను వదులుకునేందుకు సిద్ధపడ్డారు. కానీ వారి రాజీనామాలు ఆమోదానికి నోచుకోలేదు. దీంతో వారు న్యాయ పోరాటం చేయడం ప్రారంభించారు. దీంతో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అనివార్య పరిస్థితి మండలి చైర్మన్ కు ఏర్పడింది. అందుకే రాజీనామా చేసిన వారిని పిలిపించి వివరణ తీసుకుంటున్నారు మండలి చైర్మన్ మోసేన్ రాజు. నిన్ననే చైర్మన్ ను కలిసి వివరణ ఇచ్చారు జయ మంగళం వెంకటరమణ. ఈరోజు మిగతా ఎమ్మెల్సీలు సైతం చైర్మన్ ను కలిసి తమ వివరణ ఇచ్చారు. తప్పకుండా ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం మండలి చైర్మన్ కు ఏర్పడింది. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత చాలామంది నేతలు బయటకు వెళ్లిపోయారు. ఓ నలుగురు రాజ్యసభ సభ్యులతో పాటు ఏడుగురు వరకు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. రాజ్యసభ సభ్యుల రాజీనామాకు ఆమోదం లభించడం.. వారి స్థానంలో కొత్త వారి ఎన్నిక కూడా పూర్తయింది. కానీ ఎమ్మెల్సీల విషయంలో మాత్రం రాజీనామాలు ఆమోదానికి నోచుకోలేదు. ఎందుకంటే శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలం ఉంది. ఈ ఐదుగురి రాజీనామాను ఆమోదిస్తే ఈ పదవులన్నీ కూటమి ఖాతాలో చేరుతాయి. మండలిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ బలం కూడా పడిపోతుంది. దాదాపు ఏడాదిన్నరకు పైగా తొక్కి పెట్టారు రాజీనామాలను మండల చైర్మన్. కానీ ఇప్పుడు కోర్టు ఆదేశాలతో వారి వివరణ తీసుకుని ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అనివార్య పరిస్థితి మండలి చైర్మన్ ది. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 30 మంది వరకు ఎమ్మెల్సీల బలం ఉంది. కూటమికి శాసనమండలిలో పదిమంది మాత్రమే సభ్యులు ఉన్నారు. ఈ ఆరుగురు రాజీనామాను ఆమోదిస్తే కూటమి ఖాతాల్లో చేరనున్నాయి. 20 పైగా బలం పెరిగే అవకాశం ఉంది. అయితే ఈ రాజీనామాలు ఆమోదించిన మరుక్షణం మరికొంతమంది వైసీపీ ఎమ్మెల్సీలు పార్టీతో పాటు పదవులకు రాజీనామా చేసే ఛాన్స్ ఉంది. ఇప్పటివరకు అనర్హత వేటు పడుతుందన్న భయంతోనే ఎక్కువమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ వచ్చారు. అయితే ఆ ఆరుగురు రాజీనామాల విషయంలో ఆమోదం లభించిన మరుక్షణం.. చాలామంది వైసీపీ ఎమ్మెల్సీలు పార్టీకి గుడ్ బై చెప్పే ఆలోచనతో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. 2028 వరకు మోసేన్ రాజు పదవీకాలం ఉంది. అందుకే వీలైనంత త్వరగా శాసనమండలిని హస్త గతం చేసుకోవాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.

# ఫిలిం కార్పొరేషన్ పదవీ భర్తీ ఎప్పుడు?

విశాఖపట్టణం : రాజకీయ,సినీ రంగాలకు చాలా దగ్గర సంబంధాలు ఉంటాయి. ప్రస్తుతం ఏపీ డిప్యూటీ స్పీకర్ పవన్ కళ్యాణ్ సినిమా రంగానికి చెందిన వారే. కూటమి గెలిస్తే ఏపీలో సినీ రంగం అభివృద్ధి చెందుతుందని అంతా భావించారు. దీనికి తోడు మొన్న ఎన్నికల్లో చిత్ర పరిశ్రమ అంతా కూటమి గెలవాలని కూడా భావించింది. అయితే గెలిచిన తర్వాత ఏపీ ప్రభుత్వం సినీరంగం విషయంలో సైలెంట్ గా ఉంది. అటు తెలుగు చిత్ర పరిశ్రమ సైతం ఏపీ కంటే తెలంగాణ ప్రభుత్వం విషయంలోనే ఆసక్తిగా ఉంది. ఏపీలో సైతం సినీ రంగానికి సంబంధించిన నియామకాలు కానీ.. ఎటువంటి చర్యలు కానీ లేవు. ముఖ్యంగా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇంతవరకు భర్తీ చేయలేదు. 2019లో అధికారంలోకి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంటనే ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని భర్తీ చేసింది. పోసాని కృష్ణమురళిని నియమించింది. అయితే కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న ఆ పదవి భర్తీ చేయలేదు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఆ పదవిలో స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజును నియమించింది. ఏపీలో మాత్రం అదిగో ఇదిగో అంటూ రెండేళ్లు దాటిపోయింది. అయితే ఈ పదవి కోసం కూటమిలో చాలామంది ఆశావహులుగా ఉన్నారు. పైగా సినీ రంగానికి చెందిన పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం గా ఉండగా.. నందమూరి బాలకృష్ణ హిందూపురం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఇంకోవైపు మెగా బ్రదర్ నాగబాబు ఎమ్మెల్సీగా ఉన్నారు. వీరంతా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి తమవారికి కట్ట పెట్టాలన్న ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. తెలుగుదేశం పార్టీకి ఆది నుంచి సినీ గ్లామర్ ఎక్కువ. ఆ పార్టీలో చాలామంది పనిచేశారు కూడా. ఒకప్పటి స్టార్ హీరోయిన్స్ జయప్రద, శారద లాంటివారు పనిచేశారు. ప్రస్తుతం రాఘవేంద్రరావు, అశ్విని దత్, మురళీమోహన్ లాంటి వారు ఉన్నారు. జనసేనలో సైతం సినీ గ్లామర్ ఉంది. బిజెపిలో దివంగత కృష్ణంరాజు కుటుంబ సభ్యులు ఉన్నారు. అయితే ప్రస్తుతం ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవికి విపరీతమైన పోటీ ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో పవన్ కళ్యాణ్ ఏఎం రత్నం కు పదవి ఇవ్వాలన్న కోరికను బయటపెట్టారు. అది కూడా సీఎం చంద్రబాబు నిర్ణయించాల్సి ఉంటుందని షరతు పెట్టారు. వీలైనంత త్వరగా ఈ పదవిని భర్తీ చేయాలని సినీ పరిశ్రమ నుంచి వస్తోంది. మరి సీఎం చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# 7న పెద్ద స్టీల్ ప్లాంట్ ప్రారంభం

విశాఖపట్టణం : ఏపీలో దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి కీలక ముందడుగు పడింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి దగ్గర మార్చి 7న ఆర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు మిట్టల్ సంస్థ ట్వీట్ చేసింది. రూ.1.35 లక్షల కోట్లతో.. రూ.2,200 ఎకరాల్లో ఈ స్టీల్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఐటీ కంపెనీలు, పరిశ్రమలు క్యూకట్టాయి.. ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. ఇప్పుడు ఒక్కొక్క పరిశ్రమకు సంబంధించి నిర్మాణ పనులు ప్రారంభం అవుతున్నాయి. తాజాగా మరో ప్రతిష్టాత్మక సంస్థ పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి శంకుస్థాపన కోసం ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఏఎంఎన్ఎస్ (ఆర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా) సంస్థ అనకాపల్లి జిల్లాలో దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో మార్చి 7న శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు ఏఎంఎన్ఎస్ యాజమాన్యం శంకుస్థాపనకు సంబంధించిన వివరాలను 'ఎక్స్' ద్వారా ప్రకటించింది. చాలా కాలంగా ఆసక్తిగా ఎదురు చూస్తున్నామంటూ ఆర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా పేర్కొంది. ట్వీట్‌లో శంకుస్థాపనకు సంబంధించి కంపెనీ ఫోటోతో పాటుగా, గూగుల్ మ్యాప్, ఇతర వివరాలను కూడా ప్రస్తావించింది. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులు హాజరవుతారనే చర్చ జరుగుతోంది.. అయితే దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్న నక్కపల్లి మండలంలో ప్రాంతాన్ని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌తో పాటుగా అధికారులు పరిశీలించారు. ఈ మేరకు అక్కడ భద్రతా ఏర్పాట్లను కూడా పరిశీలించారు. ఆర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్‌ను దాదాపు రూ.1.35 లక్షల కోట్లతో ఏర్పాటు చేయనున్నారు. ఈ భారీ పరిశ్రమను రెండు దశల్లో ఏర్పాటు చేయనున్నారు. ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయని అధికారులు చెబుతున్నారు. ఈ స్టీల్‌ప్లాంట్‌కు అవసరమైన భూమిని ఏపీ ప్రభుత్వం కేటాయించింది. ఎకరా రూ.51,39,690 ధరకు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టు కోసం తొలిదశలో 2,200 ఎకరాలు కేటాయించారు. అంతేకాదు ఏపీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌కు రాయితీలు, ప్రోత్సాహకాలతో ప్యాకేజీ కూడా ప్రకటించింది. అయితే ఈ స్టీల్ ప్లాంట్ తొలిదశ ప్రాజెక్టు పురోగతిని బట్టి రెండోదశ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ఉంటుంది. మొత్తం మీద ఆర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు మరో ముందడుగు పడబోతోంది.

# వైసీపీ ఓటు బ్యాంక్ పరీక్ష

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు గతంలో ఎన్నడూ లేని విధంగా మతపరమైన అంశాల చుట్టూ తిరుగుతున్నాయి. ముఖ్యంగా తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయ భవిష్యత్తుకు హిందూ ఓటు బ్యాంక్ ఒక పెద్ద పరీక్షగా మారింది. గతంలో కుల సమీకరణాలు, సంక్షేమ పథకాలే ప్రాతిపదికగా సాగిన రాజకీయం, ఇప్పుడు ఆచారాలు సెంటిమెంట్ల వైపు మళ్లింది. కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా తిరుమల నెయ్యి వివాదాన్ని తెరపైకి తెచ్చింది. ఇది కేవలం ఒక నాణ్యత లోపం సమస్యగా కాకుండా, కోట్లాది మంది హిందువుల విశ్వాసాలకు సంబంధించిన అంశంగా మారింది. జగన్ స్వతహాగా క్రిస్టియన్ కావడం వల్ల హిందూ దేవాలయాల పట్ల, ఆచారాల పట్ల ఆయనకు గౌరవం లేదని కూటమి బలంగా ప్రచారం చేస్తోంది. గతంలో తాడేపల్లి ఇంట్లో శ్రీవారి ఆలయ సెట్ వేయడం లాంటివి ఇందుకు దోహదం చేస్తున్నాయి. వైఎస్సార్ హయాంలో తిరుమల రెండు కొండల వివాదం, జగన్ హయాంలో రథాల దగ్ధం వంటి పాత సంఘటనలను ఇప్పుడు నెయ్యి వివాదంతో ముడిపెట్టి ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. తిరుమల పర్యటన సందర్భంగా అన్యమతస్థులు ఇచ్చే డిక్లరేషన్ అంశం జగన్‌ను ఇరకాటంలో పెట్టింది. నిబంధనల ప్రకారం డిక్లరేషన్ ఇవ్వాలని కూటమి డిమాండ్ చేయగా, జగన్ తన పర్యటనను రద్దు చేసుకోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఇది హిందూ ఓటర్లలో ఒక రకమైన ప్రతికూల సంకేతాన్ని పంపిందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. దీనిని కౌంటర్ చేయడానికే జగన్ ఇప్పుడు హిందూ సానుకూల ముద్ర కోసం ప్రయత్నిస్తున్నారు. తాజాగా పులివెందులలో నాగమల్లేశ్వర ఆలయ ప్రారంభోత్సవంలో జగన్ పాల్గొనడం వెనుక స్పష్టమైన రాజకీయ వ్యూహం కనిపిస్తోంది. తాను హిందూ వ్యతిరేకిని కాదని, అన్ని మతాలను సమానంగా గౌరవిస్తానని చాటిచెప్పడం జగన్ ఉద్దేశంగా కనిపిస్తోంది. అయితే, కూటమి నేతలు దీనిని కూడా వదలడం లేదు. ఓట్ల కోసమే ఈ భక్తి నాటకాలు అంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. జగన్ ఈ రాజకీయ గండం నుంచి బయటపడాలంటే కేవలం ఆలయాల సందర్శన సరిపోదు. క్రిస్టియన్ నేపథ్యం ఉన్నప్పటికీ, హిందూ ఆచారాలను పాటిస్తున్నారనే నమ్మకాన్ని సామాన్య భక్తులలో కలిగించాలి. కేంద్రంలో అధికారం ఉన్న బిజెపి, రాష్ట్రంలో కూటమితో కలిసి హిందూత్వ అజెండాను బలంగా పుష్ చేస్తోంది. దీనిని తట్టుకోవడం జగన్ కు కత్తిమీద సామే. వైఎస్సార్ కాంగ్రెస్ కు అండగా ఉండే దళిత, మైనారిటీ ఓటు బ్యాంకుకు తోడుగా ఉన్న హిందూ ఓట్లు చీలిపోతే, అది పార్టీ మనుగడకే ప్రమాదకరం. జగన్ మోహన్ రెడ్డికి ఇప్పుడు 'హిందూత్వ భయం' పట్టుకుందన్న వాదనలో కొంత నిజం ఉండొచ్చు. ఎందుకంటే, అభివృద్ధి లేదా సంక్షేమం గురించి మాట్లాడటం వేరు, సెంటిమెంట్ తో కూడిన మతపరమైన అంశాలను డీల్ చేయడం వేరు. జగన్ ఈ ఆరోపణల నుంచి బయటపడాలంటే, ఆయన తన సెక్యులర్ ఇమేజ్‌ను మరింత పకడ్బందీగా ప్రదర్శించాల్సి ఉంటుంది

# ఏపీలో ఫ్రీహోల్డ్ భూములపై కీలక నిర్ణయం

రాజమండ్రి : ఏపీలో ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 7.85 లక్షల ఎకరాలకు విముక్తి కల్పించింది. ఈ మేరకు నేడే, రేపో ఉత్తర్వులు కూడా వచ్చే అవకాశం ఉ:ది. మిగిలిన భూములకు సంబంధించి త్వరలోనే సమావేశమై చర్చించాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. త్వరలోనే ఈ ఫ్రీహోల్డ్ భూముల అంశంపై క్లారిటీ వస్తుందని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. భూముల సమస్యలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ అమరావతిలోన సచివాలయంలో సమావేశమైంది.. ప్రధానంగా ఫ్రీహోల్డ్ భూములు, 22ఏ, ఈనాం భూముల సమస్యపై చర్చించింది. ఫ్రీహోల్డ్ భూముల అంశంపై సబ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 13.59 లక్షల ఎకరాల ఫ్రీహోల్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు నిలిపివేయగా.. వీటిలో 7.85 లక్షల ఎకరాలకు విముక్తి కల్పించాలనే నిర్ణయానికి వచ్చారు. మిగిలిన 5.74 లక్షల ఎకరాలపై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని తీర్మానం చేశారు. ఫ్రీహోల్డ్ భూముల విషయంలో కేబినెట్ సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయంతో.. లక్షలమంది రైతులకు ఊరట దక్కింది. ఈ భూముల రిజిస్ట్రేషన్లకు నిబంధనలకు అనుగుణంగా అనుమతించాలని నిర్ణయించారు. ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు విడుదల చేసే అవకాశం ఉందంటున్నారు. 2023లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కీలక ఆదేశాలు ఇచ్చింది.. పేదలకు ఇచ్చిన వ్యవసాయ భూముల్ని 20 ఏళ్లు దాటిన తర్వాత విక్రయించొచ్చని ఫ్రీహోల్డ్ ఆదేశాలు ఇచ్చింది. అయితే గత ప్రభుత్వ హయాంలో భారీగా అక్రమాలు జరిగాయని.. కొంతమంది తక్కువ ధరకు పేదల నుంచి భూముల్ని కొనుగోలు చేసి.. ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన తర్వాత ఫ్రీహోల్డ్‌గా మార్చుకునే ఆరోపణలు వచ్చాయి. నిబంధనలకు విరుద్ధంగా లక్షల ఎకరాలను ఫ్రీహోల్డ్‌గా మార్చినట్లు ప్రభుత్వానికి నివేదికలు చేరాయి.

ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఈ భూముల అంశంపై విచారణ చేయించి.. భారీగా భూముల్ని ఫ్రీహోల్డ్ చేసినట్లు గుర్తించింది. ఏపీ ప్రభుత్వం 2025 ఆగస్టు 10న ఈ భూముల రిజిస్ట్రేషన్లను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆదేశాలను పొడిగించింది. తాజాగా కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం మేరకు 7.85 లక్షల ఎకరాల రిజిస్ట్రేషన్‌కు అనుమతించారు.

## జాగృతి చైర్మన్ కవితను కలిసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్

గజ్వేల్ :28 ఫిబ్రవరి 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

లిక్కర్ కుంభకోణం నుండి నిర్దోషిగా బయట పడిన జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవితను శనివారం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి హర్షం వ్యక్తం



చేశారు. అక్రమ కేసుతో అనగ దొక్కాలని ప్రయత్నించినప్పటికీ చివరకు న్యాయమే గెలిచిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి,అక్రమాలపై ప్రజలను చైతన్యం చేయడంతో పాటు అహంకార ధోరణితో వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ, అక్రమంగా సిబిఐచే కేసు నమోదు చేయించిన కేంద్రంలోని బిజెపి సర్కార్ కు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.అంతేకాకుండా రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి బలోపేతం కావాలని, బీసీలకు వివిధ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ సాధన లక్ష్యంగా జాగృతి శ్రేణులు కృత నిశ్చయంతో పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.

## సంప్రదాయ పద్ధతిలో హోలీ పండుగ జరుపుకోవాలి - నందబాల శర్మ

గజ్వేల్ :28 ఫిబ్రవరి 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

హోలీ పండుగ సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలని



పురోహితులు నంద బాల శర్మ అన్నారు.శనివారం గజ్వేల్ పట్టణంలో ప్రముఖ పురోహితులు నంద బాల శర్మ మాట్లాడుతూ మంగళవారం హోలీ పండుగ జరుపుకునే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ సాంప్రదాయ రంగులను చల్లుకుంటూ హోలీ పండుగ జరుపుకోవాలి అదే రోజు గ్రహణం ఉన్న సందర్భంగా ఉదయం నుండి మధ్యాహ్నం వరకు హోలీ పండుగ జరుపుకోవాలని గ్రహణం ముందు గ్రహణం అనంతరం స్నానం చేసి పూజలు నిర్వహిస్తే పుణ్యం లభిస్తుందని పండుగలు సోదర భావం పెంపొందిస్తాయని,రసాయనక రంగులు వాడకుండా సాంప్రదాయ పద్ధతిలో దైవ నామస్మరణ చేసుకుంటూ హోలీ పండుగ జరుపుకోవాలని సూచించారు ఈ హోలీ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు విరజిల్లాలని ఆకాంక్షించారు

## రెండవ వార్డు కౌన్సిలర్ గోలి మమత సంతోష్ దంపతులకు ఘన సన్మానం

గజ్వేల్ :28 ఫిబ్రవరి 2026 ( ప్రజా కలం ప్రతినిధి )


గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ గా ఇటీవల ఘనవిజయం సాధించిన గోలి మమత సంతోష్ దంపతులను



శనివారం వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన లింగారెడ్డి పల్లి ఉపసర్పంచ్ తోట శ్రీనివాస్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోలి మమతా సంతోష్ దంపతులకు, ప్రత్యేక అభినందనలు తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేసి పార్టీ అభ్యున్నతి కోసం కృషిచేసి కౌన్సిలర్ ఎన్నికల్లో రెండో వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గోలి మమత సంతోష్ పోటీ చేసి ఘన విజయం సాధించారని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు అనంతరం గోలి మమత సంతోష్ మాట్లాడుతూ రెండవ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందడం కోసం తోట శ్రీనివాస్, మాకు పూర్తిగా సహకరించారని, వారు చేసిన కృషి మరువలేనిదని వారు ప్రతినిత్యం మాకు అండగా ఉన్నారని వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు

## రాష్ట్రానికి కొత్త సిఎస్, డిజిపిలు ఎవరు?

హైదరాబాద్ : రాష్ట్రంలో కొత్త సిఎస్, డిజిపిలు ఎవరన్నది ప్రస్తుతం సస్పెన్స్‌గా మారింది. ప్రస్తుతం సిఎస్‌గా ఉన్న రామకృష్ణారావు పదవీకాలం వచ్చేనెల 31వ తేదీతో పూర్తి కానుండగా, ఇన్‌చార్జ్ డిజిపి శివధర్‌రెడ్డిది ఏప్రిల్ నెలతో పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలోనే తమకే ఎక్స్‌టెన్షన్ ఇవ్వాలని ప్రస్తుత సిఎ స్, డిజిపిలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్టుగా తెలిసింది. అయితే, వారికి ఎక్స్‌టెన్షన్ ఇవ్వకుండా తమకు ఈ పదవులు కేటాయించాలని సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్‌లు ప్రభుత్వానికి విన్నవించినట్టుగా సమాచారం. ఈ నేపథ్యంలోనే ఈ పదవుల కోసం పోటీపడుతున్న ఆశావహులు ఈ పదవులను దక్కించునేలా తమవంతు ప్రయత్నా లు చేస్తున్నట్టుగా సెక్రటేరియట్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. 2025 ఏప్రిల్ 30వ తేదీన రామకృష్ణారావు సిఎస్‌గా బాధ్యతలు చేపట్టారు. 2025 ఆగస్టు 31తో పదవీ విరమణ చేయాల్సి ఉండగా, ఆయన సర్వీస్‌ను ప్రభుత్వం 7 నెలలు పొడిగించింది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత సిఎస్ రామకృష్ణారావు పదవీ కాలం మార్చి 31వ తేదీ తో ముగియనుంది.



## జడ్.పి.హెచ్.ఎస్ ఆర్ అండ్ ఆర్ గజ్వేల్ పాఠశాలలోఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

గజ్వేల్ :28 ఫిబ్రవరి 2026 (ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణంలోని మల్లన్న సాగర్ పంపు గ్రామాలైన ఆర్ అండ్ ఆర్ కాలనీలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి ఏం.కృష్ణ మరియు నూతనంగా ఎన్నికైన ఆర్అండ్ఆర్ కాలనీ కౌన్సిలర్లు హాజరు కావడం జరిగింది.విద్యార్థులు స్వయంగా తయారు చేసిన సైన్స్ పరికరాలతో ఎగ్జిబిషన్ నిర్వహించారు.

ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొనడమే కాకుండా, వారు తయారు చేసిన పరికరాల గురించి, వాటి పని విధానం గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మండల విద్యాధికారి కృష్ణ మాట్లాడుతూ సైన్స్ కోర్సులకు ప్రాధాన్యత పెరుగుతున్న దృష్ట్యా విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.శాస్త్రవిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో వివిధ విభాగాల మధ్య సంయుక్త అధ్యయనాలు అవసరమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ.కరీముద్దిన్ మాట్లాడుతూ 1928లో భారత భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు.సైన్స్ కు మన జీవితంతో విడదీయరాని సంబంధం ఉందని,నేడు మనం అనుభవిస్తున్న అన్ని రకాల సౌలభ్యాలు, సౌకర్యాలు సైన్స్ వల్లనేనని,అందుకు కృషిచేసిన శాస్త్రవేత్తలకు మనం రుణపడి ఉన్నామని, విద్యార్థులు మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరు శాస్త్రీయ అవగాహన కలిగి ఉన్నప్పుడే,సమాజంలోని మూఢత్వాన్ని తొలగించగలమనీ తెలియజేస్తూ ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసినటువంటి నూతన స్థానిక కౌన్సిలర్లను ఏడవ వార్డు కౌన్సిలర్ విష్ణువర్ధన్ రెడ్డి,ఎనిమిదో వార్డు కౌన్సిలర్ రమేష్ గుగులోత్,తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ శెరుపల్లి ఉపేందర్ రెడ్డి, పదవ వార్డ్ కౌన్సిలర్ కోట బాపురాజు, పదకొండవ వార్డు కౌన్సిలర్ కొలుచెలిమి భవాని,పన్నెండవ వార్డు కౌన్సిలర్ నర్సింహా రెడ్డి యెల్దండి లను శాలువాలతో సత్కరించడం జరిగింది.మరియు సైన్స్ ఎగ్జిబిషన్ లో చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను కూడా అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి,స్థానిక కౌన్సిలర్లు,పాఠశాల బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## గాంధీ ఆసుపత్రిలో బాలింత మృతి

### ఎంసిహెచ్ భవనం వద్ద ఉద్రిక్తత

### ఇంజక్షన్ వికటించిందని బంధువులు ఆరోపణలు



సికింద్రాబాద్: ప్రజా కలం ప్రతినిధి

గాంధీ హాస్పిటల్ లో బాలింత మృతి చెందడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బన్సీలాల్‌పేట మేకల మండికి చెందిన జొన్నల సంజన (26) డెలివరీ కోసం నాలుగు రోజుల క్రితం ఆసుపత్రిలో చేరింది. శనివారం ఉదయం సుమారు 1 గంట సమయంలో ఆమెకు మగ శిశువు జన్మించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఉదయం 6 గంటల ప్రాంతంలో నడుం నొప్పి ఉందని సంజన వైద్యులకు చెప్పగా, ఇంజక్షన్ ఇచ్చారని పేర్కొన్నారు. అయితే ఆ ఇంజక్షన్ వికటించడంతో సంజన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. బాలింత మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ఆసుపత్రి ఎంసిహెచ్ (మాతా–శిశు ఆరోగ్య) భవనం వద్ద ఆందోళనకు దిగారు. ఘటన స్థలంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొనడంతో భద్రతా సిబ్బంది మోహరించారు. వైద్యుల నిర్లక్ష్యమే సంజన మృతికి కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనపై ఆసుపత్రి యాజమాన్యం స్పందించాల్సి ఉంది.

వైద్యుల నిర్లక్ష్యం లేదన్న డాక్టర్ శోభ,ఎంబాలిజం కారణంగా మృతి చెందినట్లు అనుమానం

గాంధీ ఆసుపత్రిలో బాలింత సంజన మృతి ఘటనపై గైనకాలజీ విభాగాధిపతి, ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ శోభ స్పందించారు. సంజనకు చికిత్స అందించడంలో వైద్యుల నిర్లక్ష్యం జరగలేదని స్పష్టం చేశారు. ఆసుపత్రికి చేరుకున్న సంజనతో వైద్యులు ఆమె తల్లితో మాట్లాడినట్లు తెలిపారు.

రాత్రి సుమారు ఒకటిన్నర గంటల సమయంలో సిజేరియన్ ద్వారా ప్రసవం జరిగిందని, అనంతరం వార్డుకు మార్చే సమయంలో ఆమె సాధారణంగానే ఉన్నట్లు వివరించారు.. ప్రసవం తర్వాత కొన్ని సందర్భాల్లో కణజాలాలు లేదా రక్తం ఊపిరితిత్తుల్లోకి చేరే పరిస్థితిని ఎంబాలిజంగా పిలుస్తారని స్పష్టం చేశారు.ఇటువంటి సందర్భాల్లో అకస్మాత్తుగా శ్వాస తీసుకోవడంలో తీవ్రమైన ఇబ్బందులు తలెత్తుతాయని వివరించారు. ఆ సమయంలో డ్యూటీలో ఉన్న వైద్యులు వెంటనే సీపీఆర్ నిర్వహించి, సెలైన్ తదితర అత్యవసర చికిత్సలు అందించినప్పటికీ ఫలితం లేకపోయిందని తెలిపారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అధికారిక నివేదిక విడుదల చేస్తామని డాక్టర్ శోభ పేర్కొన్నారు.

## పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి: జస్టిస్ పుల్లా కార్తీక్.



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 28.

పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని జస్టిస్ పుల్లా కార్తీక్ సూచించారు. శనివారం ఆయన జిల్లా పరిపాలన న్యాయమూర్తిగా సిద్దిపేట జిల్లా కోర్టును సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి కే.సాయి రమాదేవి, ఇతర న్యాయమూర్తులు జస్టిస్ పుల్లా కార్తీక్‌కు స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కోర్టు హాల్లో నిర్వహించిన జ్యుడీషియల్ ఆఫీసర్స్ సమావేశంలో పాల్గొని జిల్లాలోని వివిధ కేసుల డిస్పోజల్, పెండింగ్ కేసులపై న్యాయమూర్తులు, న్యాయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే న్యాయవ్యవస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లాలో నమోదవుతున్న కేసులను వేగంగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. అలాగే పెండింగ్ కేసులు తగ్గించే దిశగా ఎప్పటికప్పుడు కేసులను డిస్పోజ్ చేయాలని న్యాయమూర్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి వై. జయప్రసాద్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సంతోష్ కుమార్, ఏవో సుల్తాన్ ఆసిఫ్ ఇక్బాల్, వై. రవీందర్, జిల్లా న్యాయమూర్తులు, పోలీస్ అధికారులు, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సిహెచ్ జనార్దన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ తాటికొండ రమేష్ తదితర సీనియర్ న్యాయవాదులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





## అక్రమ మట్టి త్రావ్వకలలో పోలీసుల పంజా

### -ఆరు టిప్పర్లు ఒక హిటాచి సీజ్ చేసిన టాస్క్ ఫోర్స్ బృందం

గజ్వేల్ నియోజకవర్గం:28 ఫిబ్రవరి 2026

సిద్దిపేట: సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ బృందం, ములుగు పోలీసులు శనివారం నాడు ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మోరము తరలిస్తున్న వ్యక్తులపై మెరుపు దాడి చేసింది. నమ్మదగిన సమాచారం మేరకు ములుగు మండలం కొక్కొండ గ్రామంలోని ప్రభుత్వ భూమి నుండి అనుమతులు లేకుండా గ్రావెల్‌ను తరలిస్తున్న ఆరుగురు వ్యక్తులను ములుగు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ దాడిలో మోరముతో నిండి ఉన్న 6 టిప్పర్ వాహనాలు మరియు తవ్వకాలకు ఉపయోగిస్తున్న ఒక హిటాచీ వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అరెస్ట్ అయిన నిందితుల వివరాలు గంట ఇంద్రసేన,దర్శనం కరుణాకర్, రాజేందర్ పాశ్వాన్,సల్లూరి మల్లికార్జున్, కుంటబోయిన వీరేశం,కర్రె దినేష్ ల అరెస్టు చేశారు. ఈ సందర్బంగా ములుగు ఎస్ఐ రఘుపతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను, భూములను అక్రమంగా తవ్వి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## తెలంగాణ అగ్రి ఎంప్లాయిస్ గజ్వేల్ యూనియన్ నూతన అధ్యక్షుడు పురం ఆంజనేయులు ఎన్నిక

గజ్వేల్:28 ఫిబ్రవరి ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణంలోని తెలంగాణ అగ్రి ఎంప్లాయిస్ గజ్వేల్ యూనియన్ పదవులు ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షునిగా పురం ఆంజనేయులు కొలుగురు, ఉపాధ్యక్షులు, కాతింగుల కరుణాకర్ రెడ్డి, బొడ్డు విజయ్ కాంత్, ప్రధాన కార్యదర్శి నరిశెట్టి నర్సిములు, సహాయ కార్యదర్శి కొత్త గంగాధర్ రావు, కోశాధికారి బాకి నరసింహులు, కార్యదర్శి శివకుమార్, ప్రచార కార్యదర్శి ఎల్లం, సలహాదారుడు సాయి కృష్ణ, కార్యవర్గ సభ్యులు, రంగ బిక్షపతి, మంద బాలరాజ్,ఐరేని కుమార్ గౌడ్, పురం కుమార స్వామి, మానేగాళ్ల కృష్ణ, చెప్యాల కుమార్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పురం ఆంజనేయులు మాట్లాడుతూ అధ్యక్షుడు పురం ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ అగ్రి ఎంప్లాయిస్ కి ఏ విధమైన సమస్యలు ఉన్నా కూడా వాటిని తీరుస్తానని అదే విధంగా సభ్యులకు ఎలాంటి ఆపద వచ్చిన సభ్యుల సమక్షంలో ఆదుకోవడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అధ్యక్ష పదవి ఇచ్చిన తెలంగాణ అగ్రి ఎంప్లాయిస్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.గంగాధర్ రావు,బి. ఆంజనేయులు, కే. నర్సింలు,పి. కుమారస్వామి, బి. నరేష్ గౌడ్, బి. సంపత్, అరుణ్ కుమార్, రమేష్, బాలరాజు, కుమార్, ప్రశాంత్, నాగరాజు, శివకుమార్, బిక్షపతి, సురేష్, కుమార్, రమేష్, మధుసూదన్ రెడ్డి, బాల్ రెడ్డి, స్వామి, అనిల్, శేఖర్, కృష్ణ, రవీందర్ రెడ్డి, నరేందర్, మహేందర్ రెడ్డి, నవీన్, నరేష్, భాస్కర్, సుధాకర్, రామచంద్రం, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొన్న మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

మహేశ్వరం, ఫిబ్రవరి 28, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని నాదర్ గుల్ డివిజన్ జయసూర్య పట్నం కమ్యూనిటీ హాల్ లో ప్రగతి మహిళ సామాజిక సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలని వాసులతో పాటు మహిళలకు క్యాన్సర్, ఆర్థోపెడిక్, కార్డియాలజీ, టూడి ఇకో, కంటి, పంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్, నాయకులు బంగారి అశోక్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ కో ఆర్డినేటర్ వెంకటేష్ గౌడ్, నర్సింగ్, గడ్డం మాధవ రెడ్డి, నాగరాజు కాలని అధ్యక్షుడు సాయి బాబు వైద్య శిబిరం నిర్వాహకులు శ్రీలత రాణి, సేవా సంస్థ అధ్యక్షులు సుధారాణి సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.






## పసిబిడ్డ మృతిపై దేశం తలదించుకోవాలి

# మౌనిక మృతిపై ఆగ్రహ జ్వాలలు

### కులవివక్షకు బలైన పసిప్రాణం..న్యాయం దక్కే వరకు పోరాటం ఆగదు

### తెలంగాణ దళిత దండు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రమల్ల మొగిలన్న

ఎల్బీనగర్, ఫిబ్రవరి 28(ప్రజా కలం)

నగరకర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా చోటుచేసుకున్న దాడిలో రెండు మూడు నెలల చిన్నారి బేబీ మౌనిక మృతి చెందిన ఘటనపై వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. చిన్నారి ఆత్మశాంతి కోసం ప్రార్థనలు చేసి, బాధిత కుటుంబానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత దండు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రమల్ల మొగిలన్న మాట్లాడుతూ, కులం తెలియని పసికందు ప్రాణాలు కోల్పోవడం సమాజానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. గుడిలో అడుగు పెట్టిందనే కారణంతో పసిపాపపై జరిగిన దాడి మానవత్వానికి మచ్చ అని పేర్కొన్నారు. ఈ ఘటన ఒక్క వ్యక్తి నేరం మాత్రమే కాకుండా, సమాజంలో పెరుగుతున్న కులవివక్షకు నిదర్శనమని అన్నారు. ఈ ఘటనకు సంబంధించి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఎనిమిది మంది నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి త్వరితగతిన న్యాయం చేయాలని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలను కోరారు. బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం, భద్రత కల్పించడంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దేశంలో మరియు



తెలంగాణ రాష్ట్రంలో కుల, మత వివక్ష కారణంగా జరుగుతున్న దాడులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన అన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని, కులరహిత సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన జాగృతి ఫోరం అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి, మాదిగ యూత్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్, బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, గిరిజన మహాశక్తి రాష్ట్ర అధ్యక్షులు చందర్ నాయక్, జై భారత్ రాష్ట్ర కన్వీనర్ ముప్పారం ప్రకాష్, ఆర్పి పార్టీ రాష్ట్ర నాయకులు అలిగే జీవన్ తదితరులు పాల్గొన్నారు.



## నిన్నటి వరకు ఒక లెక్క నేటి నుండి మరో లెక్క

### నిర్ణయాత్మక పోరాటం దిశగా సరికొత్త వ్యూహంతో సమర శంఖం)

### తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి

మహేశ్వరం, ఫిబ్రవరి 28,(ప్రజా కలం)

లిక్కర్ స్కాం అనేది ఓ రాజకీయ ప్రేరేపిత కుట్ర అని తేల్చిన న్యాయస్థానం నిన్నటి వరకు రాజకీయాల్లో మాపై బురదజల్లడానికి, మమ్మల్ని హేళన చేయడానికి గిట్టని వారికి ఉన్న ఏకైక అస్త్రం "లిక్కర్ కేసు". ఏ చర్చ జరిగినా, ఏ అంశం వచ్చినా ఆఖరుకు ఈ నిరాధారమైన ఆరోపణల దగ్గరికే తీసుకొచ్చి, అపహాస్యం చేసేవారు. ఎంత నిజాయితీగా ఉన్నా.. ఆ మరక చూపి రాజకీయంగా ఎదుర్కోవాలని కుట్రలు పన్నారని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు.కానీ, ఊహించని విధంగా కొన్ని రోజుల్లోనే రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది! ధర్మం గెలిచింది! ఇక రాజకీయాల్లో మాపై ఎలాంటి నెగెటివ్ నరేషన్ లేదు.. అంతా పాజిటివ్ వైబ్ మాత్రమే! సాధారణంగా మన దేశంలో కుంభకోణాల కేసుల విచారణలు, తీర్పులు రావడానికి దశాబ్దాల కాలం పడుతుంది. దేశ చరిత్రను గమనిస్తే:

ఒక సినీ నటి హత్య కేసులో తీర్పు రావడానికి ఏకంగా 24 ఏళ్లు పట్టింది.దాణా కుంభకోణం కేసులో తొలి తీర్పు రావడానికి 17 ఏళు పట్టింది. వై.ఎస్. జగన్ గారి కేసు గత 13 ఏండ్లుగా కొనసాగుతూనే ఉంది.ఓటుకు నోటు కేసు 11 ఏండ్లుగా ఇంకా నడుస్తూనే ఉంది. హర్షద్ మెహతా స్టాక్ మార్కెట్ కుంభకోణం తీర్పుకు 11 ఏళ్లు పట్టింది.?సత్యం కార్పొరేట్ ఫ్రాడ్ కేసులో తీర్పు రావడానికి 6 ఏళ్లు పట్టింది.?ఇలాంటి పరిస్థితుల్లో, ఒక కుంభకోణం అంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ లిక్కర్ కేసు తీర్పు రావడం కూడా అంత ఈజీ కాదని, బహుశా జీవితకాలం పడుతుందేమో అని అందరూ భావించారు. పైగా ఆయా కుంభకోణాల్లో న్యాయస్థానాలు నేరాలను నిర్ధారించి, దోషులకు శిక్షలు కూడా విధించాయి. కానీ, లిక్కర్ కేసు అనేది అసలు ఒక స్కామే కాదు! ఇదొక రాజకీయ ప్రేరేపిత కేసు అని, కేవలం కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఈ తప్పుడు ఆరోపణలు చేశారని గౌరవ న్యాయస్థానం స్పష్టం చేసింది. అందులో నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొన్న వారికి పూర్తి స్థాయి "క్లీన్ చిట్" ఇచ్చి, వారి నిజాయితీని లోకానికి చాటిచెప్పింది. సత్యమేవ జయతే అని మరోసారి నిరూపితమైంది. ఈ తీర్పుతో రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం మొదలైందని అన్నారు.

## పోచమ్మ, ముత్యాలమ్మ ద్వితీయ వార్షికోత్సవం.

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 28.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని ముంగాజిపల్లి



ఎస్సీ కాలనీలో పోచమ్మ, ముత్యాలమ్మ ద్వితీయ వార్షికోత్సవాన్ని గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం వేద పండితులు శంకర్ పంతులు చేతుల మీదుగా వినాయకుని పూజ, నవగ్రహాల పూజలు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం మధ్యాహ్నం భక్తులు అమ్మవారికి ఘటంకుండ, బోనాలు సమర్పించి, పోతరాజుల వీరంగాలతో, శివసత్తుల ఆటలతో తమ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్వర్టు బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం :28 ఫిబ్రవరి 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ఉమ్మడి కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లోని కుకునూరుపల్లి మండలం ఎల్లాయిగూడ గ్రామ శివార్లు, ఎన్ఆర్ఈజీఎస్ నుండి 30 లక్షల మంజూరైన నిధులచే నిర్మిస్తున్న కల్వర్ట్ బ్రిడ్జి నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ సున్నం సుదర్శన్ తో కలిసి భూమి పూజ చేసిన కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం నిధులు కేటాయిస్తోందని, నాణ్యతా ప్రమాణాలతో ఈ కల్వర్టు నిర్మాణాన్ని నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని అధికారులను కోరారు. గ్రామంలో చిరకాలంగా ఉన్న రవాణా సమస్య ఈ కల్వర్టు నిర్మాణంతో తీరనుందని స్థానిక గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డమైన రవీందర్, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల వినూత్న చర్య.. డ్రైవర్లకు కంటి పరీక్షలు

### -సిరిసిల్ల,వేములవాడ పోలీసుల ఆధ్వర్యంలో 'ఆరైవ్--ఆలైవ్' కార్యక్రమం



రాజన్న సిరిసిల్ల జిల్ల, ఫిబ్రవరి 28 ( ప్రజా కలం ప్రతినిధి): రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరైవ్--ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల, వేములవాడ పోలీసుల ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ప్రారంభించి, పరీక్షల అనంతరం అవసరమైన డ్రైవర్లకు కంటి అద్దాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్పష్టమైన చూపు, నియంత్రిత వేగం మరియు ట్రాఫిక్ నిబంధనల పాటింపు ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ప్రతి వాహనదారుడు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలనే లక్ష్యంతోనే ఆరైవ్--ఆలైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వయస్సు పెరిగే కొద్దీ కంటి చూపు తగ్గడం సహజమని, ముఖ్యంగా ప్రయాణికులను తరలించే ప్యాసింజర్ వాహన డ్రైవర్లు తమ కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కంటి సమస్యలతో వాహనం నడపడం రోడ్డు ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, డ్రైవర్లు నిరంతరం కంటి పరీక్షలు చేయించుకోవడం అవసరమన్నారు.అదేవిధంగా వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, అధిక వేగం, ఓవర్ లోడింగ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్ఫోన్ వినియోగంతో డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ శిబిరాల నిర్వహణకు సహకరించిన కాత్యాయని, ఎల్.వి. ప్రసాద్ హాస్పిటల్స్ సిరిసిల్ల, లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ, మాతృశ్రీ హాస్పిటల్, శ్రీ వర్ష కంటి హాస్పిటల్స్ వేములవాడ సంస్థలకు జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, డీఎస్పీ నాగేంద్రచారి, ఇన్స్పెక్టర్లు కృష్ణ, వీరప్రసాద్, ఎస్ఐలు, డాక్టర్ చికోటి సంతోష్, లయన్స్ క్లబ్ సభ్యులు, డ్రైవర్లు పాల్గొన్నారు.ఓ



## విద్యార్థుల్లో శాస్త్రీయ చైతన్యం పెంపొందించేలా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు.

సిద్దిపేట జిల్లా, ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 28:

భారత ప్రముఖ శాస్త్రవేత్త సి.వి. రామన్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం రామసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి.వి. రామన్ చిత్రపటానికి మెంతులు సమర్పించి నివాళులు అర్పించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు, సైన్స్ గార్డెన్ కార్యక్రమాలు, వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కలిసి సన్మానించిన బిజెపి రంగా రెడ్డి జిల్లా రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి

మహేశ్వరం, ఫిబ్రవరి 28,(ప్రజా కలం)

రాష్ట్ర బిజెపి కార్యాలయం నాంపల్లి లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో తెలంగాణ మొదటి మేయర్ ను గెలిపించి అలాగే కరీంనగర్ పార్ల మెంట్ లో భారీ సంఖ్యలో కౌన్సిలర్స్ ను గెలిపించి తెలంగాణ ప్రజలలో బిజెపి పై విశ్వాసం నింపిన సందర్భంగా బిజెపి రంగా రెడ్డి జిల్లా రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మాని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భం గా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాబోవు కాలంలో తెలంగాణ లోని గ్రేటర్ హైదరాబాద్ , అలాగే ఎంపీటీసీ, జేపీటీసీ లకు జరిగే ఎన్నికలలో బిజెపి గెలిచే ధ్యేయం గా ప్రతి కార్యకర్త, నాయకులు సైనికులుగా సమన్వయం తో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు మాదన్న, నర్సింగ రావ్, జయసూర్య, జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## కేజీబీవి పాఠశాలను సందర్శించిన తహసీల్దార్ కె. రవి కుమార్

మల్హార్, 28 ప్రజాకలం ప్రతినిధి...

మండలంలోని దుబ్బపేట కెజీబీవి బాలికల పాఠశాలను శనివారం తహసీల్దార్ కె రవి కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహిస్తున్న సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని వీక్షించడంతోపాటు సైన్స్ ల్యాబ్ నిర్వాహనను మరియు విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం అమలవుతోందో లేదో నిర్ధారించుకున్నారు. ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవి పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోబోటిక్ విజ్ఞాన ప్రదర్శనలో ఎడ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు...

### విద్యార్థులను అభినందించిన ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్...

మల్హార్, ఫిబ్రవరి 28 ప్రజాకలం ప్రతినిధి...

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని ఉప్పల్ మినీ శిల్పారామం హాల్ లో రోబోటిక్ ఇన్ అకాడమిక్స్ పేరిట నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో



బాగంగా గత నెల రోజులుగా రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుండి 9 వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు రోబోటిక్స్ లో శిక్షణ ఇచ్చి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఐదవ వార్షిక రోబోటిక్స్ ఎగ్జిబిషన్ మినీ శిల్పరామంలో పాల్గొనే అవకాశం కల్పించారు. కార్యక్రమంలో మంచి ప్రతిభ కనపరచిన 9వ తరగతి చదువుతున్న ఎడ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ఓడేటి ప్రణీత్ కుమార్, చాట్లపల్లి శ్రీనిధి స్మార్ట్ ఇరిగేషన్ అనే ప్రాజెక్టు రూపొందించి ఎగ్జిబిషన్లో పాల్గొన్నగా గైడ్ టీజర్ గా కర్రె అశోక్ వ్యవహరించారు . స్మార్ట్ ఇరిగేషన్ అనే ప్రాజెక్ట్ రూపొందించి ఎగ్జిబిషన్ లో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణచందర్రావు ఉపాధ్యాయ బృందం, ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ అభినందించారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

మల్హార్, ఫిబ్రవరి 28 ప్రజాకలం ప్రతినిధి...

మండలంలోని కొయ్యూరు గ్రామంలో శ్రీ సంత్ సేవాలాల్



మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఉప సర్పంచ్ లాకావత్ సవేందర్, వార్డ్ సభ్యురాలు లక్ష్మి, సమ్మయ్య, శిలా నాయక్, ఉజ్య నాయక్, రవి, తిరుపతి, ఉమేష్, రాజేందర్,రవి, సిద్దుపాల్, ప్రకాష్, సమ్మయ్య, కమల, అమృత, కైక, పద్మ, చిన్నమ్మక్క బంజారా సోదరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్‌లో సమగ్ర క్రీడా ప్రాంగణం కోసం వినతి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ఆకుల సతీష్ టీం ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సర్వే నం. 307, గాజుల రామారం గ్రామంలో ఉన్న మొత్తం 317 ఎకరాల ప్రభుత్వ భూమిలో కనీసం 20 ఎకరాలను సమగ్ర క్రీడా ప్రాంగణంగా కేటాయించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో కి వినతిపత్రం సమర్పించారు. నిజాంపేట్ మరియు కుత్బుల్లాపూర్ ప్రాంతాల్లో జనాభా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో యువతకు, పిల్లలకు తగిన క్రీడా సదుపాయాలు లేకపోవడం గమనార్హం. ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడేందుకు యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు ఆధునిక సదుపాయాలతో కూడిన సమగ్ర క్రీడా ప్రాంగణం అత్యవసరమని వారు పేర్కొన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వ భూమిలో ఒక భాగాన్ని ప్రజా ప్రయోజనాల కోసం క్రీడా మైదానంగా కేటాయించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో నల్లా జై శంకర్ గౌడ్, అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో తాడిచర్ల విద్యార్థి ప్రతిభ

### చిందం గౌతమ్ ప్రభంజనం... జిల్లా ఫస్ట్, స్టేట్ 4వ ర్యాంక్...

### అభినందించిన తల్లిదండ్రులు గ్రామ ప్రజలు...



మల్హార్ ఫిబ్రవరి 28 ప్రజాకలం ప్రతినిధి...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మల్హర్రావు మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన చిందం గౌతమ్ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (AISSEE) 2026 ఫలితాల్లో అసాధారణ ప్రతిభ కనబరిచారు. 9వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ జాతీయ స్థాయి పరీక్షలో గౌతమ్ రికార్డు స్థాయి ర్యాంకులతో గ్రామానికి మరియు జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.

ముచ్చటగా మూడు అగ్రశ్రేణి ర్యాంకులు:

కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో విద్యనభ్యసిస్తున్న గౌతమ్, తన కఠిన శ్రమతో మూడు స్థాయిల్లోనూ అత్యుత్తమ ర్యాంకులు సాధించారు:

జిల్లా స్థాయిలో: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనే మొదటి (1st) ర్యాంక్ సాధించి జిల్లా టాపర్‌గా నిలిచారు.

-రాష్ట్ర స్థాయిలో: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 4వ ర్యాంక్ కైవసం చేసుకున్నారు. జాతీయ స్థాయిలో: ఆల్ ఇండియా లెవల్‌లో 240వ ర్యాంక్ సాధించి తన మేధస్సును చాటారు.

తల్లిదండ్రులు మరియు పాఠశాల హర్షం:

తాడిచర్ల గ్రామానికి చెందిన చిందం భాస్కర్ - హాసిని దంపతుల కుమారుడైన గౌతమ్, చిన్నతనం నుంచే చదువులో చురుగ్గా ఉంటూ ఈ ఘనత సాధించడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

గౌతమ్ విజయం పట్ల ఆదర్శ హైస్కూల్ కరెస్పాండెంట్ కార్తీక్ రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంత



విద్యార్థులు పట్టుదలతో చదివితే జాతీయ స్థాయి పరీక్షల్లో అగ్రస్థానంలో నిలవగలరని గౌతమ్ నిరూపించాడని ఆయన కొనియాడారు.

# అగని మద్యం మాఫియా దందా మామూ(ల్లే) నా కారణం

### - వైన్స్ లో దొరకని బీర్లు బెల్టు షాపులో ఎలా
### - ప్రేక్షక పాత్ర వహిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

మల్హార్, ఫిబ్రవరి 28 ప్రజాకలం ప్రతినిధి...

మండలంలో బెల్టు షాపుల దందా జోరుగా సాగుతోంది. అర్ధ రాత్రి సైతం మంచి నీళ్లు దొరకవేమో కానీ మద్యం మాత్రం ఫుల్ కాస్టీ గా దొరుకుతుంది. ఎక్సైజ్ శాఖ ప్రేక్షక పాత్రలో ఉండడం సైతం పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలు సేవించే కొన్ని బ్రాండ్లకు చెందిన మద్యం వైన్స్ లో విక్రయించకుండా బెల్టు షాపులతో సామాన్య మద్యం ప్రయుల జేబులకు చిల్లులు పొడుస్తున్నారు. ఒక్కో క్వాటర్ పై రూ 40 బీరు పై 40 రూపాయల అదనపు బాదుడుతో మద్యం ప్రియుల నడ్డి విరుస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఐబి, ఓసి, రాయల్ స్టాగ్, కింగ్ ఫిషర్ బీర్లను మద్యం ప్రియులు ఎక్కువగా ఇష్టపడుతారు. ఇదే అదనుగా వైన్స్ నిర్వహకులు బెల్టు షాపులతో సిండికేట్ గా వ్యాపారం చేస్తూ వైన్స్ లో మద్యం ప్రియులు అడిగింది ఇవ్వకుండా బెల్టు షాపులను ఆశ్రయించేలా చేస్తూ మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పొడుస్తున్నారు. మండల కేంద్రమైన తాడిచర్ల, కొయ్యూరు తో పాటు చుట్టూ పక్కల గ్రామల్లో వీదికో మూడు బెల్టు షాపులు నడుపుతున్నారు. ఎక్సైజ్ శాఖ ఇటువైపు కన్నెత్తి చూడని దుస్థితి నెలకొనడంతో గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది.బ్రాందీ షాప్ లో కింగ్ ఫిషర్ లైట్ బీరు 180 రూపాయలు ఉండగా బెల్ట్ షాపుల్లో 220 రూపాయలకు అంటే రూ.40 రూపాయలు



అదనంగా అమ్ముతున్నారు. రాయల్ స్టాక్ క్వాటర్ రూ.220 ఉండగా బెల్టు షాపులో మాత్రం రూ.260 అంటే రూ.40 అమ్ముతున్నారు. ఇలా ప్రతి బ్రాండ్ మీద ఒక్కో బాటల్ కు 40 రూపాయలు చొప్పున అదనంగా అమ్ముతూ మందుబాబుల జేబుకు చిల్లులు వేస్తున్నారు. ఇదంతా ఎక్సైజ్ శాఖ అధికారుల కనుసైగల్లోనే జరుగుతున్నప్పటికీ పట్టించుకోవలసిన అధికారులే ప్రేక్షక పాత్రలో ఉండడంతో దోపిడీ వ్యవస్థ మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. మద్యం దళారులు సిండికేట్ దందాలో ఆరితేరి పోగ మద్యం ప్రియులు లబోదిబోమంటున్నారు. బ్రాందీ షాపులో దొరకని బ్రాండ్ బెల్ట్ షాపుల్లో యదేచ్ఛగా అమ్ముతున్నారంటే సిండికేట్ దందా మూడు బీర్లు, ఆరు క్వార్టర్లుగా ఎంతలా విరజిల్లుతుందో చెప్పనక్కరలేదు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారులు స్పందించి అధిక రేట్లకు విక్రయిస్తున్న బెల్టు షాపులపై కొరడా జులిపించాలని, వారికి ఆద్యం పోస్తున్న బ్రాండీ షాపులపై చర్యలు తీసుకోవాలని, సామాన్యులకు అందుబాటులో అన్ని బ్రాండ్లు అందేలా చూడాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.




# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) "ఆశ్చర్యం విజ్ఞానానికి ఆరంభం" అనే నినాదంతో బిపిఎస్ ఒలింపియాడ్ పాఠశాలల్లో శనివారం పాఠశాల చైర్మన్ టివిఆర్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత మహానుభావ శాస్త్రవేత్త సి.వి.రామన్ ఆవిష్కరణకు గుర్తుగా జరుపుకునే ఈకార్యక్రమం విద్యార్థుల్లో పరిశోధనా తపనను రేకెత్తించాయి. ఈకార్యక్రమానికి అతిధిగా విచ్చేసిన ఉషా కంపెనీ రిటైర్డ్ సీనియర్ టెక్నీషియన్ మరియు సిల్వర్ స్ప్రింగ్ అపార్ట్మెంట్స్ ప్రెసిడెంట్ సయ్యద్ ఇసాక్ దీప ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మొదటగా విద్యార్థులందరికీ, అభినందలు తెలిపారు. ప్రశ్నించే మనసే శాస్త్రవేత్తను తయారు చేస్తుందని తెలిపారు. పుస్తకాలు చదవడం మాత్రమే కాదు, చూడాలి, ఆలోచించాలి, పరీక్షించాలి" అని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు తయారు చేసిన వినూత్న నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అగ్రికల్చర్ ప్రాక్టీసెస్, చంద్రయాన్ -3, వర్షపు నీటి సంరక్షణ ప్రాజెక్ట్, సౌరశక్తి, చంద్రగ్రహణం, జలచక్రం, గాలిమర, జీర్ణ వ్యవస్థ, విద్యుత్ అయస్కాంత ప్రయోగం, మొక్కల్లో పునరుత్పత్తి, వినియోగ నమూనాలు, వంటివి అందరిలో ఆసక్తి పెంచాయన్నారు. నీరు రంగు మారడం, గాలి పీడనంతో బెలూన్ ఎగరడం, విద్యుత్ చక్రం తిరగడం వంటి ప్రయోగాలు, మెదడుకు పదును పెట్టే పజిల్స్ వంటివి హర్షధ్వానాల మధ్య తల్లిదండ్రులు మరియు విచ్చేసిన అందరి చూపులను ఆకట్టుకున్నాయి. అనంతరం టివిఆర్ కోటిరెడ్డి మాట్లాడుతూ. "విజ్ఞానం మార్కుల కోసం కాదు, జీవితాన్ని అర్థం చేసుకోవడానికి మలుపు " ప్రతి విద్యార్థి దేశ భవిష్యత్తుకు ఒక శాస్త్రవేత్త అని పేర్కొన్నారు. చివరగా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా జెడ్పిహెచ్ఎస్ పాఠశాలో సైన్స్ జాతీయ దినోత్సవం..

మల్హార్, ఫిబ్రవరి 28 ప్రజాకలం ప్రతినిధి...

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం అన్ని పాఠశాలల్లో నిర్వహించారు. మండల కేంద్రమైన తాడిచర్ల జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ



పాఠశాలలో విద్యార్థులకు పలు విధాల సైన్స్ ప్రయోగాలను, క్విజ్ పోటీలు, ఎస్సే రైటింగ్ నిర్వహించారు. విజేథలైన విద్యార్థులకు ప్రదానోపాధ్యాయులు తిరుపతి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలని సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులను కోరడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధాన ఉపాధ్యాయులు అభినందించారు రాష్ట్రస్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో 5, 6 స్థానాలను సాధించిన ఎండి షైలానీ, బి సిరి చందనను అలాగే గైడ్ టీచర్స్ వి. కుమారస్వామి, బి వెంకటేశ్వర్లను ప్రదానోపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు కుమారస్వామి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఉపాధ్యాయులు జయభాస్కర్, జగన్ నాయక్, శివలింగం, స్వర్ణలత, పూర్ణచందర్, శ్రీధర్, సరస్వతి, రాజేందర్, మహేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.




## నకిలీ వాహన బీమా రాకెట్ ముఠా అరెస్ట్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) నకిలీ వాహన బీమా పాలసీలు తయారు చేసి ప్రజలను మోసం చేస్తున్న ముఠాను అరెస్టు చేశామని జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ తెలిపారు. ఈకేసులో మొత్తం తొమ్మిది మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే...రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి మృణాల్ కుమార్ ఫిర్యాదు మేరకు, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్ఎల్బి నగర్, పరిసర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు ప్రముఖ బీమా సంస్థల పేర్లతో నకిలీ వాహన బీమా పత్రాలను తయారు చేసి విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈమేరకు ఫిర్యాదు ఆధారంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ సమాచారం ఆధారంగా ప్రత్యేక బృందంతో ఈ నెల 27న ఎన్ఎల్బి నగర్‌లో దాడులు నిర్వహించి రఘుల రవి, శివకుమార్, ఎస్.కుర్తి మాణిక్యరావు, కొత్త బాబు రావు, రఘుల మహేష్, తదాకల గిరిధర్ గౌడ్, మోర నరసింహ, కుందుంగారి నాగరాజు, జెర్పుల కిషన్‌లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుల నుంచి భారీగా నకిలీ వాహన బీమా పత్రాలు, స్టాంపులు, వాటి తయారీకి ఉపయోగించే పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అత్యవసరంగా బీమా రెన్యువల్ అవసరమైన వాహనదారులను లక్ష్యంగా చేసుకుని ఈ ముఠా వ్యవస్థీకృతంగా పనిచేస్తున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఈ ముఠాతో సంబంధం ఉన్న ఇతరులను విచారించి అరెస్ట్ చేస్తామన్నారు. ఈ నకిలీ పాలసీల వల్ల ప్రజలు మోసపోవడమే కాకుండా ప్రమాదాల సమయంలో చట్టపరమైన, ఆర్థిక సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. వాహన బీమా తీసుకునే ముందు అధికారిక వెబ్‌సైట్లు లేదా కంపెనీ ఏజెంట్ల ద్వారా ధృవీకరణ చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

# రావిర్యాల ప్రభుత్వ పాఠశాలలో 'మాక్ పార్లమెంట్'

### విద్యార్థుల అలౌకిక ప్రదర్శన - స్పీకర్‌గా శ్రీనేత్ర- ప్రధానమంత్రిగా తడక చరణ్ తేజ

మహేశ్వరం, ఫిబ్రవరి 28,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర)లో శనివారం విద్యార్థులతో 'మాక్ పార్లమెంట్' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టాల తయారీ, పార్లమెంటరీ కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమం జరిగింది.వివిధ పాత్రల్లో మెరిసిన విద్యార్థులు ఈ నమూనా పార్లమెంటులో విద్యార్థులు వివిధ కీలక బాధ్యతలను స్వీకరించి, ఆయా పాత్రల్లో ఒదిగిపోయారు. స్పీకర్‌గా శ్రీనేత్ర ప్రధానమంత్రిగా తడక చరణ్ తేజ విద్యాశాఖ మంత్రిగా వాసవి, ఆర్థిక శాఖ మంత్రిగా: తన్విరైల్వే శాఖ మంత్రిగా హర్షిత, హోం శాఖ మంత్రిగా యాస్మిన్,ప్రతిపక్ష




మాక్ పార్లమెంట్ లో ప్రధానమంత్రిగా తడక చరణ్ తేజ





నేతగా శ్రీ మేఘన ఇతర విద్యార్థులు మంత్రులుగా, సభ్యులుగా తమ పాత్రలను అద్భుతంగా పోషించి సభను రక్తికట్టించారు.నాయకత్వ లక్షణాలు పెంచేందుకే పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రఘు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో భయం పోవడమే కాకుండా, నాయకత్వ లక్షణాలు ప్రజాస్వామ్యంపై గౌరవం పెరుగుతాయని పేర్కొన్నారు. చట్టసభలు ఎలా పనిచేస్తాయో ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ఇది ఒక మంచి వేదిక అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.?ఈ కార్యక్రమాన్ని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు మంజుల ఇతర ఉపాధ్యాయ బృందం దగ్గరుండి పర్యవేక్షించి దిగ్విజయం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువశక్తి - దేశాభివృద్ధికి బలమైన పునాది



లోగోను ఆవిష్కరించిన రిటైర్డ్ అదనపు డిజిపి డాక్టర్ బాబురావు.

పద్మారావునగర్
ఫిబ్రవరి 28 (ప్రజాకలం ప్రతినిధి) :
యువత శక్తి, సామర్థ్యాలు, మేధోసంపత్తి సమాజ పురోభివృద్ధికి దోహదపడాలని డాక్టర్ బాబురావు పేర్కొన్నారు. ముషీరాబాద్లో శనివారం నిర్వహించిన ముషీరాబాద్ రన్నర్స్ అసోసియేషన్ 'లోకో రన్' పోస్టర్ ఆవిష్కరణతో పాటు క్రీడాకారుల టీషర్ట విడుదల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

దేశ జనాభాలో 65 శాతం కంటే ఎక్కువ యువతే ఉన్నారని, ఈ శక్తిని సరైన దిశలో నడిపిస్తే దేశం వేగంగా అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. మత్తుప దార్థాల ప్రభావం, ఆరోగ్య సమస్యలు, నిరుద్యోగం వంటి కారణాలతో యువత మానసిక ఒత్తిడికి గురవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు.
అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ అభిషేక్, కార్యదర్శి కె. యశ్వంత్ కుమార్ తదితరులు మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించి ప్రతిభను వెలికితీసే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు.

ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణ గల, దేశభక్తి కలిగిన యువతను తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. ఈ సందర్భంగా పలు క్రీడల్లో ప్రతిభ చూపి బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులను ఘనంగా సత్కరించారు.



### తెలంగాణ ఉద్యమకారులకు

# 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి

## - మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసిన ఉద్యమకారుల సంఘం నేతలు

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజాకలం ప్రతినిధి) :
తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పింఛన్, గుర్తింపు కార్డులు తక్షణమే మంజూరు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులిలిను కలసి వినతి పత్రం సమర్పించింది.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో భాగంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని ప్రకటించిన విషయాన్ని మంత్రికి గుర్తుచేశారు. ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు కూడా ఉద్యమకారులకు స్థలం కేటాయించాలని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

దీనిపై స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రితో మాట్లాడి ఉద్యమకారులకు 250 గజాల స్థలం మంజూరు అయ్యేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం కన్వీనర్ ఎం.డి. రహీం, బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బోరెల్లి సురేష్, ఓయూ జేఏసీ నాయకులు నోముల వంశీ యాదవ్, గణేష్, దేవరకొండ నరేష్, జోగు గణేష్, మీసాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.




### మార్చి 15న ఉద్యమకారుల

# మహాసమ్మేళనం

## - ఓయూలో నిర్వహణకు ఏర్పాట్లు -- డా. పిడమర్తి రవి

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజాకలం ప్రతినిధి) :
తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి మార్చి 15న మహాసమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డా. పిడమర్తి రవి తెలిపారు. ఈ సమ్మేళనం లిలిఉస్మానియా యూనివర్సిటీలిలిలో జరగనుందని చెప్పారు. బషీర్‌బాగ్‌లోని లిలిప్రెస్ క్లబ్‌లిలిలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉద్యమంలో పాల్గొన్న అందరికీ 250 గజాల ఇంటి స్థలం, పింఛన్, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

ఉద్యమ సమయంలో తమ జీవితాలను అంకితం చేసిన అనేక మంది కార్యకర్తలు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారందరినీ గుర్తించి ప్రభుత్వం వెంటనే ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.



పదవుల నియామకం ఈ సందర్భంగా ఉద్యమకారుల సంఘం చైర్మన్‌గా డా. చిర్ర రాజు గౌడ్, అధ్యక్షుడిగా ఎండల ప్రదీప్, రాష్ట్ర కన్వీనర్‌గా ఎం.డి. రహీంను నియమించారు. తెలంగాణ మహిళా సంఘం అధ్యక్షురాలిగా వరలక్ష్మిని ఎన్నుకున్నారు. ఇతర సంఘాల పదవులకు కూడా పలువురిని నియమించినట్లు తెలిపారు. సమావేశంలో డా. మీసాల మల్లేష్, డా. బొమ్మెర స్టాలిన్, శ్రీనాథ్ వడ్డెర, కుమార్ సాగర్, సంజయ్ గౌడ్, బుర్ర సురేష్, మేడి విజయ్, బోరెల్లి సురేష్, కోటగిరి ఉషారాణి, నక్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు పౌరాణిక చిత్రకారుడి చిరు కానుక

## నందినగర్ నివాసంలో భేటీ దశ మహావిద్యల ఆహ్వానం

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజాకలం ప్రతినిధి) :
భక్తి భావం,లలిత కళల కలయికతో రూపొందించిన అద్భుత చిత్రపటాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు ప్రముఖ పౌరాణిక కళాకారుడు కేవీ సురేష్ బహుకరించారు. నందినగర్‌లోని కేటీఆర్ నివాసంలో ఆయనను సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. గోషామహల్ నియోజకవర్గ నాయకులు సి. ఆనంద్ గౌడ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సీనియర్ నాయకులు ఆర్. సాయిప్రసాద్‌తో వెళ్లి ఆయన.. తాను స్వయంగా చిత్రించిన రాజరాజేశ్వరి దేవి, మాలలితా దేవి చిత్రపటాలను కేటీఆర్ కు అందజేశారు. సంప్రదాయ పౌరాణిక శైలిలో, శక్తివంతమైన రంగులతో కళ్లు చెదిరేలా ఉన్న ఈ కళాఖండాలను కేటీఆర్ ఆసక్తిగా తిలకించి, కళాకారుడిని హృదయపూర్వకంగా అభినందించారు.

త్వరలో 'దశ మహావిద్యల' ప్రదర్శన

రాబోయే కళా ప్రదర్శనకు రావాల్సిందిగా కేటీఆర్‌ను సురేష్ ఆహ్వానించారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి అయిన సురేష్.. దైవతల్లి పది తాంత్రిక రూపాలైన 'దశ మహావిద్యల' ఇతివృత్తంతో త్వరలో భారీ ప్రదర్శనను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కళ అనేది కేవలం వృత్తి మాత్రమే కాదు, అదొక ఆధ్యాత్మిక ప్రయాణం. దేవతా రూపాలకు ప్రాణం పోసి, మన సంస్కృతిని గౌరవించే నాయకులకు వాటిని అందించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు సురేష్ వెల్లడించారు.



# హర్దీప్ సింగ్ పూరి రాజీనామా చేయాలి

## - మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు డిమాండ్




హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజాకలం ప్రతినిధి) :
కేంద్ర పెట్రోలియం, గ్యాస్ శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి వెంటనే రాజీనామా చేయాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సమావేశం, నిరసన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ బృందం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసినందుకు వారిని అభినందించారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని సూచించారు. జెఫ్రీ ఎప్స్టీన్ వ్యవహారంలో మంత్రి పూరి వ్యాఖ్యలు సిగ్గుచేటని సునీతారావు అన్నారు. బాధితులకు న్యాయం చేయాలని, చిన్నారులపై జరిగిన లైంగిక దాడులపై పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్లు ప్రస్తావనలోకి రావడం దేశానికి అవమానకరమని అన్నారు. యూత్ కాంగ్రెస్ జాతీయ నాయకుడు ఉదయ్ బృందాన్ని అరెస్టు చేయడాన్ని కూడా ఖండించారు. వారిని వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మంత్రి హర్దీప్ సింగ్ పూరి రాజీనామా కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బ సాత్వికతో పాటు పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు.

# తాజా కిచన్ లో బొద్దింకలు

## - ఆమంత్రన్ లో అధికారుల తనికీలు

## -తార్నాక తాజాకు అధికారుల దాసోహమా లేక నిర్లక్ష్యమా



సికింద్రాబాద్:
ఫిబ్రవరి 28 (ప్రజాకలం ప్రతినిధి) :
పుండు ఒక చోట ఉంటే మందు మరో చోట అన్నట్టు ఉంది గ్రేటర్ హైదరాబాద్ లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తీరు. నామమాత్రంగా విధులు నిర్వహిస్తున్నట్లు ఆహార ప్రియుల ఆరోపణలు వెళ్ళువెత్తుతున్నాయి. అధికారులు విధులు నిర్వహిస్తున్నారా లేక ఆయా హోటల్లో మామూళ్లకు దాసోహం అవుతున్నారా అన్న ప్రశ్న తెరమీదకి వస్తోంది. రోజుల క్రితం తార్నాక లోని తాజా కిచన్ లో బుద్ధింకలు వెలుగు చూడగానే అవాక్కయ్యారు. ఇది విషయమై అధికారులకు వివరించిన పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. తాజా హోటల్ కిచెన్‌లో బొద్దింకలు తిరుగుతున్న వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నా అధికారులు కనీసం షోకాజ్ నోటీసు కూడా ఇవ్వకపోవడం గమనార్హం. సాధారణంగా ఇలాంటి ఫిర్యాదులు వచ్చినప్పుడు 24 గంటల్లోపు తనిఖీలు నిర్వహించి, నమూనాలు సేకరించాలి. కానీ, ఇక్కడి ఫుడ్ సేఫ్టీ అధికారులు 'తనిఖీల పేరుతో హడావుడి చేసి లోపల సెటిల్మెంట్లు చేసుకుంటున్నారన్న' విమర్శలు వస్తున్నాయి. కేవలం నామమాత్రపు జరిమానాలతో సరిపెడుతున్నారే తప్ప, లైసెన్సులు రద్దు చేయక పోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

**ఆమంత్రన్ లో తనికీలు, తాజాలో బొద్దింకలు**

తార్నాక లోని తాజా హోటల్ లో బొద్దింకలు సందడి చేస్తుంటే.. అధికారులు మాత్రం ఆర్ టీ సీ క్రాస్ రోడ్డు లోని ఆమంత్రన్ హోటల్ లో తనికీలు చేపట్టారు. అంటే పుండు ఒక చోట ఉంటే మందు ఒక చోట వేయడం వారికి భాగా తెలిసినట్లు స్పష్టంగా తెలుస్తుంది. హోటళ్లు, ఆహార విక్రయ కేంద్రాలపై ఆకస్మిక దాడులు నిర్వహించిన వారు పరి శుభ్రత పాటించడం లేదని గుర్తించారు. పరిశుభ్రత లోపాలు, శాని టేషన్ నిర్వహణలో నిర్లక్ష్యం, రికార్డుల నిర్వహణలో అవ్యవస్థ, గడువు ముగిసిన ఆహార పదార్థాల నిల్వ,అనధికారిక ఫుడ్ కలర్స్ వినియోగం చేసినట్లు గుర్తించి,ఆయా హోటల్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. ఆహార భద్రతా చట్టం ప్రకారం తదుపరి చర్యలు చేపడతామన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌లోని హోటళ్లు, ఆహార విక్రయ కేంద్రాలు ఆహార భద్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, నియమాలు అమలు చేయాలని జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరించారు.





# వేములవాడలో ఘనంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవ వేడుకలు

## -కేక్ కట్ చేసి ఐక్యత చాటిన లేడీస్ టైలర్ అసోసియేషన్.

వేములవాడ, ఫిబ్రవరి 28 (ప్రజా కలం ప్రతినిధి) :ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలో లేడీస్ టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటూ ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా లేడీస్ టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు సింగర్ శ్రీను మాట్లాడుతూ ప్రపంచ టైలర్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా దేశానికి చెందిన విలియమ్స్ 1819లో జన్మించి, అతి చిన్న వయసులోనే 1845లో కుట్టు యంత్రాన్ని రూపొందించి ఫిబ్రవరి 28న ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు. టైలరింగ్ వృత్తిపై ఎన్నో కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని, ఈ గొప్ప వ్యక్తి సేవలను స్మరించుకుంటూ టైలర్ డే వేడుకలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వాసం భూమేశ్వర్, అధ్యక్షులు సింగర్ శ్రీను, క్యాషియర్ పాషా, ప్రధాన కార్యదర్శి కోడం సురేష్, ఉపాధ్యక్షులు గుడిసెల ఆశ, ప్రచార కార్యదర్శి సతీష్, యూనియన్ సభ్యులు గణేష్, భాగ్యశ్రీ, మానస తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com